



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు




***టీడీపీ కుటుంబ సభ్యులకు, చైతన్యరథం పాఠకులకు సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు.. గురువారం శెలవు దినం కావడంతో శుక్రవారం పత్రిక వెలువడదు. పునర్దర్శనం శనివారం.***




## సీఎం చంద్రబాబు సంక్రాంతి శుభాకాంక్షలు

*రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే పవిత్ర పర్వ దినం మకర సంక్రాంతి. విశిష్టమైన ఈ సంక్రాంతి పండుగ మీ జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని, పండుగ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.*

# భోగి వేడుకల్లో సీఎం చంద్రబాబు

చిత్తూరు (చైతన్య రథం): సంస్కృతి, సంప్రదాయలు చాటి చెప్పేలా నారావారిపల్లిలో భోగి పండగ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. సీఎం చంద్ర బాబు కుటుంబసమేతంగా ఈ భోగి వేడుకల్లో పాల్గొన్నారు. హరిదాసుల సంకీర్తనలు, గంగిరెద్దుల ప్రదర్శనలు భార్య భువనే శ్వరితో సహా కుటుంబసభ్యులతో కలిసి సీఎం చంద్రబాబు ఆసక్తిగా తిలకించారు. భోగి పండగ వేళ మనవడు దేవాన్ష్, నందమూరి బాలకృష్ణ చిన్న కుమార్తె తేజస్విని, శ్రీభరత్ దంపతుల పిల్లలు ఎద్దుల బండిలో ఊరేగారు. ఈ సందర్భంగా ఎద్దుల బండిని బెలూన్లతో అందంగా అలంకరించారు. ఈ ఎద్దుల బండిపై ఊరంతా తిరిగారు. స్వగ్రామం నారావారిపల్లిలో సంక్రాంతి సంబరాలు జరుపుకునేందుకు సీఎం చంద్రబాబుతో పాటు మంత్రి నారా లోకేశ్ స్వగ్రామానికి చేరుకున్న సంగతి తెలిసిందే.



## చీఫ్ జాబ్ క్రియేటర్‌గా

# పేరు తెచ్చుకోవాలన్నది నా కోరిక

- ఐటీ రంగంలో 5 లక్షల ఉద్యోగాల దిశగా అడుగులు
- ఫార్చ్యూన్ - 500 కంపెనీల ఆకర్షణకు లిఫ్ట్ పాలసీ
- చంద్రబాబు జైలులో బంధించడమే క్లిష్టమైన సమయం
- ప్రజాప్రతినిధులపై అభియోగాల్లో చట్టసవరణ అవసరమే
- లెగసీ కార్డు మాత్రమే..ఎక్కడ ఉండాలో నిర్ణయించేది ప్రజలే
- “ది వీక్” ఇంటర్వ్యూలో మంత్రి నారా లోకేష్ మనోగతం

*చీఫ్ జాబ్ క్రియేటర్‌గా పేరు తెచ్చుకోవడమే తన కోరిక. 2047 నాటికి 2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా ఏపీని తీర్చిదిద్దాలనే సంకల్పం ఉంది. ఇందులో ఐటీ రంగం చాలా ముఖ్యమైన పాత్ర పోషించబోతోంది. తీవ్రమైన నేరాలకు సంబంధించి ప్రజా ప్రతి నిధులపై కేసులను పరిష్కరించే విషయంలో చట్టసవరణ అవసరమే. చంద్రబాబు జైలులో ఉన్న సమయం తన జీవితం అత్యంత కష్టమైన సమయం. ప్రజల ఆశీస్సులతో ఆ కష్టాన్ని ఎదు ర్కొన్నామని యువనేత లోకేష్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, తెలుగుదేశం ఆశయాలు, విజన్‌ను ది వీక్ ప్రత్యేక ఇంటర్వ్యూలో సోదాహరణంగా వివరించారు.*

*వివరాలు లోపలి పేజీలో..*




## పండుగ వేళా..లోకేష్ ప్రజాదర్బార్


***నారావారిపల్లెలో వినతుల స్వీకరణ***

తిరుపతి జిల్లా చంద్రగిరి మండ లం నారావారిపల్లెలోని నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 81వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. భోగి వేళ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌ను కలిసేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు, టీడీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

3



## పండగ వేళ ఉద్యోగులకు గుడ్‌న్యూస్




- ఖాతాల్లో బకాయిలు జమ చేసిన ప్రభుత్వం
- చెప్పినట్టుగానే ఒకరోజు ముందే..
- సీఎం చంద్రబాబుకు ఉద్యోగ సంఘాల కృతజ్ఞతలు

2

*సంక్రాంతి పండగ వేళ ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను కూటమి ప్రభుత్వం బుధవారం చెల్లించింది. దీంతో వివిధ శాఖలకు చెందిన ఉద్యోగుల ఖాతాల్లో భారీగా నగదు జమవుతోంది. దాంతో ఆయా ఉద్యోగుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. ఏపీ పోలీస్ అసోసియేషన్ దీనిపై స్పందించింది. సీఎం చంద్రబాబుకు ఉద్యోగ సంఘాలు కృతజ్ఞతలు తెలిపాయి.*

## అంటువ్యాధుల గుర్తింపులో ప్రజా భాగస్వామ్యం

- ఐహెచ్ఐపీ వెబ్ లింక్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ
- క్షణాల్లో అంచెలంచెలుగా అధికారులకు సమాచారం
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ నిర్ణయం

*అంటు వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి, తక్షణ చర్యలు తెసుకోవడంలో ప్రజలను కూడా భాగస్వాములు చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ నిర్ణయించింది. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం 'డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ కింద రూపొందించిన ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్ ఫామ్ వెబ్ లింక్ ద్వారా ప్రజల నుంచి ఫిర్యాదులు, స్వీకరిస్తామని వెల్లడించింది.*

11

## ఐదురకాల వైద్యసేవల విస్తరించండి

- డిమాండ్, లభ్యత తేడాను పూరించండి
- పీపీపీపై రాష్ట్రానికి కేంద్రం మరో లేఖ

11

వైద్య, ఆరోగ్య సేవలు ప్రజలకు మరింత విస్తృత స్థాయిలో అందించడానికి పీపీపీ విధానాన్ని అవలంబించాలని కేంద్ర ఆరోగ్య శాఖ రాష్ట్రానికి సూచించింది. ఈ మేరకు పీపీపీ మోడల్‌ను అనుసరించడంపై వివరణాత్మకమైన లేఖ రాసింది.





# భోగి వేడుకల్లో సీఎం చంద్రబాబు

*నారావారిపల్లెలో జరిగిన భోగి వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబసమేతంగా పాల్గొన్నారు. హరిదాసుల సంకీర్తనలు, గంగిరెద్దుల ప్రదర్శనలను భార్య భువనేశ్వరితో సహా కుటుంబ సభ్యులతో కలిసి సీఎం ఆసక్తిగా తిలకించారు. మన సంస్కృతి సంప్రదాయాలను చాటి చెప్పేలా నారావారిపల్లెలో భోగి వేడుకలు జరిగాయి.*







## సీఎం చంద్రబాబు, లోకేష్ సంక్రాంతి శుభాకాంక్షలు

రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ‘సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే పవిత్ర పర్వ దినం మకర సంక్రాంతి. విశిష్టమైన ఈ సంక్రాంతి పండుగ మీ జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నాను. పాడిపంటలతో పల్లె సీమలు మరింత కళకళలాడాలని, ఆధునికతను సంతరించుకున్నప్పటికీ మన సంప్రదాయాలను మరచిపోకుండా పాటించాలని ఆకాంక్షించారు. ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా రైతన్నలు ఆనందంగా ఉండాలి. కష్ట జీవులు శ్రమకు తగిన ఫలితం పొందాలి. అందుకు అనువైన పథకాలతో ప్రభుత్వం మరింత బాధ్యతతో వ్యవహరిస్తుంది. సంక్రాంతి పండుగ ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటూ ఎక్స్ వేదికగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

***మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు:*** రాష్ట్ర ప్రజలకు మంత్రి నారా లోకేష్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగి మంటలు జీవిత పరమార్థాన్ని వివరిస్తాయి. వైఫల్యాలు, కష్టనష్టాలు, సమస్య ల చీకట్లను.. అవకాశాలు, ఆశయాలు, ఆత్మ స్థైర్యం అనే వెలుగుతో తరిమేసిన భోగి మంటలు అందరి జీవితాలను ఆనంద మయం చేయాలని కోరుకుంటున్నాను. ప్రతి ఇంటా భోగి పళ్లు వేడుక చిన్నారుల చిరునవ్వులతో సంతోషం పంచుతుందని పేర్కొంటూ అందరికీ భోగి శుభాకాంక్షలు తెలిపారు.


## రోశయ్య కుటుంబానికి సీఎం చంద్రబాబు ఫోన్ కుమారుడికి పరామర్శ

రోశయ్య కుమారుడు కొణిజేటి శివతో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. సోమ వారం తెల్లవారుజామున రోశయ్య సతీమ ణి శివలక్ష్మి కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రోశయ్య కుటుంబంతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

# పండగ వేళ ఉద్యోగులకు గుడ్‌న్యూస్

- ఖాతాల్లో బకాయిలు జమ చేసిన ప్రభుత్వం
- చెప్పినట్టుగానే ఒకరోజు ముందే..
- సీఎం చంద్రబాబుకు ఉద్యోగ సంఘాల కృతజ్ఞతలు

అమరావతి(చైతన్యరథం): సంక్రాంతి పండగ వేళ ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను కూటమి ప్రభుత్వం బుధవారం చెల్లించింది. దీంతో వివిధ శాఖలకు చెందిన ఉద్యోగుల ఖాతాల్లో భారీగా నగదు జమవుతోంది. దాంతో ఆయా ఉద్యోగుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది. అలాంటి వేళ ఏపీ పోలీస్ అసోసియేషన్ స్పందించింది. పోలీసులకు రావాల్సిన సరెండర్ లీవులు, డీఏ ఎరియర్లను ప్రభుత్వం విడుదల చేసిందని సంతోషం వ్యక్తం చేసింది. ఈసారి సంక్రాంతి పండుగను తామం దరం చాలా సంతోషంగా జరుపుకుంటామని ఏపీ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు చెప్పారు. గతంలో సీఎం చంద్రబాబును కలిసి సరెండర్ లీవులకు సంబంధించిన నగదు విడుదల చేయాలని కోరాం. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని గుర్తు చేశారు. తమకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి నిధులు విడు దల చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు పోలీసులు అందరి తరపున కృతజ్ఞతలతో పాటు సంక్రాంతి పండగ శుభా కాంక్షలు తెలిపారు. అలాగే ఈ



నిధులు విడుదలకు సహకరించిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హోంమంత్రి అనితతోపాటు డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాకు ఈ సందర్భంగా శ్రీనివాసరావు కృతజ్ఞతలు చెప్పారు. సంక్రాంతి పండగవేళ ఉద్యోగులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ ఉద్యో గులు, పోలీసులకు డీఏ, డీఆర్ ఎరియర్లు, సరెండర్ లీవులతో పాటు కాంట్రాక్టర్లకు పెండింగులో ఉన్న బిల్లులు జమ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. చెప్పినట్టుగానే భోగి రోజు ఈ నగదు బకాయిలు చెల్లించింది. నగదు ఖాతాల్లో జమ కావడంతో వారంతా ఆనందంలో ఉన్నారు. డీఏ, డీఆర్‌ఏ ఎరియర్స్ నిమిత్తం ఒక్కో ఉద్యోగి, పోలీసుల ఖాతాల్లో రూ.70 నుంచి రూ.80వేల వరకు నగదు జమ అవుతుంది. పండగ పూట డీఏ, డీఆర్‌ఏ బకాయిలు జమకావడంతో ఉద్యోగులతో పాటు రిటైర్డ్ ఉద్యోగుల కుటుంబాలు ఆనందంలో మునిగిపోయాయి. సుమారు 5.70లక్షల మంది ఖాతాల్లో ఈ నిధులను ఆర్థికశాఖ జమ చేస్తోంది. ప్రభుత్వానికి, సీఎంకు ఉద్యోగ సంఘాలు సైతం కృతజ్ఞతలు తెలియజేశాయి.

చైతన్యరథం

# పండుగ వేళా.. లోకేష్ ప్రజాదర్బార్

## నారావారిపల్లెలో వినతుల స్వీకరణ - పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు



నారావారిపల్లె(చైతన్యరథం): తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నారావారిపల్లెలోని నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 81వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. భోగి వేళ సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌ను కలిసేందుకు చుట్టపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు, టీడీపీ కార్యకర్తలు పెద్ద త్తున తరలివచ్చారు. ప్రతిఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన లోకేష్.. వారందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. వివిధ సమస్యలపై ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు. వారసత్వంగా తమకు సంక్రమించిన 1.83 ఎకరాల భూమిని అన్యాక్రాంతం చేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం బసినికొండ గ్రామానికి చెందిన పత్తి శివకుమార్ విజ్ఞప్తి చేశారు. తిరుమలలో అంగ ప్రదక్షణ భక్తులకు ఆఫ్‌లైన్ ద్వారా టోకెన్స్ జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం ఉన్న ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేయాలని 'తిరుమలలో అంగప్రదక్షణ భక్తబృందం' ప్రతినిధులు కోరారు. చిత్తూరు జిల్లా నింద్రమండలం, కచ్చరావేడు గ్రామంలో దళితులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడంతో పాటు గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలని బి.శ్రీనివాసులు విన్నవించారు. తిరుపతి, పరిసర ప్రాంతాల్లో 150ఎస్టీ ఎరుకుల కుటుంబాలు చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాయని, ఆయా కుటుంబాలకు ఒకే ప్రాంతంలో ఇళ్ల స్థలాలు మంజూరుకు చర్యలు తీసుకో వాలని శ్రీ వేంకటేశ్వర ఎస్టీ ఎరుకల సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో సొసైటీ విధానంలో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్లు, డేటా ఎంట్రీ ఆఫీసర్లకు ఇతర ఉద్యోగుల మాదిరిగానే వైద్య సదుపాయంతో పాటు శ్రీవారి దర్శనం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బంది కోరారు. గత వైసీపీ ప్రభుత్వంలో డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ విభాగంలో తొలగించిన 160 మంది కాంట్రాక్ట్ సూపర్ వైజర్లు, పార్ట్ టైం సూపర్‌వైజర్లకు డీఈఎస్ విభాగంలో తిరిగి ఉద్యోగ అవకాశం కల్పించాలని ఏపీ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ కాంట్రాక్ట్ సూపర్‌వైజర్స్ అసోసియేషన్ (ఏపీఈఎస్ సీఎస్ఏ) ప్రతినిధులు  కోరారు. వారసత్వంగా సంక్రమించిన తమ రెండెకరాల భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి హక్కులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం బలిజపల్లికి చెందిన కె.పార్వతి విజ్ఞప్తి చేశారు. ఆయా వినతులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు. అనంతరం అందరితో కలిసి ఫొటోలు దిగారు.
















చైతన్యరథం



చీఫ్ జాబ్ క్రియేటర్‌గా పేరు తెచ్చుకోవడమే తమ కోరిక అంటున్నారు ఆంధ్రపదేశ్ విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ ఆశయాలు, విజన్‌ను ది వీక్ ప్రత్యేక ఇంటర్వ్యూలో యువనేత లోకేష్ సోదాహరణంగా వివరించారు. 2047 నాటికి వి2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా ఎపిని తీర్చిదిద్దాలనే సంకల్పం మాకు ఉంది. ఇందులో ఐటిరంగం చాలా ముఖ్యమైన పాత్ర పోషించబోతోందని చెప్పారు. విశాఖపట్నంలో పయనీర్ ఎఐ హబ్ ఏర్పాటు,పెట్టుబడులను ఆకర్షించే లిఫ్ట్ పాలసీ, ఐటి ఉద్యోగాల కల్పనకు తమ ముందున్న వ్యూహాలను సాక్షాత్కరించారు. తీవ్రమైన నేరాలకు సంబంధించి ప్రజాప్రతినిధులపై కేసులను పరిష్కరించే విషయంలో చట్టసవరణ అవసరమేనని ఆయన అభిప్రాయపడ్డారు. చంద్రబాబు నాయుడు గారు జైలులో ఉన్న సమయం తన జీవితం అత్యంత కష్టమైన సమయమని, ప్రజల ఆశీస్సులతో ఆ కష్టాన్ని ఎదుర్కొన్నామని అన్నారు. ఎన్ డిఎలో తాను ఒక సాధారణ కార్యకర్తను మాత్రమే, తన అవసరం ఎక్కడ ఉందని భావిస్తే అక్కడ పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానని చెబుతున్న రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో “ది వీకు మ్యాగజైన్ ఇంటర్వ్యూను యథతథంగా మీ ముందుంచుతున్నాం.

- వివరాలు 5లో

# చీఫ్ జాబ్ క్రియేటర్‌గా పేరు తెచ్చుకోవాలన్నది నా కోరిక

ఐటి రంగంలో 5లక్షల ఉద్యోగాల కల్పన దిశగా అడుగులు

ఫార్చ్యూన్ - 500 కంపెనీల ఆకర్షణకు లిఫ్ట్ పాలసీ తెస్తున్నాం

చంద్రబాబు జైలులో బంధించడమే అత్యంత క్లిష్టమైన సమయం

ప్రజాప్రతినిధులపై అభియోగాల్లో చట్టసవరణ అవసరమే

లెగసీ ఎంట్రీ కార్డు మాత్రమే... ఎక్కడ ఉండాలో నిర్ణయించేది ప్రజలే

“ది వీకు ఇంటర్వ్యూలో మంత్రి నారా లోకేష్ మనోగతం

చైతన్యరథం

# చీఫ్ జాబ్ క్రియేటర్‌గా పేరు తెచ్చుకోవాలన్నది నా కోరిక

**ప్రశ్న:** *మీరు బీహార్‌లో నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్‌కు ప్రచారం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇండియా కూటమి అభ్యర్థి, మాజీ సుప్రీం కోర్టు న్యాయమూర్తి బి.సుదర్శన్‌రెడ్డిని ఓడించి, బీజేపీ అభ్యర్థి సి.పి.రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా బలపరిచారు. ఎందుకు?*

**లోకేష్:** తెలుగుదేశం పార్టీ చారిత్రక నేపథ్యం కలిగిన ప్రాంతీయ పార్టీ. అయినప్పటికీ, ఎల్లప్పుడూ దేశ ప్రయోజనాలే ప్రాధాన్యతగా పనిచేస్తోంది. చంద్రబాబు నాయుడు, అటల్ బిహారీ వాజ్‌పేయి గారు కలిసి పని చేసినప్పుడు కూడా, దేశ ప్రయోజనాలే లక్ష్యంగా పరిగణించారు. ఆంధ్రప్రదేశ్‌కు మొదటి ప్రయోగ అవకాశం ఇచ్చేవిధంగా ఆనాడు దేశంలో పాలసీలు రూపొందించ బడ్డాయి. మేము అనేక జాతీయ ప్రభుత్వాల్లో భాగస్వాములయ్యాం, ప్రతి ప్రభుత్వంలో మేము దేశాభివృద్ధికి దోహదపడ్డాం. ఈ లక్షణమే టీడీపీని ఇతర ప్రాంతీయ పార్టీలకు భిన్నంగా చూపుతుంది.

**ప్రశ్న:** *మీరు పెరిగిన వాతావరణంలో రాజకీయాలను చూశారు, విదేశాల్లో విద్యాభ్యాసం చేశారు. ఇప్పుడు ఆ అనుభవాలు మీకు ఎలా ఉపయోగపడుతున్నాయి? మీరు నేర్చుకున్న కొన్ని పాఠాలు షేర్ చేయగలరా?*

**లోకేష్:** నా బాల్యం చాలా ఆసక్తికరంగా సాగింది. మా తాతగారు ఎన్.టి. రామారావు ముఖ్యమంత్రిగా బాధ్యత చేపట్టిన ఒక నెల తర్వాత నేను జన్మించాను. రాజకీయాల్లో ఎత్తుపల్లాలు చూశాను. నేను నేర్చుకున్న ఒక ప్రధాన పాఠం జీవితంలో ఉన్నతస్థితితోపాటు కఠినమైన పరిస్థితులను కూడా స్వీకరించ గలగాలి. అప్పుడే మీరు ఆచరణాత్మక రాజకీయవేత్త కాగలరు. అదే నేను నేర్చుకున్న పాఠం. అటువంటి పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో నా కుటుంబ నేపథ్యం నాకు నేర్పించింది. లెగసీ



అన్నది కేవలం ఎంట్రీ కార్డుగా మాత్రమే ఉపయోగ పడుతుంది. మీరు ఎక్కడ ఉండాలో ప్రజలు నిర్ణయిస్తారు. 2019లో మంగళగిరి ఎమ్మెల్యేగా పోటీ చేశాను, మా పార్టీ 40 సంవత్సరాల్లో అక్కడ గెలవలేదు. సులభంగా గెలుస్తానని ధైర్యంగా వెళ్ళాను. కానీ 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. కానీ, ఆ ఓటమి నన్ను ఆపలేదు. కష్టపడి పని చేసి, అదే సీటు నుంచి మళ్లీ పోటీ చేసి, ఆంధ్రప్రదేశ్ చరిత్రలో అత్యధిక మెజారిటీ సాధించిన వారిలో ఒకడిగా నిలిచాను. రాజకీయాల్లోకి నా ప్రవేశం 13 సంవత్సరాల క్రితం జరిగింది, కానీ 2023 పాదయాత్ర రాజకీయాల్లో నాకు పీహెచ్‌డీ డిగ్రీ లాంటిది. నేను పాదయాత్ర ద్వారా నా రాష్ట్రం, నా దేశం గురించి చాలా నేర్చుకున్నాను. గ్రామీణ స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న బాధలు, సవాళ్లు అర్థమయ్యాయి.

**ప్రశ్న:** *మీరు భారతదేశంలో మొదటి AI హబ్‌ను విశాఖపట్నంకు తీసుకువస్తున్నారు. ఇది ఏపీకి ఉద్యోగాలు, ప్రయోజనాలు ఎలా తీసుకువస్తుంది? ఈ ఆలోచన ఎలా వచ్చింది?*

**లోకేష్:** మా ఏఐ ప్రయాణం 2018 నవంబరు - డిసెంబర్‌లోనే మొదలైంది. మేమే మొదటి రాష్ట్రంగా ఆనాడు ఏఐ పాలసీ తెచ్చాం. కానీ అప్పట్లో అధికారం కోల్పోయాం, తర్వాత ఆ ప్రాజెక్ట్ 5 సంవత్సరాల పాటు షెల్ఫ్‌లో పెట్టబడింది. కానీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మేము మళ్లీ



ఆ ప్రయత్నాలు పునఃప్రారంభించాం. ఎందుకంటే డేటా, ఏఐ శక్తి ఎంత ప్రభావవంతమైందో మాకు తెలుసు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుతీరాన డేటా సెంటర్ ఎకోసిస్టమ్‌లో పెట్టుబడులను ఆకర్షించడంలో కీలకపాత్ర పోషించగలదని మేము బలంగా నమ్ముతున్నాం. ఈ ఎకో సిస్టమ్‌లోని సింహభాగం పెట్టుబడులను ఇప్పటికే రాబట్టడం నాకు ఆనందంగా ఉంది. తయారీ రంగంలో ఉద్యోగాలను ఎలా సృష్టించాలి, ఏఐ వినియోగంలో మా ప్రజలకు ఎలా శిక్షణ ఇవ్వాలి, ఏఐని గ్రామస్థాయిలోకి ఎలా తీసుకెళ్లాలి అనే అంశాలతోపాటు వ్యవసాయం, గృహిణుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం, మహిళా సాధికారిత, కొత్తగా చేపడుతున్న స్కిల్ సెన్సస్ ప్రాజెక్టులపై (పరిశ్రమలకు అవసరమైన నిపుణులను తయారుచేయడం) మేం దృష్టిసారించాం.

**ప్రశ్న:** *సంచలనం సృష్టిస్తున్న 99 పైసలకే భూమి లాంటి బిజినెస్ ప్లాన్ మరొకటి ఏదైనా ఉందా?*

**లోకేష్:** ఖచ్చితంగా ఉంది. మేము దానికి లిఫ్ట్ (Location for IT Framework and Technology) పాలసీ అని పేరుపెట్టాం. ఇది ఫార్చ్యూన్ 500 కంపెనీల నుంచి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రవేశపెట్టాం. ప్రపంచంలో ఎక్కడైనా పనిచేయగల నైపుణ్యం కలిగిన గ్రాడ్యుయేట్లు ఏపిలో ఉన్నారు, అటువంటి వారికి ఇక్కడే మంచి అవకాశాలు కల్పించాలని మేము భావిస్తున్నాం. ఆ ఆలోచనతోనే మేము మా ప్రయాణాన్ని ప్రారంభించాం. ఇందులో భాగంగా స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అమలుచేయడంతోపాటు భూమిని గణనీయమైన డిస్కౌంట్ రేటుతో అందిస్తున్నాం. ఇది మరింత



ఆర్థిక విలువను సృష్టిస్తుంది. దీనిద్వారా మేము ఆకర్షించే పెట్టుబడులు ప్రభుత్వ ధరకు భూమి అమ్మడం కంటే కొన్నిరెట్లు అధికమైన ఆర్థిక విలువను సృష్టిస్తాం. అందుకే కేబినెట్‌లో నేను టిసిఎస్ కు 99 పైసలకే ఎకరా భూమి ఇవ్వాలని ప్రతిపాదించగా, మంత్రివర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. దీనిపై పాలసీ తీసుకు వచ్చిన తర్వాత కాగ్నిజెంట్ మొదటి కంపెనీగా వచ్చింది. ఐటి ఉద్యోగాలు భారీస్థాయిలో ఆర్థిక ప్రభావాన్ని సృష్టిస్తాయని మేము గమనించాం. ప్రతి ఐటి ఉద్యోగం పరోక్షంగా మరో ఐదు ఉద్యోగాలను సృష్టిస్తుంది. ఆర్థిక వ్యవస్థపై దాని రిపుల్ ఇంపాక్ట్ భారీగా ఉంటుంది. 2047 నాటికి $2.4 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా ఏపిని తీర్చిదిద్దాలనే సంకల్పం మాకు ఉంది. ఇందులో ఐటిరంగం చాలా ముఖ్యమైన పాత్ర పోషించబోతోంది.

**ప్రశ్న:** *భారీ పరిశ్రమలు, గ్లోబల్ కంపెనీలను తీసుకురావడంతోపాటు భారతీయ స్టార్టప్ ఇండస్ట్రీని వైపు కూడా దృష్టిసారిస్తున్నారా?*

**లోకేష్:** ఈ విషయంలో రెండు స్పష్టమైన ఆలోచనలతో మేము ముందుకెళ్తున్నాం. ఒకటి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (RTIH). ఇది మా ఇంక్యుబేటర్, యాక్సిలరేటర్. ఇది ఐటి లేదా




ఐటి సంబంధిత స్టార్టప్‌ల గురించి మాత్రమే కాదు, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి క్రాస్-సెక్టార్లపై ఇన్నోవేషన్స్ ను ప్రోత్సహిస్తుంది. మా యువత ఆలోచనలను ఇంక్యుబేట్ చేయడం, యాక్సిలరేట్ చేయాలని మేము కోరుకుంటున్నాం. అది ఒక వర్టికల్. రెండవది ఎంఎస్ ఎంఇఇ (మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్)లకు ప్రోత్సాహం కల్పించడం. ప్రతి నియోజకవర్గంలో ఒకటి చొప్పున మా వద్ద 175 ఎంఎస్ఎంఇ పార్కులను ఏర్పాటు చేయబోతున్నాం. ఇందులో స్థానిక ఎంటర్‌ప్రెన్యూర్‌కు భూమిని తక్కువ ధరకు అందిస్తాం.

**ప్రశ్న:** *మీరు తీరప్రాంతంలో కనెక్టివిటీని పెంచడం, అండర్‌సీ కేబుల్ ఏర్పాటుపై కూడా ఆసక్తిగా ఉన్నారా?*

**లోకేష్:** డాటాసెంటర్లకు కేబుల్-ల్యాండింగ్ స్టేషన్ ఉండటం చాలా ముఖ్యం, ముఖ్యంగా తూర్పుతీరంలో చెన్నైలో ఇప్పటికే ఉంది, కానీ రెండవది అవసరమని మేము భావిస్తున్నాం. కేంద్రప్రభుత్వ సహకారంతో ఇందుకోసం కృషిచేస్తున్నాం. ముంబై కంటే డబుల్ కెపాసిటీతో మేము ఈ రంగంలోకి వస్తున్నాం. మేము ఇప్పటికే రైట్-ఆఫ్-వే పర్మిషన్‌లు ఇచ్చాం, AI-డ్రివెన్ ఎకానమీలో పెట్టు బడులను ఆకర్షించడానికి మా తీర ప్రాంతం అనుకూలంగా ఉంది.

**ప్రశ్న:** *డేటా సెంటర్లకు సంబంధించి భద్రత, విద్యుత్ సమస్యలు ఉన్నాయి. స్థిరమైన గ్రీన్ ఎనర్జీ, వ్యర్థాల నిర్వహణ, వాతావరణ సమస్యలను ఎలా పరిష్కరిస్తారు?*

**లోకేష్:** ప్రస్తుతం భారతదేశం గతంలో ఎన్నడూ లేనివిధంగా నూతన మౌలిక సదుపాయాల్లో వేగంగా పెట్టుబడులు పెడుతోంది. కానీ ప్రతి అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ కూడా క్యాపిటల్ ఎస్సెట్స్ పై మరింత పెట్టుబడులు పెట్టాలి. అందులో ప్రధానమైంది పవర్ సెక్టార్. ఆంధ్రప్రదేశ్‌లో భారీఎత్తున సౌర,



వాయు, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు ఉన్నాయి. వాటన్నింటినీ సమన్వయపరిస్తే రౌండ్-ది-క్లాక్ గ్రీన్ ఎనర్జీని అందించగల సామర్థ్యం మా సొంతమవుతుంది. ఇది మా రాష్ట్రానికి చాలా ప్రత్యేకమైనది. మేము రెన్యువబుల్ ఎనర్జీని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు తీసుకెళ్లే గ్రీన్ కారిడార్‌ను ఏర్పాటుచేయాలని భావిస్తున్నాం. ఇది కేవలం గ్రీన్ డేటా సెంటర్ల గురించి మాత్రమే కాదు, గ్రీన్ స్టీల్, గ్రీన్ ఆటోమొబైల్స్, గ్రీన్ ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫెర్టిలైజర్ గురించి కూడా. ఇతర రాష్ట్రాలు అందించలేని తక్కువ ధరకు గ్రీన్ పవర్ అందించే అవకాశం ఏపిలో ఉంది. పోలవరం ప్రాజెక్టు ద్వారా భవిష్యత్తు అవసరాలకు సరిపడే నీటిని నిల్వచేసే సామర్థ్యాన్ని మా రాష్ట్రం కలిగి ఉంది. డేటా సెంటర్లు ఉపయోగించే నీరు పోలవరం ద్వారా అందుబాటులోకి వచ్చే నీటితో పోలిస్తే చాలా తక్కువ. సాంకేతికత పరిపక్వత చెందే కొద్దీ, ఏఐ డేటా సెంటర్లు మరింత సమర్థవంతంగా, శక్తివంతంగా మారతాయి.

**ప్రశ్న:** *కేంద్రం జాతీయ డేటా భద్రతా విధానాన్ని పరిశీలిస్తోంది. కేంద్ర ప్రభుత్వంతో ఏ మేరకు సమన్వయంతో పని చేస్తున్నారు, అడ్డంకులు ఏవైనా ఉన్నాయా?*

**లోకేష్:** మాకు డబుల్-ఇంజిన్ బుల్లెట్-ట్రైన్ ప్రభుత్వం ఉంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మేము దేశానికి అవసరమైన ఉత్పత్తులు, పరిష్కారాలపై కలిసి పని చేస్తున్నాం. రాష్ట్రంగా మాకు ఇప్పటికే డేటా లింక్ ఉంది. కోర్



డేటా అథారిటీ, డేటాను నిల్వ చేయడం, నిర్వహించడం, భద్రతను నిర్ధారించడం, సరైన యాక్సెస్‌ను అందించడానికి కసరత్తు చేస్తున్నాం. కేవలం ఒక్క వాట్సాప్ నంబర్‌పై వెయ్యిరకాల పౌర సేవలను అందించిన మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్.

**ప్రశ్న:** *మీరు అందిస్తున్న సేవలను సమన్వయం చేయడానికి వాట్సాప్‌లో ఎంత సమయం గడుపుతారు? క్షేత్రస్థాయిలో అవసరమైన రియల్-టైమ్ మానిటరింగ్ జిల్లాలకు చేరిందా?*

**లోకేష్:** మా వాట్సాప్ సేవలను సుమారు ఐదు లక్షల మంది యాక్టివ్ యూజర్లు వినియోగిస్తున్నారు, వారు వివిధ సేవల కోసం అడుగుతుంటారు. నేను పార్టీకి సంబంధించిన ఫీడ్‌బ్యాక్ ఇవ్వడానికి నా నంబర్‌ను స్వేచ్ఛగా కార్యకర్తలకు ఇచ్చాను. నేను ప్రతిరోజు సుమారు మూడు గంటలకు పైగా అన్ని మెసేజీలను చూసి, వాటికి స్పందిస్తాను. వివిధ కంపెనీలతో నాకు సుమారు 30 వాట్సాప్ గ్రూపులు ఉన్నాయి. వాటిద్వారా నేను ఆయా ప్రాజెక్టులను వారానికి ఒకసారి మానిటర్ చేస్తాను.

**ప్రశ్న:** *మీ తండ్రి చంద్రబాబు నాయుడికి టెలికాం సెక్టార్ డీరెగ్యులేషన్, విమానాశ్రయాల ప్రైవేటైజేషన్‌కు ఆద్యుడిగా క్రెడిట్ ఉంది. మీ కల ఏమిటి, మీరు ఏవిధంగా గుర్తింపు పొందాలని అనుకుంటున్నారు?*

**లోకేష్:** చీఫ్ జాబ్ క్రియేటర్‌గా పేరు తెచ్చుకోవాలన్నది నా కోరిక. మా రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలను సృష్టించడానికే మేం ఇవన్నీ చేస్తున్నాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అన్నది పెట్టుబడులు తెచ్చుకునే ఒక ఆయుధం. అది ఉద్యోగాలను సృష్టిస్తుంది. నా హయాంలో లక్షలాది కోర్ ఉద్యోగాలు కల్పించడమేగాక, అది వారసత్వంగా కొనసాగాలని కోరుకుంటున్నాను.

**ప్రశ్న:** *డేటా సెంటర్లు, ఏఐ హబ్‌లను ఏర్పాటు చేయడానికి చాలా భూమి అవసరం. భూసేకరణకు మీ రాష్ట్రంలో వ్యతిరేకత ఉందా?*

**లోకేష్:** ఇందుకోసం మేము వివిధ మోడల్స్‌ను అమలుచేశాం. ఇది ఎల్లప్పుడూ భూసేకరణ మోడల్ కాదు, ల్యాండ్ పూలింగ్ కూడా




ఒక ఆప్షన్. అమరావతిలో గ్రీన్‌ఫీల్డ్ రాజధాని నిర్మాణానికి 33వేల ఎకరాల భూమిని ల్యాండ్-పూలింగ్ ద్వారా సేకరించాం. రైతులు కలిసి వచ్చి ప్రపంచస్థాయి క్యాపిటల్ సిటీ నిర్మాణానికి తమ భూమిని స్వచ్ఛందంగా ఇచ్చారు. పూలింగ్ లో భూములు కోల్పోయిన వారు కొంత శాతం అభివృద్ధి చేయబడిన భూమిని తిరిగి పొందారు. దానిద్వారా కొద్దికాలం తర్వాత రైతులు లబ్ధిపొందవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో భూసేకరణకు సంబంధించి పెద్ద సవాళ్లు లేవు.

**ప్రశ్న:** *ఐటీ సెక్టార్ చాలా ఉద్యోగాలు ఇస్తుందని మీరు చెబుతున్నారు, కానీ వాస్తవంగా యువత ఈ ఇండస్ట్రీలోకి ఆశించిన స్థాయిలో చేరలేకపోతున్నారన్న వాదన ఉంది. ఏదో మిస్‌మ్యాచ్ అవుతోంది. దీనికి సంబంధించి మీరు ఏదైనా నిర్దిష్ట లక్ష్యాన్ని పెట్టుకున్నారా?*

**లోకేష్:** ఒక్క ఐటీ సెక్టార్ లోనే 2029 నాటికి 5 లక్షల ఉద్యోగాలు కల్పించాలని నేను లక్ష్యంగా పెట్టుకున్నాను. ఇందుకోసం రెండు విధాలుగా నేను పని చేస్తున్నాను. మొదటిది విద్యామంత్రిగా ఇండస్ట్రీతో కలిసి మొత్తం కరిక్యులమ్‌ను మార్చడానికి పని చేస్తున్నాను. రెండవది, స్కిల్ సెన్సస్ చేయబోతున్నాం. రెజ్యూమ్ బిల్డింగ్ తోపాటు యువతను ఇంటర్వ్యూలకు సిద్ధం చేయడం, వారి పెర్ఫార్మెన్స్‌ను రేటింగ్ చేయడానికి కన్వర్జేషనల్ ఏఐ ఉపయోగిస్తున్నాం. ఈ విధానంలో ఉద్యోగార్థుల ఇంటర్వ్యూ, టెక్నికల్ స్కిల్స్‌ను మెరుగుపరచడానికి ఏఐని వినియోగిస్తాం.

- (మిగతా వివరాలు 6లో)



చైతన్యరథం

# చీఫ్ జాబ్ క్రియేటర్‌గా పేరు తెచ్చుకోవాలన్నది నా కోరిక

(5వ పేజీ తరువాయి)

**ప్రశ్న:** *సర్కారీ స్కూళ్లలో చదువుల నాణ్యత గురించి ప్రజల్లో ఆందోళన ఉంది. దీనిని ఏవిధంగా అధిగమిస్తారు?*

**లోకేష్:** మేము అధికారంలోకి వచ్చినప్పుడు, కేవలం 3 శాతం స్కూళ్లలో మాత్రమే 'వన్ క్లాస్, వన్ టీచర్ల వ్యవస్థ ఉండేది. నేను విద్యామంత్రిగా బాధ్యతలు చేపట్టాక సంస్కరణల అమలు ద్వారా, ఆ సంఖ్యను 35-36 శాతానికి పెంచాను. పబ్లిక్ సర్వెంట్లు సంవత్సరానికి రెండుసార్లు స్కూళ్లకు వెళ్లి పేరెంట్-టీచర్ మీటింగ్‌లకు హాజరయ్యేలా మెకానిజం ఏర్పాటుచేశాం. ముఖ్యమంత్రి కూడా ఈ సమావేశాలకు హాజరవుతూ, ఒక క్లాసులో కూర్చుని విద్యార్థుల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుంటున్నారు. విద్యాప్రమాణాల విషయంలో ఇప్పటికీ భారతదేశ సగటుకు కొంచెం అటు, ఇటుగానే




ఉన్నాం. ఇది నాకు ఇష్టం లేదు. దేశంలో నంబర్ వన్ కావాలన్నదే నా ధ్యేయం. 6వ తరగతి పైబడిన విద్యార్థులకు టెస్టులు నిర్వహించడానికి ఏఐ ఉపయోగిస్తున్నాం. భారతదేశం అభివృద్ధి సాధించాలంటే విలువలతో కూడిన విద్య చాలా ముఖ్యం. ఆంధ్రప్రదేశ్‌లో మొదటిసారిగా శనివారం నో-బ్యాగ్ డే అమలుతోపాటు విలువల విద్యపై ప్రత్యేక క్లాసు ప్రవేశపెట్టాం. దీనిద్వారా మోరల్ రెస్పాన్సిబిలిటీ, మహిళలను గౌరవించడం వంటివి విద్యార్థులకు నేర్పిస్తున్నాం. ఒకేసారి మార్పుతేవడానికి నావద్ద మంత్రదండం ఏమీ లేదు. కానీ రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ సర్కారీ స్కూళ్లలో నాణ్యతతో కూడిన విద్యను అందించగలమని నేను బలంగా చెప్పగలను.

**ప్రశ్న:** *మీపై టీచర్ల ప్రభావం గురించి గతంలో చెప్పారు. ఏదైనా అనుభవాన్ని మాకు చెప్పగలరా?*

**లోకేష్:** చదువుకునే రోజుల్లో మాది అల్లరి బ్యాచ్. ప్రత్యేకించి నేను ఎక్కువగా గోల చేస్తుండేవాడిని. మా టీచర్లు నన్ను ఉదాహరణగా చూపి భయపెట్టడానికి ఎక్కువగా శిక్షించేవారు. ఆ డిసిప్లిన్ నా భవిష్యత్తుకు బాగా సహాయపడింది. బోర్డు పరీక్షల సమయంలో కొన్ని ఫండమెంటల్స్‌లో నాకు బలహీనత ఉండేది. బ్రిడ్జ్ కోర్సులు చేసి లీప్‌ఫ్రాగ్ అయ్యాను. కార్నెగీ మెలాన్ యూనివర్సిటీకి వెళ్లినప్పుడు, నాకు మెంటర్‌గా ఒక ప్రొఫెసర్ ఉన్నారు. నా జనరేషన్‌లో తొలితరం వాడిగా 2000 సంవత్సరంలో నేను అక్కడకు వెళ్లాను. ఆయన క్రెడిట్ సిస్టమ్, హోమ్‌వర్క్ ప్రాముఖ్యత అర్థం చేసుకోవడానికి సహాయపడ్డారు. జీవితంలో వివిధ స్థాయిల్లో మెంటర్లు, ముఖ్యంగా టీచర్లు చాలా సహాయపడ్డారు. వారు నేర్పిన క్రమశిక్షణ, వర్క్ ఎథిక్, కల్చర్ తో ఇప్పుడు మంత్రిగా పనిచేస్తున్నాను.

**ప్రశ్న:** *ఆంధ్రప్రదేశ్ ఏరోస్పేస్ & డిఫెన్స్ పాలసీ గురించి మాట్లాడదాం, ఎపిని డిఫెన్స్ హబ్‌గా మారడానికి ఏ చర్యలు తీసుకున్నారు?*

**లోకేష్:** మేము వర్టికల్ & హారిజంటల్ ఇంటిగ్రేషన్ ద్వారా ఆయా రంగాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నాం. వర్టికల్ అంటే ఇంజిన్‌లోకి వెళ్లే కాంపోనెంట్లను తయారు చేసే కంపెనీలను



గుర్తించడం. హారిజంటల్ అంటే కరిక్యులమ్, స్కిల్ అప్‌గ్రేడ్, టెస్టింగ్ & సర్టిఫికేషన్ ఫెసిలిటీలు-ఇవన్నీ ఒకే క్లస్టర్‌లో అందుబాటులోకి తెచ్చేలా ఎకోసిస్టమ్ అభివృద్ధి చేయడం. ఈ క్లస్టరైజేషన్ చాలా క్రిటికల్. ఉదాహరణకు, ప్రస్తుతం భారతదేశంలో 50 శాతం ఎయిర్ కండిషనర్లు ఆంధ్రప్రదేశ్‌లోనే తయారవుతున్నాయి. మేము ఏరోస్పేస్ & డిఫెన్స్, గ్లాస్, ఎలక్ట్రానిక్స్, రెన్యూవబుల్ ఎనర్జీ,ఆటోమోటివ్ స్పేస్ రంగాల్లో ఇటువంటి క్లస్టరైజేషన్ చేస్తున్నాము, దాదాపు 22రంగాల్లో క్లస్టర్లు ఏర్పాటుచేస్తున్నాం. ఇది ఆంధ్రప్రదేశ్‌ను ఇతర రాష్ట్రాలకంటే భిన్నంగా మార్చుతుంది.

**ప్రశ్న:** *భారత్-అమెరికా వాణిజ్య ఉద్రిక్తతల నేపథ్యంలో, ఆ లోటును భర్తీచేయడంలో సాంకేతికత ముఖ్యపాత్ర పోషిస్తుందని మీరు భావిస్తున్నారా?*


**లోకేష్:** నేను ఈవిషయంలో సంక్షోభం అవకాశాన్ని కల్పిస్తుందనే దృక్పథన్ని బలంగా నమ్ముతున్నాను. భారత్ పునాదులు చాలా బలమైనవి. మారుతున్న కాలానికి అనుగుణంగా తయారీదారులకు ప్రోత్సాహకాలు అందించడం, జిసిసి (గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు) రాకకు సంబంధించి నియమ, నిబంధనల్లో మార్పులు తేవాల్సి ఉంది. ఈ విషయంలో వేగంగా అధునాతన సంస్కరణలు తీసుకురావాలి.

**ప్రశ్న:** *పోలవరం ప్రాజెక్ట్ ఎలా సాగుతోంది?*

**లోకేష్:** ఇది పురోగతిలో ఉంది. ఇది పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చేసరికి మరో రెండు సంవత్సరాలు పడుతుందని నేను భావిస్తున్నాను.

**ప్రశ్న:** *వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పడిపోతున్నాయనే విపక్షాల విమర్శలకు ఏం సమాధానం చెబుతారు?*

**లోకేష్:** ఈ విషయంలో ఒక సవాలు ఉంది. కానీ ప్రభుత్వం దానిని



చురుకుగా పరిష్కరిస్తోంది. మేము ఉచిత విద్యుత్, ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తున్నాం, భారత ప్రభుత్వ పథకాలకు అదనంగా మద్దతు ధర ఇస్తున్నాం. ఇప్పుడు మేము ఎక్కువగా ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలను ఆకర్షించడంపై దృష్టి పెట్టాం. వస్తువుల ధరల్లో హెచ్చుతగ్గులు ఉంటాయి. ప్రపంచానికి ఎగుమతి చేసే పంటలు పండించినపుడే మేము విజయవంతమవుతాం. మేము కోకో, డెయిరీ, మామిడి, డ్రాగన్ ఫ్రూట్‌లో మంచి ఫలితాలు సాధించాం, ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు దేశంలో పండ్ల ఎగుమతిలో నంబర్ వన్ గా ఉంది. ప్రపంచానికి ఏమి అవసరమో గుర్తించి, వాటిపై దృష్టిసారిస్తాం. సప్లయ్ --చైన్ వ్యవస్థలో కొన్నిసార్లు షాక్‌లు ఉంటాయి. అదంతా ఒక్కరోజులో స్ట్రీమ్‌లైన్ చేయలేం, కానీ మా ప్రభుత్వం రైతులతో కలిసి పనిచేస్తూ... సమస్యలను పరిష్కరిస్తోంది.

**ప్రశ్న:** *అక్వాకల్చర్ పరిశ్రమ అమెరికాలో సెట్‌బ్యాక్ ఎదుర్కొన్నప్పుడు, మీరు ఆస్ట్రేలియా వంటి ఇతర మార్కెట్లకు మారారు. ఆ అనుభవం ఎలా ఉంది, ఆ మార్కెట్‌ను ఎలా నడిపించారు?*

**లోకేష్:** సంక్షోభాన్ని అవకాశంగా మలచి కొత్తమార్కెట్లకు తలుపులు తెరిచాం. ఆస్ట్రేలియా, రష్యా, ఉక్రెయిన్‌కి కంటైనర్లు పంపాం. మా మార్కెట్ బేస్‌ను విస్తరించాం. రైతుల నిర్వహణ ఖర్చులను సమీక్షించాం, ఆక్వాకల్చర్ సాగులో విద్యుత్ ముఖ్య భాగం. దీనిని గుర్తించి అక్వా రైతులకు అవసరమైన విద్యుత్ టారిఫ్‌ను తగ్గించడం వంటి వెసలుబాటు కల్పించాం. ఈ విధానం మంచి ఫలితాలు ఇచ్చింది. దీనివల్లే మేము మా అక్వా ఉత్పత్తులను ప్రపంచంలోని ఇతర దేశాలకు ఎగుమతి చేయగలిగాం.

**ప్రశ్న:** *మీరు జీవితంలో ఎదుర్కొన్న అత్యంత క్లిష్టమైన సమయం ఏమిటి?*


**లోకేష్:** నాన్న అరెస్ట్ అయి జైలులో గడిపిన రోజులు నాకు అత్యంత బాధాకరమైన ఘటన. ఆయన మాకు ఎల్లప్పుడూ కుటుంబం ఆర్థిక అవసరాల కోసం రాజకీయాలపై ఆధారపడకూడదని స్పష్టంగా చెప్పేవారు. అందుకోసమే 1992లో హెరిటేజ్ ఫుడ్స్ అనే కంపెనీ ప్రారంభించారు. మా మొత్తం కుటుంబ ఆదాయం



ఆ కంపెనీ నుంచే వస్తుంది. పబ్లిక్ లైఫ్‌లో ఎక్కువ ఎథికల్ ఫ్రేమ్‌వర్క్ కలిగి ఉండాలని నమ్మి, దానిపైనే నిలబడ్డారు. అటువంటి నాయకుడ్ని తప్పుడు కేసులో అరెస్ట్ చేసి, 53 రోజులు జుడీషియల్ రిమాండ్‌కు పంపడం మమ్మల్ని చాలా బాధించింది. ఒకానొక సమయంలో నా భార్య కూడా ఇటువంటి రాజకీయాల్లో మనం కొనసాగాలా అని ప్రశ్నించింది. మేము ఎల్లప్పుడూ గౌరవంతో జీవించాం, ఆయన తప్పు చేయకుండా జైలులో ఉన్నారు. అది మా జీవితంలో అత్యంత బాధాకర క్షణం, కానీ ప్రపంచవ్యాప్తంగా 120కి పైగా దేశాల్లో మాకు మద్దతు లభించింది. యావత్ తెలుగుజాతి మా పక్షాన నిలబడింది, దురుద్దేశపూర్వకమైన ఆరోపణలను ప్రజలు నమ్మలేదు. వారి అండదండలతోనే మేం ఆనాటి పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కోగలిగాం. చివరికి సార్వత్రిక ఎన్నికల్లో 94 శాతం సీట్ల మ్యాండేట్ ద్వారా ప్రజలు మావెంట ఉన్నారని స్పష్టమైంది.

**ప్రశ్న:** *తీవ్రమైన నేరాలకు గాను కేంద్ర, రాష్ట్ర మంత్రులు 30 రోజులకు మించి జైలులో ఉంటే, వారు రాజీనామా చేయాలని నిర్దేశించే రాజ్యాంగ సవరణ (130వ సవరణ) బిల్లును మీరు ఎలా చూస్తారు? ఇది రాజకీయ దుర్వినియోగానికి గురవుతుందని మీరు భావిస్తున్నారా, సవరణ అవసరమా?*

**లోకేష్:** ఖచ్చితంగా అవసరమే. అయితే ప్రజాప్రతినిధులకు రక్షణా పద్ధతులు ఉండాలి. కానీ అదే సమయంలో ఇప్పటికే దాఖలైన కేసులను



న్యాయస్థానాలు ఒక సంవత్సరంలోగా పరిష్కరించడం చాలా ముఖ్యం. ఎంపీలు, ఎమ్మెల్యేలకు సంబంధించిన కేసుల్లో దిగువ కోర్టులు విచారణను పూర్తి చేయడానికి ఒక సంవత్సరం గడువును నిర్దేశిస్తూ సుప్రీంకోర్టు ఒక తీర్పు ఇచ్చింది. ఇటువంటి కేసులలో వేగంగా న్యాయం జరిగినప్పుడే మనం మరింత జవాబుదారీతనం ఉన్న ప్రజాస్వామ్యంలో జీవిస్తున్నామని చెప్పగలం.

**ప్రశ్న:** *మీరు ప్రధానమంత్రికి సన్నిహితుడిగా కనిపిస్తున్నారు. మీరు ఒక దార్శనిక నాయకుడి కుమారుడు. ఇద్దరి బలాలను మీరు ఎలా సమన్వయం చేస్తారు, ఇద్దరిలో ఉమ్మడిగా కలిగిన అంశాలు ఏమని చెబుతారు?*

**లోకేష్:** నేను అత్యంత అదృష్టవంతుడ్ని. ఎందుకంటే నాకు మార్గదర్శకులుగా పిలుచుకోవడానికి



ఇద్దరు గొప్ప నాయకులు ఉన్నారు. వారిద్దరికీ అద్భుతమైన క్రమశిక్షణాయుత జీవనం ఉంది. వారు అసాధారణంగా కష్టపడతారు, వారి హృదయంలో భారతదేశం ఉంది. మా మధ్య గొప్ప సమన్వయం ఉంది, అందుకే నేను దీనిని డబుల్-ఇంజిన్, బుల్లెట్-ట్రైన్ ప్రభుత్వం అని పిలుస్తాను, ఇక్కడ ఇద్దరు నాయకులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో చరిత్ర సృష్టించడానికి కలిసి పనిచేస్తున్నారు.

**ప్రశ్న:** *మీరు దక్షిణ భారతదేశంలో ఎన్‌డిఎ ప్రముఖుడిగా ఉన్నారు. ఇప్పటివరకు ఎన్‌డిఎ పనితీరు ఎలా ఉంది, ఈ కూటమి ఎలా ముందుకు సాగుతోంది?*

**లోకేష్:** నేను ఎన్‌డిఎలో ఒక కార్యకర్తను మాత్రమే. ఎన్‌డిఎలోని పార్టీలతో కలిసి పనిచేస్తూ, బలోపేతం చేయడం మా బాధ్యత. ఎన్‌డీఏలోని పార్టీలతో కలిసి పని చేసి, వాటిని బలోపేతం చేయడం మా బాధ్యత. ఎన్‌డీఏ నేను ఎక్కడ సహాయపడగలనని భావిస్తే, అక్కడ పని చేయడానికి సిద్ధంగా ఉన్నాను. క్షేత్రస్థాయిలో కూడా పనిచేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను.

**ప్రశ్న:** *పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రి నియోజకవర్గాల పునర్విభజనను వ్యతిరేకిస్తూ, దక్షిణ భారతదేశానికి పార్లమెంటులో తగిన ప్రాతినిధ్యం లభించేలా చూడటానికి పెద్ద కుటుంబాలు అవసరమని పేర్కొన్నారు, దీనిపై మీరు ఏమంటారు?*


**లోకేష్:** నా అభిప్రాయం ప్రకారం ప్రస్తుత నిష్పత్తులనే కొనసాగించాలి. అన్ని రాష్ట్రాల ప్రయోజనాలను పరిరక్షించడం ముఖ్యం, అంతిమంగా బలమైన రాష్ట్రాలే బలమైన దేశాన్ని నిర్మిస్తాయి. రాష్ట్రాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం కూడా అభివృద్ధి చెందుతుంది.



## యువగళం పాదయాత్ర ప్రభావంతోనే ఎమ్మెల్సీగా ఎన్నికయ్యా!

## సిబిఎన్ విజయాల వెనుక భువనమ్మ త్యాగం ఉంది...!

# చంద్రబాబు అనుభవంతోనే ఏపి అభివృద్ధి బాట!



కంచర్ల శ్రీకాంత్
ఎమ్మెల్సీ



(చైతన్యరథం ప్రతినిధి - అమరావతి)

ప్రకాశం జిల్లా కందుకూరులో సీనియర్ జర్నలిస్టు కంచర్ల రామయ్య కుటుంబంలో రెండో సంతానంగా జన్మించిన కంచర్ల శ్రీకాంత్... జగన్మోహన్ రెడ్డి నియంత పాలనకు ఎదురొడ్డి 2023లో జరిగిన తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం (ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాలు) నుండి సంచలనాత్మక విజయం సాధించి శాసనమండలిలో అడుగుపెట్టారు. చంద్రబాబునాయుడు గారి ఆశీస్సులతో 2009లో రాజకీయాల్లోకి వచ్చిన శ్రీకాంత్... టిడిపి సాంకేతిక నిపుణుల విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీగా పనిచేశారు. 2014లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కందుకూరు నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి జడ్పీటీసీ సభ్యునిగా గెలుపొందారు. రాష్ట్రస్థాయిలో 2017, 2019లలో ఉత్తమ జెడ్పీటీసీ అవార్డు అందుకున్నారు. 2021లో ఐ.టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. 2024 నవంబర్ 12న శాసనమండలిలో టిడిపి విప్‌గా నియమితులైన శ్రీకాంత్ ప్రస్తుతం కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథరిటీ పొలిటికల్ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంతరంగికుడిగా కుప్పం నియోజకవర్గంలో ఉంటూ పార్టీ వ్యవహారాలను పర్యవేక్షిస్తున్నారు. ప్రతి విజయవంతమైన పురుషుడి వెనుక ఒక మహిళ ఉన్నట్లుగానే చంద్రబాబు నాయుడు గారి నాలుగున్నర దశాబ్దాల ప్రజాజీవితం వెనుక భువనేశ్వరమ్మ ఉన్నారు. తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి భర్తకు, కుమారుడికి అండగా నిలుస్తున్నారు. లోకేష్ ఒక మంచి నాయకుడిగా ఎదగడంలో తల్లి పాత్ర కీలకమైందని అంటున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అంతరంగం ఆయన మాటల్లోనే...!

### ఇంజనీర్ నుంచి రాజకీయాల్లోకి!

ప్రకాశం జిల్లా కందుకూరు మాది సాంప్రదాయ రైతు కుటుంబం. మా నాన్న కంచర్ల రామయ్య గారు 22 సంవత్సరాలు ఈనాడు దినపత్రికలో వివిధ హోదాల్లో పనిచేశారు. నా స్కూల్ చదువు మొత్తం కందుకూరులోనే సాగింది. ఇంటర్మీడియట్, ఇంజనీరింగ్ కడపలోని కేవీఎస్ఆర్‌ఎం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో పూర్తి చేశాను. ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో పట్టభద్రుడినయ్యాను. ఆ తర్వాత హైదరాబాద్‌లో పనిచేస్తూ ఎంబీఏ పూర్తి చేశాను. అనంతరం ఎస్‌వీ యూనివర్సిటీలో ఎంఐఈ కూడా పూర్తి చేశాను. నాన్న ప్రోత్సాహంతో 2001లో కందుకూరులో ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీని ప్రారంభించాను. మా కాలేజీలో చదివిన వందలాది విద్యార్థులు 36 దేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఎం.టెక్, పీహెచ్‌డీ పూర్తి చేసిన మా అన్న కొంతకాలం ఐటిరంగంలో పనిచేసి, ప్రస్తుతం కాలేజీ వ్యవహారాలను చూసుకుంటున్నారు. ఇంజనీరింగ్ పూర్తయ్యాక 2002లో హైదరాబాద్‌లో టీఎంసీ అనే కంపెనీలో పనిచేశాను. మా కుటుంబానికి రాజకీయ నేపథ్యం ఉంది. మా తాతగారు రెండుసార్లు టీడీపీ నుంచి సర్పంచ్‌గా గెలిచారు. 1994లో మా నాన్నగారు టిడిపి తరపున ఎమ్మెల్యే టిక్కెట్ కోసం ప్రయత్నించారు. జర్నలిస్టుగా మా నాన్నగారు చేసిన సేవలు నాకు గొప్ప ప్రేరణ. ప్రజాసేవలో లభించే గౌరవం నాకు రాజకీయాల వైపు నడిపించింది. హైదరాబాద్‌లో పనిచేసే సమయంలో తరచూ టిడిపి ఆఫీసుకు వెళ్లేవాడిని. 2008లో చంద్రబాబు నాయుడు గారు నన్ను టీఎన్ఎస్‌వి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించారు. అప్పటి నుంచి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేశాను.

### యువగళమే నన్ను ఎమ్మెల్సీని చేసింది!

యువనేత నారా లోకేష్ 2023 జనవరి 27వతేదీన కుప్పం శ్రీ



## లీడర్ వాయిస్

వరదరాజస్వామి పాదాల చెంతనుంచి చారిత్రాత్మక యువగళం పాదయాత్రను ప్రారంభించారు. పోలీసుల నిర్బంధాల నడుమ పాదయాత్ర కొనసాగుతుండగానే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడింది. యువగళం పాదయాత్ర ద్వారా రాష్ట్రంలోని లక్షలాది యువతకు లోకేష్ నేనున్నానని భరోసా ఇచ్చారు. ఆ సమయంలోనే రాష్ట్రంలో 3 పట్టభద్రుల నియోజకవర్గాలకు ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. నాటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రకరకాల కుయుక్తులు పన్నినప్పటికీ వాటన్నింటినీ పటాపంచలు చేస్తూ యువగళం పాదయాత్ర ప్రభావంతో తూర్పు రాయలసీమ స్థానం నుంచి ఘనవిజయం సాధించాను. ఎమ్మెల్సీగా ఎన్నికయ్యాక పట్టభద్రులు, నిరుద్యోగ యువత సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్లాను. జగన్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ పేరుతో చేసిన మోసాన్ని సభలో ఎండగట్టాను. ఆనాడు కమిషన్ల కోసం పలు కంపెనీలను రాష్ట్రం నుంచి తరిమేశారు. దీంతో ప్రత్యేకించి రాయలసీమ యువత పొట్టచేత బట్టుకొని పొరుగురాష్ట్రాలకు వలస వెళ్లాల్సి వచ్చింది. జగన్ పాలనలో టీచర్లకు జరిగిన అన్యాయాలను, నిరుద్యోగ సమస్యలను గట్టిగా ప్రశ్నించాను. ఈ విషయాలను రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లోకి తీసుకెళ్లాను.

### విజిలెన్స్ పేరుతో వేధింపులకు దిగారు

తెలుగుదేశం పార్టీలో చురుగ్గా పనిచేస్తున్నానన్న ఉద్దేశంతో జగన్ పాలనలో మా కాలేజీపై విజిలెన్స్ విచారణ చేపట్టి, వేధింపులకు గురిచేశారు, కుంటిసాకులతో భారీగా జరిమానాలు విధించారు. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు పలుమార్లు అరెస్టు చేశారు. కుప్పం బాధ్యతలు చేపట్టాక నాపై ఆరు కేసులు పెట్టారు. భౌతిక దాడులు చేసి నా కారును ధ్వంసం చేశారు. అయినా నేను ఏనాడు భయపడలేదు. చంద్రబాబు గారు ఇచ్చిన ధైర్యంతో పార్టీనే సర్వస్వంగా భావించి పోరాడాను. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలాగైనా నన్ను ఓడించాలన్న ఉద్దేశంతో ఎన్‌రోల్మెంట్ దశ నుంచే టిడిపి సానుభూతిపరుల ఓట్లను రిజెక్ట్ చేశారు. ఓట్ల వెరిఫికేషన్ పేరుతో సచివాలయ సిబ్బందితో ఇబ్బందులు పెట్టారు. ఎన్నిక రోజు పోలింగ్ సెంటర్లలో అనుమతించకుండా పోలీసులు ఇబ్బంది పెట్టారు. జగన్ పాలనలో అన్ని వ్యవస్థలు ధ్వంసమయ్యాయి.

### చంద్రబాబు అనుభవంతో అభివృద్ధి బాట

జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలనలో 30ఏళ్లు వెనక్కి వెళ్లిన రాష్ట్రాన్ని చంద్రబాబు గారు తన అనుభవంతో కేవలం 18నెలల్లో పట్టాలెక్కించి అభివృద్ధి బాట పట్టించారు. చంద్రబాబు గారి బ్రాండ్, యువనేత లోకేష్ కృషితో చరిత్రలో ఎన్నడూ చూడని భారీ పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయి. వైసిపి పాలనలో పారిపోయిన కంపెనీలన్నీ తిరిగి రాష్ట్రానికి వస్తున్నాయి. విశాఖలో త్వరలో పనులు ప్రారంభం కానున్న గూగుల్ ఎఐ హబ్ ద్వారా లక్షలాది మంది యువతకు ఉద్యోగాలు రానున్నాయి. అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని కూడా జోడెడ్ల బండిలా ముందుకు నడిపిస్తున్నారు. సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నారు. రాష్ట్రం చివరన ఉన్న కుప్పం నియోజకవర్గానికి హంద్రీనీవా జలాలు తీసుకువచ్చి అక్కడి రైతుల కలను సాకారం చేశారు. చంద్రబాబు గారి సారథ్యంలో రాబోయే రోజుల్లో ఏపి దేశంలోనే నెం.1గా మారుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు.







# 'I want to be known as Chief job Creator'

*In an exclusive interview, Nara Lokesh outlines the TDP's ambitious vision for Andhra Pradesh, detailing plans for a pioneering AI hub in Visakhapatnam, the LIFT policy to attract investment, and a strategy for massive IT job growth*



**Q/** *You campaigned for the National Democratic Alliance in Bihar. You also supported C.P. Radhakrishnan of the BJP as vice president candidate over the INDIA bloc's nominee from Andhra Pradesh, former Supreme Court judge B. Sudershan Reddy.*

Historically, the Telugu Desam Party has been a regional party but it has always had the nation's interest at heart. Even when Chandrababu Naidu and [Atal Bihari] Vajpayee ji worked together, they always had the nation's interest at heart. Policies were created for the nation where Andhra Pradesh had the first-mover advantage. We have been part of many national dispensations, and in every dispensation we have always contributed back to the nation. That is what makes the TDP different from other regional parties.

**Q/** *You have seen politics in your growing up years at home, and you were educated abroad. How are you stringing together your experiences today, and can you share some of your learnings?*

I have had a very interesting childhood. I was born exactly a month after my grandfather N.T. Rama Rao became chief minister. I have seen the highs and lows of politics. The one thing I have learnt is that you should take your lows as you take your highs…. Only then can you become a practical politician. That has been my lesson. Being born in this family helps-it opens doors. But then, people decide whether you belong in that room or not. When I contested in 2019 from Mangalagiri constituency, which my party had not won in the last 40 years, I had the audacity to think I would win with ease. But I lost by 5,300 votes.

But it didn't deter me. I worked hard and contested from the same constituency again, and won it with one of the highest majorities in Andhra's history. My transition to politics happened exactly 13 years ago, but my padyatra [in 2023] is my MBA in politics. I believe that I have learned a lot more about my state, my motherland, because I walked. I understood the pain, suffering and challenges that people at the grassroots face.

**Q/** *You are bringing the first AI hub in India to Visakhapatnam. How do you see this bringing jobs and dividends? How did the idea come about?*

Our AI journey started way back in November-December 2018. We were the first state to actually have a policy around it. But then we lost power and the project was shelved for five years. But, as soon as the NDA government came to power, we immediately restarted our efforts, because we knew the power of data and AI. We believe Andhra Pradesh should play a strategically important role on the eastern coast as far as attracting investments in the data centre ecosystem is concerned. For me, what is exciting is to capture the entire value of that ecosystem: how do I create manufacturing jobs, train my citizens on using AI, and take AI to the grassroots? This includes agriculture, doubling household income, empowering women and even the skill census (aimed at understanding skills of individuals and skill sets needed by industries) that we are doing as a new project.

**Q/** *Another plan that created a lot of buzz was the 99-paisa lease model. Is it still on?*

Absolutely. We call it the LIFT (Location for IT Framework and Technology) policy. It is aimed at attracting investments from Fortune 500 companies. We believe that Andhra Pradesh, [which has] graduates who can work anywhere in the world, should provide good opportunities here at home. That is the thought process with which we started.

Apart from the Speed of Doing Business, which is our USP, we are offering land at a substantive discount, which will create more economic value. We will attract investments, and through these investments, create substantively more economic value than selling land at government price. That is why I proposed in the cabinet that we should give land to TCS at 99 paise, which was accepted. It was suggested that I bring a policy. Cognizant was the first company to come in after that policy.

P 9

# 'I want to be known as Chief job Creator'

Contined from Page 8

We have noticed that IT jobs create amazing economic impact on the field. For every IT employee, there are close to four to five indirect jobs that get created and the ripple impact it has on the economy is massive. We have an aspiration to be a $2.4 trillion economy and IT will play a very important role.

**Q/** *While you focus on bringing big enterprises and global companies, are you also looking at the Indian startup industry?*

We have two clear trajectories. One, we have the Ratan Tata Innovation Hub, which is our incubator and accelerator. This is not just about IT or IT-related startups; it is cross-sector, like food processing. We want to really incubate the ideas of our youngsters and focus on accelerating. That's one vertical. The other vertical is MSMEs (micro, small and medium enterprises). In every constituency-we have 175 constituencies-we have an MSME park that is getting built by the state and land is given to the local entrepreneur.



**Q/** *You are also looking at boosting connectivity in the coastal region and laying undersea cables.*

To have a cable-landing station is very important, especially on the eastern front. Chennai already has it, but we believe there is a need for a second one. We are working closely with the Union government. We are going to have double the capacity of what is coming to Mumbai right now. So we are going to get three cable-landing stations. We have already given right-of-way permissions, enabling us to attract investments in the AI-driven economy.

**Q/** *Talking about data centres, there are security and energy concerns. How do you plan to bring in green and sustainable solutions, and address waste management and climate concerns?*

India is now investing in new infrastructure at a pace that the world has not seen. But like every developing economy, we have to keep investing more in our capital assets, and energy is one such asset. In Andhra Pradesh, we have solar, wind and pump storage projects; together, they can deliver round-the-clock green energy, which is very unique to the state. We want to create a green corridor where this power will be taken to different parts of the state; it is not only about green data centres, it is also about green steel, green automobiles, green electronics and green fertiliser. This is a competitive advantage for Andhra Pradesh that no other state can offer.

Next would be water. Thanks to the Polavaram project, we are securing water for the future, and the water that data centres use is minuscule compared with the amount of water that will come from Polavaram. As technology matures, AI data centres will also become more energy efficient.

**Q/** *The Centre is looking at a national data security policy. How closely are you working with the Central government, and are there any bottlenecks?*

We have a double-engine, bullet-train government. Under the leadership of Prime Minister Narendra Modi and Chief Minister Chandrababu Naidu, we are working together to create products and solutions that we can give to the nation. As a state, we already have a data link-a core data authority that is responsible for housing and managing the data, ensuring that there is security and proper access. We are one of the first states to deliver a thousand citizen services on a single WhatsApp number.

**Q/** *How much time do you spend on WhatsApp coordinating these efforts? Has it percolated down to districts where real-time monitoring on ground is needed?*

We have close to half a million active users at any given point of time, who are asking for different services. In my padyatra I had given my number quite liberally to karyakartas to give feedback to the party. I spend about three hours a day looking at all my messages and replying to them. I also have close to 30 WhatsApp groups with different companies, where things are at a very advanced stage and I monitor the projects on a weekly basis.

**Q/** *Your father, Chandrababu Naidu, is credited with the deregulation of the telecom sector and privatisation of airports. What is your dream, and what do you think you would be known for?*

Chief job creator. At the end of the day, we are doing all this to create jobs. Speed of Doing Business is a tool to get investments, which will create jobs. A legacy that I would like to leave behind is that, during my time, several lakh core jobs were created.

**Q/** *A lot of land is needed for setting up data centres and AI hubs. Is there resistance to land acquisition?*

We have adopted different models. It's not always land acquisition as a model; land pooling is also an option. In Amaravati, the greenfield capital city, it is a land-pooling system involving 33,000 acres where farmers came together and gave the land to build a world-class capital city. They got a certain percentage of developed land back for themselves, which they can monetise at a certain point in time. Similar models have emerged. In Andhra Pradesh, we have not had major challenges as far as land acquisition is concerned.

**Q/** *The IT sector promises a lot of jobs, yet there seems to be some kind of a mismatch where youngsters are not really able to get into the industry. Is there a measurable target that you are looking at?*

In the IT sector alone, I aspire to create half a million jobs by 2029. I am taking a two-pronged approach. First, I am working with the industry to revamp the entire curriculum, because I am also the education minister. Secondly, we are going to do a skill census. We are using conversational AI to help with resume building, preparing children on how to face interviews and rating how they are performing. We are going to use AI to improve their interview and technical skills.

**Q/** *There is concern about quality of studies in government schools.*

When we came to power, only 3 per cent of the schools were 'one class, one teacher'. Through a simple reform, we were able to take that number to 35-36 per cent. As public servants, twice a year, we go back to the schools and use parent-teacher meetings as a mechanism to do it. The chief minister himself attends, sits in a class, and takes feedback from students. We are just a tad below India's average, which is not good for me-I want us to be number one. We are using AI to administer tests for students above sixth grade…. If India wants to be a developed nation, it's very important to have moral education. For the first time in Andhra Pradesh, Saturday is a no-bag day and there is a class on moral education-moral responsibility, respecting women.… I am not saying I have a magic wand and can set everything right, but I believe that Andhra Pradesh can now set itself apart from the pack and deliver high-quality education in government schools.

**Q/** *You mentioned you were heavily influenced by your teachers. Can you recount any experience?*

We were a very naughty bunch. I was particularly naughty and had to be disciplined more by my teachers who wanted to make an example out of me. That discipline helped me. During my board exams, I was weak in certain fundamentals, and I did bridge courses that really helped me leapfrog.

When I went to Carnegie Mellon University, I had a professor who was like my mentor.

P 10

చైతన్యరథం

# 'I want to be known as Chief job Creator'

*Contined from Page 9*

The year was 2000 and, in my generation, I was the first to go to the US. He helped me understand the credit system and the importance of homework. It really helped having mentors at different stages of my life, especially my teachers. It is that discipline, work ethic and culture that I carry as a minister today.

Q/ *When we talk of Andhra Pradesh's aerospace and defence policy, what steps have been taken towards actually becoming a defence hub?*

We are looking at a vertical and horizontal integration. Verticals mean identifying the thousand companies that manufacture components that go into an engine. Horizontal is the curriculum, skill upgrade, testing and certification facilities you need, all in an ecosystem that we call a cluster. This clusterisation is very critical…. For example, 50 per cent of India's air conditioners are manufactured in Andhra Pradesh. We are doing this clusterisation in aerospace and defence, glass, electronics, renewable energy and automotive space, and close to 22 clusters are getting created by this. This will set Andhra Pradesh apart from other states.

Q/ *Against the backdrop of India-US trade tensions, do you see technology playing a part in bridging that gap?*

I believe that crisis is an opportunity. India has always shone well when our backs were up against the wall. We should look at all our rules and regulations and bring about cutting-edge reforms that will enable manufacturing and enable GCCs (global capability centres) to come at a much bigger and faster rate.

Q/ *How is the Polavaram project progressing?*

It is on track. I think it will take us another two, or two and a half years.

Q/ *What do you say to the opposition's criticism of prices of agro-produce going down?*

There is a challenge. But the government is proactively addressing it. We are giving free power and input subsidy, and we are giving support price in addition to backing government of India schemes. We are now focused on attracting more and more food processing companies. There will be highs and lows in commodity pricing. Only when we actually have crops that we can export to the world will we be successful. We have done well with cocoa, dairy, mango and dragon fruit, and Andhra is now number one in fruits in the country. We are identifying commodities. I believe and we will build on those. There will be shocks in the supply chain as it cannot be streamlined overnight, but the government is proactively working with the farmers and resolving those issues.

Q/ *When the aquaculture industry faced a setback in the US, you moved to other markets like Australia. How has that experience been and how did you steer that market?*

Crisis is an opportunity. We opened up doors. We have sent containers to Australia, Russia and even to Ukraine. We sort of diversified our market base. We looked at the cost structure of the farmers, and one of the initiatives is to reduce power tariff for the aqua farmer, because power is an important component. This approach has paid good dividends. That is why we are able to export our aqua produce to the rest of the world.

Q/ *What has been your most trying moment and the lowest point so far?*

When Naidu was arrested and was in jail for days-I think that was the worst part. He has always been clear that the family should not depend on politics for income and, in 1992, started this company called Heritage Foods. Our entire family income comes from that one company. He has always maintained that we should deliver a higher ethical framework in public life. Seeing him being arrested in a wrong case and sent to judicial remand for 53 days did really hurt us.

At one point, my wife also questioned whether we should continue in politics. We have always lived with so much pride and respect, and all of a sudden, for no fault of his, he is in jail. We all had tears in our eyes. It was the worst moment that we ever had, but people across the world-in 120-130 countries-came out in support of us. The entire Telugu community stands by Naidu, and they don't believe in these allegations. That definitely helped me get through those tough days. And the mandate of the people in the last election, in 94 per cent of seats, made it clear that the people are with Naidu.

Q/ *How do you see the Constitution (130th Amendment) Bill, which requires Central and state ministers to resign if they are jailed for more than 30 days for serious offences? Do you think it is prone to political misuse and needs revision?*

Definitely, safeguards have to be in place. But at the same time, it's very important that cases that have already been filed, [against] whoever it might be, need to be disposed by the courts within a year. There is a judgment by the Supreme Court that sets a deadline of one year for lower courts to complete the trial in cases involving MPs and MLAs. It is only when there is speedy delivery of justice in such cases that we will be living in a democracy where there is greater accountability.

Q/ *You are seen as a close apprentice of the prime minister, and you are the son of a visionary leader. How do you combine the strengths of both, and what would you say is common to the two?*


I am the luckiest Indian because I have two great leaders to call upon as my mentors. Both of them have amazing life discipline. They work exceptionally hard, and they have India at heart. We have greater alignment, which is why I call it double-engine, bullet-train government, where both leaders are working together to create history at the state and national level.

Q/ *You are the prominent face of the NDA in the south. How has been the NDA's performance so far, and how can the alliance move forward?*

I am a worker in the NDA ecosystem. It is our responsibility to work with the parties within the NDA and strengthen them. I look forward to working wherever NDA believes that I can be of help-even at the grassroots.

Q/ *The chief minister of a neighbouring state opposes delimitation and mentions the need for larger families to ensure adequate parliamentary representation for the south. What would you say to that?*

My view is that the current ratios should be maintained. It is important to protect the interests of all states and, at the end of the day, strong states make a strong nation. The nation grows only when the states grow.



చైతన్యరథం

# సంక్రాంతి నుంచైనా జగన్ బుద్ధి మారాలి

- ఆయన అసూయతో రగిలిపోతున్నారు
- కూటమి పాలనతో ప్రజలు ఆనందం
- ప్రపంచం మొత్తం ఏపీవైపు చూస్తోంది
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- పెనుకొండలో సంక్రాంతి సంబరాలు
- ఎద్దుల బండ్ల పోటీల్లో పాల్గొన్న రైతులు
- ఆకట్టుకున్న గంగిరెద్దుల విన్యాసాలు



పెనుకొండ/శ్రీసత్యసాయి(చైతన్యరథం): సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకుంటున్నారని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, అమలవుతున్న సంక్షేమాన్ని చూసి జగన్‌రెడ్డి ఓర్వలేకపోతున్నారని, ఈ భోగి నుంచైనా ఆయన బుద్ధి మారాలని ఆకాంక్షించారు. బుధవారం పెనుకొండ గవర్నమెంట్ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆర్డీవో ఆనందరావు పాల్గొన్నారు.ఎద్దుల బండ్ల పోటీలు, ముగ్గుల పోటీలను, ఇతర క్రీడలను మంత్రి వీక్షించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో ఆమె మాట్లాడారు. కుటుంబసభ్యుల నడుమ సంక్రాంతి సంబరాలను ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. సీఎం చంద్రబాబు సంక్షే మ, అభివృద్ధి పాలనతో ప్రజల మరింత ఆనందంగా ఉన్నారు. ప్రపంచం మొత్తం ఏపీ వైపు చూస్తోంది. సమర్థవంతమైన నాయ కత్వంలో ఏపీకి భారీగా పెట్టుబడులు తరలొస్తున్నాయి. ప్రజలంతా ఆనందంగా ఉన్నా.. ఒకరు మాత్రమే అసూయతో రగిలిపోతున్నా రంటూ జగన్‌పై విమర్శలు గుప్పించారు. కొత్తదనాన్ని ఆహ్వానించ డమే భోగి ఉద్దేశమని, ఈ పండగ నుంచైనా జగన్ బుద్ధి మారా లని కోరుకుంటున్నట్లు తెలిపారు. అంతకుముందు మంత్రి సవిత సంక్రాంతి సంబరాల్లో పాల్గొనడానికి క్యాంపు కార్యాలయం నుంచి జూనియర్ కళాశాల వరకూ ఎద్దుల బండిలో భారీ ర్యాలీగా వచ్చారు.

**ఘనంగా సంక్రాంతి సంబరాలు**

పెనుకొండ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన సంక్రాంతి ఘనంగా జరిగాయి. వందలాది మంది మహిళలు ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. మహిళలు అందమైన రంగవల్లుల ను అలంకరించారు. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు అకట్టుకున్నాయి. ఎద్దుల బండ్ల పోటీలు, ఇతర క్రీడా పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహం పాల్గొన్నారు. మంత్రి సవిత క్రీడాకారులను ప్రోత్సహించారు. ముగ్గుల పోటీల్లో మొదటి బహు మతి గెలుచుకున్న శ్రీదేవికి రూ.10 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన పద్మావతికి రూ.5 వేలు, తృతీయ స్థానంలో నిలిచిన అన సూయకు రూ.5 వేలు అందజేశారు. ఇద్దరికి కన్సొలేషన్ బహుమ తులు అందజేశారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు సంక్రాంతి కానుకగా బహుమానాలు అందజేశారు. క్రీడలతో పాటు కోలాటం, చెక్కల భజన, గోరెవయ్యాల నాట్యం, పొట్టేళ్ల పందాలు, గాలిపటం ఎగరవేయడం, డోలు ప్రదర్శన వంటి సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

# ఐదురకాల వైద్యసేవల విస్తరించండి

***డిమాండ్, లభ్యత తేడాను పూరించండి - పీపీపీపై రాష్ట్రానికి కేంద్రం మరో లేఖ***




అమరావతి(చైతన్యరథం): వైద్య, ఆరోగ్య సేవలు ప్రజలకు మరింత విస్తృత స్థాయిలో అందించడానికి పీపీపీ విధానాన్ని అవలంబించాలని కేంద్ర ఆరోగ్య శాఖ రాష్ట్రానికి సూచించింది. ఈ మేరకు పీపీపీ మోడల్‌ను అనుసరించడంపై వివరణాత్మకమైన లేఖను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్‌కు కేంద్ర ఆరోగ్య శాఖ సంయుక్త కార్యదర్శి విజయ్ నెహ్రా ఈనెల 12న లేఖ రాశారు. లేఖతో పాటు వివిధ సేవలను గరిష్ఠ స్థాయిలో పీపీపీ ద్వారా అందించడానికి 27 పేజీలతో కూడిన మార్గదర్శకాలను వివరించారు. వైద్య విద్యను విస్తరించడానికి పీపీపీ అత్యంత అనుకూల సాధనమని కేంద్ర ఆరోగ్య మంత్రి జె.పి.నడ్డా రాష్ట్రానికి ఇటీవల రాసిన లేఖను ప్రస్తావించారు. దానికి అనుబంధంగా రెండవ లేఖను రాస్తున్నట్లు కేంద్ర అధికారి నెహ్రా తెలిపారు. కేంద్రం సూచనలు వైద్య సేవల డిమాండ్, లభ్యతల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని పూరించడానికి 5 అంశాలకు సంబంధించి పీపీపీ విధానాన్ని అమలు చేయడంపై కేంద్ర ఆరోగ్య శాఖ పలు అంశా లకు సంబంధించి సూచనలు చేసింది. న్యూక్లియర్ మెడిసిన్, సంచార వైద్యశాలలు(Mobile Medical Units-MMUs), దంత వైద్యశా లలు, రేడియాలజీ సేవలు, క్యాన్సర్ డే కేర్ సెంటర్లను విస్తరించడానికి పీపీపీ విధానాన్ని అవలంబించా లని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సూచించింది. ఎక్విప్, ఆపరేట్, మెయింటైన్ (Equip Operate Maintain-EOM), ఆపరేట్ అండ్ మెయింటైన్(O and M) మార్గాల ద్వారా పీపీపీ విధానంలో సేవల లభ్యతను పెంచాలని కేంద్రం సూచించింది. 5 నుంచి 10సంవత్సరాల వరకు ప్రైవేట్ భాగస్వామి ఆయా సేవలందించడా నికి అనుసరించాల్సిన చెల్లింపు విధానంపై కూడా కేంద్రం మార్గదర్శకాలను సూచించింది. క్యాన్సర్, కార్డియో వాస్కులర్, నరాల వ్యాధులకు ఉత్తమమైన సేవలు న్యూక్లియర్ మెడిసిన్ ద్వారా రోగులకు అందించవచ్చని, ఈ సేవల లభ్యత ప్రస్తుత అవసరాల మేరకు, ముఖ్యంగా మధ్య, చిన్నస్థాయి నగరాల్లో బాగా తక్కువగా ఉన్నాయని, పీపీపీ విధా నంలో ఈ సేవలు విస్తరించడానికి తగు చర్యలు చేపట్టాలని కేంద్రం సూచించింది. క్యాన్సర్ వ్యాధి అతి శీఘ్రంగా విస్తరిస్తు న్నందున సత్వరమే ఈ దిశగా చర్యలు చేపట్టాలని సూచించింది. పెట్-సి.టి, స్పెక్ట్ ఇమేజింగ్, రేడియో థెరపీ సేవలను గ్రామీణ, సెమీఅర్బన్ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సి న అవసర ముందని కేంద్రం స్పష్టం చేసింది. 60 శాతం నుంచి 90 శాతం వరకు వివిధ వయస్కులు దంత సమస్యలతో బాధపడు తున్నా అవసరాల మేరకు వైద్య సేవలు లభించడం లేదని కేంద్రం ఆందోళన వ్యక్తం చేసింది. సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో దంత వైద్య పరికరాలు, వైద్యుల లభ్యత తగు స్థాయిలో లేవని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పీపీపీ ద్వారా దంత వైద్యసేవలు పటిష్టం చేయాలని కోరింది. వ్యాధి నిర్ధారణలో ఎంతగానో ఉపకరించే ఎక్స్‌రే, సి.టి, ఎంఆర్ఐ యంత్రాల లభ్యతను విస్తృతం చేయాలని, అందుకు పీపీపీ విధానం ఉపయోగపడుతుందని కేంద్రం తెలిపింది. క్యాన్సర్ మహమ్మారిపై యుద్ధంలో భాగంగా ముందస్తు (స్క్రీనింగ్, వ్యాధి నిర్ధారణ కోసం క్యాన్సర్ డేకేర్ సెంటర్ల ఏర్పా టుకు కూడా పీపీపీ అనువైన విధానమని కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. 2027-28 లోగా దేశ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వాసుప త్రుల్లో డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నదే కేంద్రం లక్ష్యమని, ఈ దిశగా 2025-26 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్‌కు 14 సెంట ర్ల మంజూరు చేశామని కేంద్ర ఆరోగ్య శాఖ లేఖలో పేర్కొంది. ఈ లేఖ వివరాలను కార్యదర్శి సౌరభ్ గౌర్ వైద్యమంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకొచ్చారు.

# అంటువ్యాధుల గుర్తింపులో ప్రజా భాగస్వామ్యం

- ఐహెచ్ఐపీ వెబ్ లింక్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ
- క్షణాల్లో అంచెలంచెలుగా అధికారులకు సమాచారం
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ నిర్ణయం



అమరావతి (చైతన్యరథం): అంటు వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి, తక్షణ చర్యలు తెసుకోవడంలో ప్రజలను కూడా భాగస్వాములు చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ నిర్ణయించింది. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం 'డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ కింద రూపొందించిన ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్ ఫామ్ వెబ్ లింక్ ద్వారా ప్రజల నుంచి ఫిర్యాదులు, స్వీకరి స్తామని వైద్య ఆరోగ్య కుటుంబ శాఖ కమిషనర్ వీరపాండియన్ తెలిపారు. పరిసరాల అపరిశుభ్రత, మురుగునీటి డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం, తాగునీటి కలుషితమవడం వంటి కారణాలతో కొన్ని ప్రాంతాల్లో ప్రజలు మూకుమ్మడిగా వీరేచనాలు, వాంతులు వంటి అంటువ్యాధుల బారినపడుతున్నారు. ఈ తరహా ఘటనలు పలు సందర్భాల్లో క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా సకా లంలో పైస్థాయి అధికారులకు చేరడంలో జాప్యం జరుగుతోంది. దీనిని అధిగమించే చర్యల్లో బాగంగా ప్రభుత్వం వ్యాధుల నియం త్రణలో ప్రజలను కూడా భాగస్వాములుగా చేయాలని నిర్ణయించి నట్లు వీరపాండియన్ వెల్లడించారు. వెబ్ లింక్ (https://ihip.mohfw.gov.in/cbs/#/campaign_idR202511) ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రజలు తమ ప్రాంతాల్లో ప్రబలుతున్న వ్యాధులు, వ్యాధుల ఉద్ధృతి గురించిన వివరాల నమోదుకు అవకాశాన్ని కల్పించారు. స్క్రీన్‌పై కనిపించే ఎంట్రీ ఫీల్డ్స్‌లో అవసరమైన సమాచారం నింపడంతో పాటు, సంబంధిత ఫోటోలను అప్లోడ్ చేసే సౌకర్యా న్ని కూడా ఇందులో కల్పించారు. ప్రజలు నమోదు చేసిన సమా చారం క్షణాల్లోనే ఏఎన్ఎం, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి, జిల్లా అధికారులు, రాష్ట్ర స్థాయి అధికారులకు చేరుతుందని కమిషనర్ వివరించారు. ఈ అలర్ట్‌ల ఆధారంగా క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు అప్రమత్తమై వెంటనే అవసరమైన చర్యలు చేపడతారని పేర్కొన్నారు. ఈ కొత్త అవకాశం ద్వారా ప్రజలు అంటువ్యాధుల నివారణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## గొల్లపూడిలో వైభవంగా సంక్రాంతి సంబరాలు

- భోగి వేడుకల్లో మంత్రి కొలుసు పార్థసారథి
- తెలుగు ప్రజలకు పండుగ శుభాకాంక్షలు



విజయవాడ (చైతన్యరథం): గత ప్రభుత్వంలో జారీ చేసిన పట్టాదారు పాసుపుస్తకాలతో రైతులు ఎదుర్కొన్న క్షోభను త్యజించి వాటిని సంక్రాంతి భోగి మంటల్లో వేసి కొత్త ఆశలకు నాంది పలుకుతున్నారని సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. తెలుగువారి అతిపెద్ద పండుగ సంక్రాంతి వేడుకలు ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజక వర్గంలోని గొల్లపూడి వన్ సెంటర్ వద్ద అత్యంత అంగ రంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. బుధవారం తెల్లవారు జామున నిర్వహించిన భోగి వేడుకల్లో మంత్రి కొలుసు పార్థసారథి, మైల వరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్‌లు ముఖ్యతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుల జీవితాల్లో అనిశ్చితి, అవమానాలకు కారణమైన పాత పట్టాదారు పాసు పుస్తకాలను త్యజించి, ప్రభుత్వం రాజముద్రతో జారీ చేస్తున్న నూతన పట్టాదారు పాసుపుస్తకాలను స్వీకరించడం రైతులు ఆనందంతో ఉన్నారన్నారు. భోగి మంటలు అంటేనే చెడును విడిచి మంచిని ఆహ్వానించే సంప్రదాయానికి ప్రతీక అని అన్నారు. రైతుల శ్రేయస్సే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యంగా ముందుకు వెళ్లుతుందన్నారు. గత ప్రభుత్వంలో రైతులు చాలా మంది రైతులు పట్టాదారు పుస్తకాల విషయంలో క్షోభ పడ్డారు.. నేడు పాత పట్టాదార్ పాస్ పుస్తకాలను బోగి మంటల్లో వేసి పండుగ జరుపుకుంటున్నారని తెలిపారు. తెలుగు ప్రజల జీవితా ల్లోని కష్టాలు భోగి మంటల్లో దగ్ధమై, ప్రతి ఇంటా సుఖసంతో షాలు, శాంతి సమృద్ధి వెల్లివెరియాలని ఆకాంక్షించారు. ముందుగా గొల్లపూడి వన్‌టౌన్ సెంటర్‌లో సంప్రదాయబద్ధంగా భోగి మంటలను వెలిగించారు.



# ఇందిరా ధనరాజ్ గిర్ ఆత్మకు శాంతి చేకూరాలి

**- ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నివాళి**



ప్రఖ్యాత కవి గుంటూరు శేషేంద్ర శర్మ సతీమణి, ప్రముఖ కవయిత్రి ఇందిరా ధనరాజ్ గిర్ మృతికి ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. ఆమె తుది శ్వాస విడిచారని తెలిసి చింతిస్తున్నాను. హిందీ, ఉర్దూ, ఆంగ్ల భాషల్లో పాండిత్యం సంపాదించిన ఇందిరా చేసిన సాహితీ సేవ విలువైనది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హిందీ అకాడెమీకి మొదటి అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వర్తించారు. మన దేశం నుంచి నోబెల్‌కు నామినేట్ అయిన తొలి కవయిత్రిగా గుర్తింపు పొందారు. గుంటూరు శేషేంద్ర శర్మ సతీ మణిగా ఆయన సాహితీ యాత్రలో ఇందిరా పాత్ర చిరస్మరణీయమైనది. శేషేంద్ర రాసిన వేలాది ఉత్తరాలతో ప్రత్యేక గ్యాలరీ నిర్వహించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

# 16న శ్రీవారి పార్వేట ఉత్సవం



తిరుమల(చైతన్యరథం): తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి పార్వేట ఉత్సవం మకర సంక్రాంతి పర్వదినం మరుసటిరోజున కనుమ పండుగనాడైన జనవరి 16న అత్యంత ఘనంగా జరగనుంది. అదేరోజున గోదాపరిణయోత్సవం విశేషంగా నిర్వహిస్తారు. గోదా పరిణయోత్సవం సందర్భంగా ఉదయం 5.30 నుంచి 6.30 గంటలకు ఆండాళ్ అమ్మవారి మాలలను శ్రీశ్రీశ్రీ పెద్ద జీయ్యర్‌స్వామి మఠం నుండి ఆలయ నాలుగు మాడ వీధులలో ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి తీసుకు వెళ్లి స్వామివారికి సమర్పిస్తారు. అనంతరం మధ్యాహ్నం 1 గంటకు శ్రీ మలయప్ప స్వామి వారు, శ్రీ కృష్ణస్వామివారు పార్వేట మండపానికి వేంచేపు చేస్తారు. అక్కడ ఆస్థానం, పారువేట కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం స్వామివారు ఆలయానికి చేరుకుంటారు.

ఆర్జితసేవలు రద్దు : ఈ ఉత్సవాల కారణంగా జనవరి 16న శ్రీవారి ఆలయంలో నిర్వహించే కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం మరియు సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

# మూడు ప్రాణాలు కాపాడిన అత్యవసర వైద్యసేవలు




అమరావతి(చైతన్యరథం): గుంటూరు జిల్లా, సత్యసాయి జిల్లా పుట్టపర్తి, శ్రీకాకుళం పట్టణాల్లో జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో 108 అత్యవసర వైద్యసేవల సిబ్బంది సమయానికి స్పందించి గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించి ప్రాణాలను రక్షించా రు. గుంటూరు జిల్లా సత్తెనపల్లి వద్ద కారు-బైక్ ఢీకొనడంతో సురేష్, రాజేష్ తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అం దగానే 108 అంబులెన్స్ సంఘటన స్థలానికి చేరుకుని ప్రాథమిక చికిత్స అందించి సమీప ఆసుపత్రికి తరలించారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన శివశంకర్‌రెడ్డికి 108 బృందం తక్షణ సహాయం అందించి ఆసుపత్రికి తరలించింది. శ్రీకాకుళం టౌన్‌లో ఆటో, కారు ఢీకొ నడంతో ఇద్దరు ప్రయాణికులు గాయపడ్డారు. 108 సిబ్బంది ప్రాథమిక వైద్యసేవలు అందించి ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనల్లో 108 అంబులెన్స్ సేవల వేగవంతంగా స్పందించడంతో ప్రమాదా ల్లో చిక్కుకున్న వారి ప్రాణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషించింది.

# ఈ సంక్రాంతి సర్వైశ్వర్యం, సమృద్ధి ప్రసాదించాలి

**- రాష్ట్ర ప్రజలకు పవన్‌కళ్యాణ్ పండుగ శుభాకాంక్షలు**

అమరావతి(చైత్యరథం): రాష్ట్ర ప్రజలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి సౌభాగ్యాన్ని అందించాలని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పవన్ ఆకాంక్షించారు. సంక్రాంతి అనగానే మన మదిలో మెదిలేది.. భోగి మంటలు, గంగిరెద్దులు, రంగవల్లులు, హరిదాసు కీర్తనలు, సంప్రదాయ పందేలు, కొత్త దుస్తులు, పిండి వంటలు అని అన్నా రు. రెండు తెలుగు రాష్ట్రాలలో పల్లెలు పండుగ శోభతో కళకళ లాడుతున్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం రాకతో ఆంధ్రప్రదేశ్ అంతటా ప్రశాంతత వెల్లివిరుస్తోందన్న సంగతిని వేరే ప్రస్తా వించవలసిన అవసరం లేనేలేదని డిప్యూటీ సీఎం చెప్పుకొచ్చారు. శాంతి, సామరస్యం ఉన్నచోట రోజూ పండుగే అని ఉప ముఖ్య మంత్రి అన్నారు. ఇటువంటి తరుణంలో జరుగుతున్న ఈ సంక్రాం తి పండుగ నాడు ప్రతి ఇల్లూ సౌభాగ్యంతో విలసిల్లాలని పవన్ కోరారు. ‘మహా సూర్యుడు మకరరాశిలో ప్రవేశించి ఉత్తరాయణ పుణ్యాన్ని ప్రసాదించే ఈ సంక్రాంతి తెలుగు వారందరికీ సర్వైశ్వ ర్యం, సమృద్ధి, శుభ మంగళాలను ప్రసాదించాలని ఆ సర్వేశ్వరుడిని వేడుకుంటున్నాన్నట్టు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.



# పెన్నా ఒడ్డున గొబ్బెమ్మల పండుగకు ఏర్పాట్లు

**- పరిశీలించిన మంత్రి పొంగూరు నారాయణ**

**- మౌలిక వసతులను కల్పించాలని ఆదేశం**



నెల్లూరు(చైతన్యరథం): నెల్లూరు జిల్లాలో పవిత్రమైన పెన్నానది తీరంలో ప్రతి ఏటా సంప్రదాయబద్ధంగా నిర్వహించే గొబ్బెమ్మల పండుగ ఏర్పాట్లను పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ బుధవారం అధికారులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, పండుగ ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్టమైన భద్రత, వసతి ఏర్పాట్లు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతు గొబ్బెమ్మల పండుగకు సుమారు 15వేల మందికి పైగా భక్తులు తరలివస్తారని అంచనా వేస్తున్నామని తెలిపారు. అందుకు తగ్గట్టుగానే అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించా రు. కార్పొరేషన్, పోలీస్, ఫైర్, రెవెన్యూ, ఎలక్ట్రిసిటీ, టూరిజం, దేవాదాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. భక్తుల భద్రత విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని మంత్రి స్పష్టం చేశారు. నీటి అంచున పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గొబ్బెమ్మల పండుగ నిర్వహించే ఏటి ప్రాంతంలో స్వయంగా మనిషిని దింపి నీటి లోతును పరిశీలించి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రద్దీకి అనుగుణంగా తాగు నీరు, పారిశుధ్యం, విద్యుత్ వంటి అన్ని మౌలిక వసతులను కల్పించాలని, భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెన్నా నది వడ్డున ప్రతీ ఏటా గొబ్బెమ్మ పండుగ నిర్వహించడం మన ఆనవాయితీ..ఈ పండుగకు 15 వేల మందికి పైగా భక్తులు తరలి వస్తారని అంచనా. అందుకు తగ్గట్టు ఏర్పాట్లు, జాగ్రత్తలు, భద్రతపై అధికారులతో సమీక్ష నిర్వహించాం. ఏటిలో నీటిపాయ ఉన్నందున ఈసారి ఒక పక్కే గొబ్బెమ్మల పండుగకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులకు ఇబ్బంది లేకుం డా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిష నర్ నందన్‌తో పాటు నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, ఆర్డీవో అనూష, డీఎస్పీ శ్రీనివాసులు రెడ్డి, 52వ డివిజన్ కార్పోరేటర్ అస్మా మైనుద్దీన్ పాల్గొన్నారు.

# మచిలీపట్నం బైపాస్ సర్కిల్‌లో ఎన్టీఆర్ విగ్రహం

**- ఆవిష్కరించిన మంత్రి కొల్లు రవీంద్ర**



మచిలీపట్నం (చైతన్యరథం): హౌసింగ్ బోర్డు బైపాస్ సర్కిల్లో బుధవారం తెలుగు ప్రజల ఆరాధ్య దైవం ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ అంగరంగ వైభవంగా జరిగింది. మచిలీపట్నం హౌసింగ్ బోర్డు బైపాస్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన విగ్రహాన్ని రాష్ట్ర ఎక్సైజ్, గను లు, భూగర్భ వనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆవిష్కరించా రు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు చిగురుపాటి శ్రీరామ్, డీసీఎంఎస్ చైర్మన్, జనసేన పార్టీ మచిలీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రామకృష్ణ, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి గురుమూర్తి కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎన్టీ రామారావు వీరాభిమానులను మంత్రి కొల్లు రవీంద్ర ఘనంగా సన్మానించారు. అనంతరం మంత్రి రవీంద్ర మీడియాతో మాట్లాడుతూ కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో దివంగత ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి, దివంగత ముఖ్యమంత్రి తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు విగ్రహాలను ఒకే చోట ఏర్పాటు చేసుకోవడం హర్షణీయమన్నారు. గత నెలలో ఇదే ప్రాంతంలో వాజ్‌పేయి విగ్రహాన్ని మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఆవిష్కరించుకున్నామని తెలిపారు. ఎన్టీ రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం శుభపరిణామంగా పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధికి అగ్ర ప్రాధాన్యం ఇస్తూ ప్రజా పాలన కొనసాగిస్తుందన్నారు. ఇరువురు ఆదర్శ రాజకీయ నేతల విగ్రహాలను మచిలీపట్నంలో ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తెలుగు వారికి కీర్తిని ప్రపంచంలో నలు దిశలా వ్యాపించే విధంగా కృషిచేసిన ఎన్టీఆర్ తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయులుగా మిగిలిపోతారు. ఈ ఇరువురి విగ్రహాలు కృష్ణాజిల్లా కేంద్రమైన మచిలీపట్నానికే కాక యావత్తు జిల్లాకే గర్వకారణమని మంత్రి రవీంద్ర పేర్కొన్నారు.

# అన్న క్యాంటీన్ల నిర్వహణకు రూ.3 లక్షలు

**- అందజేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**

రాయచోటి(చైతన్యరథం): మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తమ క్యాంపు కార్యాలయంలో అన్న క్యాంటీన్ల నిర్వాహకులకు మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ టెస్ట్ ద్వారా రూ.3 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరికం లేని సమాజాన్ని స్థాపించేందుకు ముఖ్యమం త్రి చంద్రబాబు విశేష కృషి చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదలకు మూడు పూటలా కడుపు నింపడం జరుగుతుందన్నారు. మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా రాయచోటి పట్టణంలో అన్న క్యాంటీన్ల ద్వారా పేదలకు ఉచితంగా మూడు పూటలా భోజనం పెట్టడం జరుగు తుందని తెలిపారు.













## పల్లెకు పండుగ శోభ

### ఉత్సాహంగా భోగి మంటలు
### బంధుమిత్రులతో సందడే సందడి

సంక్రాంతి పండగ వేళ పల్లెలు కళకళలాడుతున్నాయి. రంగు రంగుల ముగ్గులతో ఇంటి లోగిళ్లు కొత్త శోభను సంతరించుకు న్నాయి. బంధుమిత్రులు, ఇతర రాష్ట్రాల్లో స్థిరపడిన వారు సొంతూ ళ్లకు చేరడంతో సందడిగా మారింది. భోగి మంటలు వేసి వేడు కలను ఉత్సాహంగా జరుపుకున్నారు.













# సాగునీటి ప్రాజెక్టులు, పోర్టు, ఎయిర్‌పోర్టుతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారుతున్నాయి

- •నియోజకవర్గాన్ని రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిచేస్తాను
- •తెలుగు జాతికి అతి పెద్ద పండగ సంక్రాంతి
- •కోటబొమ్మాళిలో సంక్రాంతి సంబరాలు... పాల్గొన్న మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు





కోటబొమ్మాళి (చైతన్యరథం): “సంక్రాంతి పండగ అంటే ప్రతి ఒక్కరూ సొంత గ్రామానికి రావడానికి ప్రయత్నం చేస్తారు. మన సంస్కృతిలో సంక్రాంతి పండుగ ఎంతో కీలకం. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొత్త ఒరవడికి శ్రీకారం దిద్దారు. ఆయన పుట్టినటువంటి సొంత గ్రామానికి వెళ్లి రెండు మూడు రోజుల పాటూ అక్కడే ఉండి సంక్రాంతి సంబరాలలో పాల్గొన్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కోటబొమ్మాళిలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తెలుగు జాతికి అతిపెద్ద పండగ సంక్రాంతి అని, ఈ పండుగ మన సంస్కృతి– సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి అంటే సంస్కృతికి నిలయం. సంప్రదాయానికి పుట్టినిల్లు. అటువంటి సంస్కృతి సంప్రదాయం రానురానూ అంతరించి పోతున్నాయని అన్నారు.

**సాంస్కృతిక వైభవం కొనసాగిద్దాం...**

“గతంలో మనం సంక్రాంతిని చూశాం. సంక్రాంతి అంటే ధనుర్మాస ఆరంభ వేళ నుంచి నెలగంట పెట్టినప్పటి నుంచి గ్రామాలలో సందడి నెలకొని ఉంటుంది. గ్రామాలకు ఒక పండగ వాతావరణం వస్తుంది. ఇప్పుడు అందరం బిజీ అయిపోయాం. దాంతో సంప్రదాయాలకు కనుమరుగయిపోతున్నాయి. మళ్లీ మనందరి బాధ్యత పూర్వం రోజులకు రావాలి. మళ్లీ పూర్వంలానే గ్రామీణ వాతావరణం తీసుకుని రావాలి. గ్రామాలలో ఉన్నవాళ్లంతా ఐకమత్యంగా ఇటువంటి సంబరాలు చేసుకున్నప్పుడే సంస్కృతి పునరుజ్జీవం సాధ్యం. ఇవాళ చాలా సంతోషంగా ఉంది. మీ అందరి అభిమానం అందుకోవడం ఆనందంగా ఉంది. ఈ ఏడాది రైతు వృద్ధి చెందాలి.. కార్మికులు సంతోషంగా ఉండాలి అనే సంకల్పంతో పనిచేస్తున్నాం.”

**సీఎంఆర్ఎఫ్ ద్వారా విస్తృత సాయం**

“ఇవాళ కూటమి ప్రభుత్వం నేతృత్వాన భూ సమస్యలు లేకుండా చేయాలని సీఎం కంకణం కట్టుకున్నారు. దీనిని మీ చేతికి మీ భూమి కార్యక్రమాన్ని రైతులంతా ఉపయోగించు కోవాలి. మన నియోజకవర్గంలో ఆర్థికంగా వెనుకబడి వైద్యం అందక అవస్థ పడుతున్నవారికి సీఎంఆర్ఎఫ్ తరఫున సాయం అందిస్తున్నాం. చరిత్రలో ఎన్నడూ లేనంతగా 265 మందికి 3 కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద డబ్బులు ఇచ్చాం, కార్యకర్తలారా ! మీరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి. ఇందుకోసం మా ఆఫీసులో ప్రత్యేకంగా పనిచేస్తుంది. సంతబొమ్మాళి మండలం, లక్కివలస మత్స్యకార గ్రామం ఇవాళ సీఎంఆర్ఎఫ్ కు ఏ దరఖాస్తు పెట్టినా ఆమోదం పొందుతోంది. ఇది ఒక మంచి పరిణామం. నా వరకూ వీలున్నంత ఎక్కువ మంది బాధితులకు సాయం అందించడమే ధ్యేయం.”

**ఉత్తరాంధ్రకే మణిహారం భోగాపురం ఎయిర్ పోర్ట్**

“విశాఖపట్టణానికి చిరకాలమైనటువంటి కోరిక రైల్వే జోను. గత ప్రభుత్వంలో మంజూరు చేసినా దానికి స్థలం ఇవ్వకపోవడం వల్ల జోన్ ఏర్పాటు ప్రక్రియ ఐదేళ్లపాటూ ఆగిపోయింది. కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే జోన్ సమస్యను పరిష్కరించాం. 2025లో రైల్వే జోన్‌కు శ్రీకారం చుట్టడమే కాదు ప్రారంభానికి సిద్ధంచేశాం. ఈ రోజు ఉత్తరాంధ్ర నుంచి చాలా మంది వలసలు వెళ్తున్నారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయాలని గూగుల్ సంస్థను ఇక్కడికి తీసుకుని వచ్చారు. విశాఖలోల యాభై వేల కోట్ల రూపాయలతో గూగుల్ పెట్టుబడి. దీని వల్ల రెండు లక్షల ఉద్యోగాలు వస్తాయి. అలానే టీసీఎస్, కాగ్నిజెంట్ లాంటి విఖ్యాత సంస్థలను తీసుకుని వచ్చాం. మన ప్రాంతంలోనే మనం ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు 2025 సంవత్సరం ఉపయోగపడింది. అలానే ఉత్తరాంధ్ర కు మణిహారంగా భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణం.

**కూటమి ప్రభుత్వంలో ఉత్తరాంధ్రుల కలల సాకారం...**

“ఇప్పటికే సంబంధిత పనులు పూర్తయాయి. ట్రయిల్ రన్ సక్సెస్ అయింది. 2017లో చంద్రబాబు నాయకత్వంలో 2500 కోట్ల రూపాయలతో 2500 ఎకరాల్లో భూసేకరణ చేసి భూమి పూజ చేశాం. తరువాత 2019లో గవర్నమెంట్ మారిపోయింది. దాంతో పనులు నిలిచిపోయాయి. మళ్లీ అధికారంలోకి వచ్చాక 2025లో చంద్రబాబు నాయుడు మార్గ నిర్దేశకత్వంలో యువ నాయకుడు రామ్మోహన్ నాయుడు చొరవ తీసుకుని ఎనిమిది మాసాల ముందే భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణం పూర్తి చేయించారు. మొన్ననే భోగాపురం ఎయిర్ పోర్టులో మొదటి విమానం ల్యాండ్ అయింది.”

**మూలపేట పోర్టు అందరికీ వరం**

“భావనపాడు పోర్టు..దీని పేరు మార్చారు. మూలపేటపోర్టుగా తీసుకుని వచ్చారు. 2025లో ప్రజల సహకారంతో 90 శాతం సీ పోర్టు పూర్తి చేయించాం. రేపటి వేళ ఏప్రిల్‌లో మొదటి షిప్పు మూలపేటకు తీసుకుని వచ్చేందుకు కృషి. మూలపేట సీ పోర్టు నుంచి భోగాపురం ఎయిర్ పోర్టుకు ఆరు లైన్ల రహదారికి సంబంధించి డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు కూడా పూర్తైంది. అలానే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను అడ్డుకుని 15 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టి మళ్లీ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకోగలిగాం.”

**త్వరలో మరో అన్నా క్యాంటీన్ ప్రారంభం**

“2025 ఓ చారిత్రక సంవత్సరం. ఎన్నో మంచి పనులు చేశాం. ఈ ఏడాది వ్యాపారం బాగుందని సంబంధిత వర్గాలు నాతో చెప్పాయి. రైతులు బాగుండడంతో ఇదంతా సాధ్యం అయింది. అలానే రాజకీయంగా సహకరించని గ్రామాలకు సైతం అభివృద్ధి పనులు చేస్తున్నాం. 2025లో రెండు అన్నా క్యాంటీన్లకు శ్రీకారం చేశాం. కోటబొమ్మాళిలో ఇప్పటికే ఒకటి ప్రారంభం అయింది. మరొకటి మరో వారంలో టెక్కలిలో ప్రారంభం కానుంది. దీంతో టెక్కలి నియోజకవర్గానికి సంబంధించి నాలుగు మండలాల ప్రజలకూ ఉపయోగం. మొన్నటి వరకూ నందిగాం మండలం పలాస రెవెన్యూ డివిజన్లో ఉండేది. ”

**టెంపుల్ టూరిజానికి ప్రత్యేక ప్రాధాన్యం**

ముఖ్య మంత్రి సహాకారం .. చొరవతో టెక్కలి నియోజకవర్గ పరిధిలో తీసుకుని వచ్చాను. 2025 ఎన్నికల హామీని నెరవేర్చాను. కోటబొమ్మాళి డిగ్రీ కళాశాలకు అనుమతులు పునరుద్ధరించేందుకు కృషి చేసి సాధించాను. నాటి కుట్రలను ఛేదించాను. రేపటి ఉద్యోగ అవకాశాలకు అనుగుణంగా కోర్సులు పెట్టాలని ఆదేశించాను. అలానే టెంపుల్ టూరిజానికి ప్రాధాన్యం ఇచ్చి రావివలస ఎండల మల్లికార్జునుడి ఆలయానికీ, కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి ఆలయానికి ఎనిమిది కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించాను. డిజైన్ కూడా పూర్తైంది. అతి త్వరలోనే ఆధునికీకరణ పనులు చేపట్టనున్నాం. 2026 చాలా కీలకం. రైతు భూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం. గత ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించింది. కానీ ఇవాళ సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం ఇస్తూ పనిచేస్తున్నాం. ఈ ఏడాది జనవరి నుంచి డిసెంబర్ వరకూ ఈ రాష్ట్రంలో ఉన్న భూ సమస్యలు పరిష్కరించాలని శపథం పూనారు. ”

**తప్పుల్లేకుండా పాసు పుస్తకాలు జారీ**

“ప్రతి నెలా తొమ్మిదో తారీఖున భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించి సంబంధిత సమస్యలు తీర్చాలని ప్రణాళిక సిద్ధం చేశారు. కొత్త పాసుపుస్తకాల పంపిణీ చేస్తున్నాం. అలానే వ్యక్తుల ఫొటోలతో కాకుండా రాజముద్రతో పాసుపుస్తకాలు పంపిణీ చేయనున్నాం. పాసు పుస్తకాలలో తప్పులు దిద్దే క్రమంలో భాగంగా బ్లాక్ చైన్ సిస్టమ్ ను తీసుకుని వస్తున్నాం. తద్వారా మీ ఫోన్ లోనే ఎక్కడ తప్పు జరిగిందో తెలుసుకునేందుకు వీలుగా ఓ చారిత్రక కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు శ్రీకారం దిద్దారు. రైతులు వీటిని ఉపయోగించుకుంటే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభ్యం అవుతుంది. ”

**భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ**

“ఎందుకంటే భూమి అన్నది సెంటిమెంట్. దీనిని కేంద్రంగా చేసుకునే వివాదాలు నెలకొంటున్నాయి. గ్రామాలలో అశాంతి నెలకొంటోంది. వీటికి చెక్ పెట్టేందుకు సీఎంతో సహా అందరి మంత్రులూ దృష్టి సారిస్తున్నారు. వీటన్నింటినీ మీరు వినియోగించుకోవాలని కోరుతున్నాను. కూటమి ప్రభుత్వంలో రైతులే కాదు అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం. దీనిని మీరు గుర్తించాలి” మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనకాపల్లిలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



అనకాపల్లి (చైతన్యరథం): సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నియోజకవర్గంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ సీనియర్ నాయకులు బుద్ద నాగజగదీశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం భోగి మంటలు వేశారు. అనంతరం పట్టణంలోని తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి నివాళులర్పించారు. సంక్రాంతి పండుగ అందరిలో సంతోషాలు నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాండ్రేగుల సత్యనారాయణ కాండ్రేగుల జనార్ధన్ కాండ్రేగుల రామచంద్ర అప్పలనాయుడు మరియు తీడ గ్రామం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేడిశెట్టి సన్నాసి నాయుడు వైస్ ఎంపీపీ సిరికి సన్యాసినాయుడు కస్టర్ ఇన్‌ఛార్జ్ చూచు దుర్గాప్రసాద్ పంచ గ్రామాల కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది



సంతకవిటి (చైతన్యరథం): గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాజాం ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్ అన్నారు. బుధవారం విజయనగరం జిల్లా సంతకవిటి మండలం చిన్నయ్యపేట, కేఎస్ పేట గ్రామాలకు రూ.1.05 కోట్ల నిధులతో నిర్మించిన బీటీ రహదారి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పల్లెల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. సంతకవిటి, రేగిడి, రాజాం, వంగర మండలాలకు చెందిన టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు స్వగ్రామంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సంబరాల్లో పాల్గొనేందుకు గ్రామానికి విచ్చేసిన చీఫ్ విప్ జీవీకి గ్రామ పెద్దలు, బంధుమిత్రులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. భోగి భాగ్యాల భోగి పండుగ రోజు గ్రామంలోని భావన్నారాయణ స్వామి దేవాలయం, శివాలయంలో జరిగిన ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. భోగి పండుగ ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు, భోగభాగ్యాలు నింపాలని కోరుకుంటూ భగవంతున్ని ప్రార్థించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

## గుంటూరు ఎన్టీఆర్ స్టేడియంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

◆భోగి మంట వెలిగించి వేడుకలు ప్రారంభించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): నగరంలోని ఎన్టీఆర్ స్టేడియం, జ్యోతిర్మయి అపార్ట్మెంట్ ప్రాంగణంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు గళ్ళా మాధవి పాల్గొని భోగి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి, మేయర్ కోవెలమూడి రవీంద్రలు భోగి మంటను వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ఎన్టీఆర్ స్టేడియం మొత్తం సంక్రాంతి సంబరాలతో పండుగ శోభను సంతరించుకుందని, భోగి మంటలు, భోగి పళ్ళు, చిన్నారుల సందడి, పల్లెటూరి సాంప్రదాయ పూలు, పూరిళ్లు, రంగుల హరివిల్లులు, రంగుల ముగ్గులతో ఈ ప్రాంతం అంతా పండుగ వాతావరణంతో నిండిపోయిందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ క్యాడర్ అంతా కలిసికట్టుగా వచ్చి ఈ సంక్రాంతి సంబరాలను నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సంక్రాంతి అనేది కేవలం పిండి వంటలు, పండుగ మాత్రమే కాదని, మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల ప్రతిబింబమని, హరిదాసులు, గంగిరెద్దులు, కోడి పందాలు, భోగి పళ్ళు, రంగుల ముగ్గులు వంటి ప్రతి సంప్రదాయానికి ప్రతీక అని, ఇవన్నీ మన భారతీయ సంస్కృతికి, ముఖ్యంగా ఆంధ్రుల సంస్కృతికి అద్దం పడుతున్నాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఇల్లు సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో తులతూగాలని కోరుకుంటూ, ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భోగ భాగ్యాలనిచ్చే పండుగ భోగి



బాపట్ల (చైతన్యరథం): శ్రీ సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత శ్రీ క్షీర భావన్నారాయణ స్వామి వారి దేవాలయం దగ్గర భోగి పండుగ సందర్భంగా భోగి మంట వెలిగించి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో తులతూగుతూ ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు ప్రజలందరికీ భోగి పండుగ శు భాకాంక్షలు తెలిపారు. సంక్రాంతికి ముందు రోజు జరుపుకునే వేడుక భోగి. ఈ భోగి భోగభాగ్యాలతో పాటు మీ జీవితంలో కొత్త వెలుగులు నింపాలని కోరుకుంటున్నాను. శీతాకాలపు చల్లటి గాలులను చీల్చుతూ వెలిగించే భోగి మంటలు మీ జీవితంలో సరికొత్త కాంతులు తీసుకురావాలి. భోగిమంటల్లో వివిధంగా పాతదనం కాలిపోయిందో.. మీ జీవితంలో కూడా ఆటంకాలన్నీ తొలగిపోయి సకల శుభాలు జరగాలి. మీరు తలపెట్టిన ప్రతి పనిలో విజయం సాధించాలని కోరుకుంటూ.. అందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రామాల ముఖచిత్రం మార్చుతున్న పల్లెపండుగ 2.0

◆పల్లెలలో రహదారుల అభివృద్ధికి కూటమి ప్రాధాన్యం : ఎంపీ కేశినేని శివనాథ్



తిరువూరు (చైతన్యరథం): గంపలగూడెం మండలం పల్లెపండుగ 2.0తో గ్రామీణ ప్రాంతాల్లో రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. తిరువూరు నియోజకవర్గం, గంపలగూడెం మండలం గంపలగూడెం పంచాయతీలో రామ్మోహన్ థియేటర్ ఎదురుగా వున్న ఎస్సీ, బీసీ కాలనీలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.41 లక్షల అంచనా విలువతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రోడ్ల పనులకు బుధవారం ఎంపీ కేశినేని శివనాథ్ శంకుస్థాపన చేశారు. గంపలగూడెంలో రోడ్ల శంకుస్థాపనకు విచ్చేసిన ఎంపీ కేశినేని శివనాథ్‌కు ఎన్టీఆర్ జిల్లా తెలుగు రైతు సంఘం అధ్యక్షుడు చెరుకూరి రాజేశ్వరరావు, గంపలగూడెం మండలం తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు మానికొండ రామకృష్ణ (ఎమ్.ఆర్.కె) స్థానిక ఎన్డీయే కూటమి నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గ్రామాల ముఖచిత్రాన్ని సంపూర్ణంగా మార్చివేసే లక్ష్యంతో పల్లె పండగ 2.0 కార్యక్రమాన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆశీస్సులతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో డబుల్ ఇంజిన్ సర్కారు రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, మరోవైపు పేదల సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ప్రజలకు విశేష సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏయంసీ చైర్ పర్సన్ రేగళ్ళ లక్ష్మి అనిత వీరారెడ్డి, సర్పంచ్ కోట పుల్లమ్మ, స్థానిక ఎన్డీయే కూటమి నాయకులు కాజా రవికుమార్, సత్యంబాబు, కాపూరిబాబు, గువ్వల వెంకటేశ్వరరెడ్డి, యసారపు ముత్యాలరావు, కోట వెంకటేశ్వరరావు, వేముల బాలయ్య, నల్లగట్ల రాఘవమ్మ, ఎంపీడీవో సరస్వతీలతో పాటు కూటమి నేతలు, పంచాయతీరాజ్ డిఈ, ఎఈలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నేతలు దహనం చేయాల్సింది జీవోలు కాదు...

### తమలోని విద్వేష లక్షణాలు.. వినాశనకర ఆలోచనల్ని : ప్రత్తిపాటి



చిలకలూరిపేట (చైతన్యరథం): “జగన్ మెప్పుకోసం వెంపర్లాడే క్రమంలో వైసీపీనేతలు రోజురోజుకీ విచక్షణ జ్ఞానం కోల్పోతున్నారు. ప్రజామోదం పొందిన పాలకుల నిర్ణయాల్ని వ్యతిరేకిస్తూ ప్రజల్లో పలుచన అవుతున్నారు. పీపీపీ విధానంపై కోటిసంతకాల సేకరణ పేరిట ప్రజల్లో అభాసుపాలైనా వారిలో మార్పురాలేదు. భోగి మంటల్లో వైసీపీనేతలు దహనం చేసింది పీపీపీ జీవోలుకాదు.. ఏళ్లనుంచి వారిలో గూడుకట్టుకు పోయిన అసత్యాలు.. అబద్ధాలను. వైసీపీ నేతలు దహనం చేయాల్సింది పీపీపీ జీవోలు కాదు... తమలోని విద్వేష లక్షణాల్ని.. వినాశకర ఆలోచనల్ని. ప్రజలు మెచ్చే పాలకుల నిర్ణయాలపై అసంతృప్తి.. తిరుగుబాటు, వైసీపీ సిద్ధాంతమా లేక జగన్ స్వార్థ రాజకీయమో ఆ పార్టీనేతలే చెప్పాలి. పీపీపీ మోడల్ సాధ్యాసాధ్యాలు, తద్వారా కలిగే ప్రయోజనాలపై కేంద్రం నియమించిన కమిటీ సభ్యులుగా ఢిల్లీలో విధానాన్ని సమర్థించడం.. రాష్ట్రంలో వ్యతిరేకించడం వైసీపీ రెండు నాల్కల ధోరణి కాదా? మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ రాద్ధాంతం.... ముమ్మాటికీ వైసీపీ విషప్రచారమే.

**జీవోలు కాల్చినంత మాత్రాన.. నాణ్యమైన వైద్యసేవల కార్యాచరణ నిలిచిపోదు.**

పీపీపీ జీవో ప్రతుల్ని కాల్చినంత మాత్రాన పేదలకు నాణ్యమైన వైద్యసేవల కార్యాచరణ నిర్ణయం నిలిచిపోదు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్య నమూనాతో కూడిన అభివృద్ధిని వ్యతిరేకించడమంటే... పేదల ఆరోగ్యంతో చెలగాటమాడటం.. రాష్ట్ర వైద్యరంగ ప్రగతికి తూట్లు పొడవడమే అవుతుంది. అభివృద్ధి, సంక్షేమానికి అడ్డుపడే అంతుచిక్కని వ్యాధి నుంచి బయటపడనంతకాలం వైసీపీనేతలు ఇలాంటి ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ, ప్రజల్లోమలకన అవుతూనే ఉంటారు.” అని మాజీమంత్రి ప్రత్తిపాటి బుధవారం ఒక ప్రకటనలో ఎద్దేవా చేశారు.

## ప్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో ఈ నెల 23వ తేదీన లైవ్ మ్యూజిక్ కాన్సెర్ట్

◆మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సాయంత్రం 6 గంటలకు లైవ్ మ్యూజిక్




మంగళగిరి (చైతన్యరథం): రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరిలో పట్టణంలో ఈ నెల 23వ తేదీన లైవ్ మ్యూజిక్ కాన్సెర్ట్ నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ టీడీపీ నాయకులు తెలిపారు. ఈనెల 23వ తేదీన సాయంత్రం 6 గంటల నుంచి మంగళగిరి పట్టణం బైపాస్ కొండపనేని టౌన్ షిప్ భోగి ఎస్టేట్‌లోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో లైవ్ మ్యూజిక్ కచేరీ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సింగర్లు హాజరుకానున్నారని, లైవ్ మ్యూజిక్‌కు స్పాన్సర్లుగా సాయి పావని కన్ స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, బిజ్ 51, సిగ్నేచర్ డైన్, సెలారా జ్యూయలరీ, శ్రీ మండవ జ్యూయలరీ, తాడేపల్లి మెడ్ స్టార్ హాస్పటల్స్, హోటల్ డి దేవ్, సోనోవిజన్, హైపర్ ప్యాక్ ప్రైవేట్ లిమిటెడ్, గోపీ టీవీ యూట్యూబ్ ఛానల్, వి డిజిటల్, కోకోకోలా, వీ వైబ్ ఈవెంట్స్ వ్యవహరించనున్నాయని తెలిపారు. లైవ్ మ్యూజిక్‌ను గోపీ టీవీ యూట్యూబ్ ఛానల్, వి డిజిటల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఉచిత ప్రవేశం ఉంటుందని ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నియోజకవర్గ టీడీపీ నాయకులు కోరారు.

## వినుకొండలో కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం

వినుకొండ (చైతన్యరథం): నియోజకవర్గం, ఈపూరు మండలం ముప్పాళ్ళ గ్రామంలో 34వ రైతు మిత్ర కబడ్డీ టోర్నమెంట్ను ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. గత 34 ఏళ్లుగా నిరంతరాయంగా ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్న రైతు మిత్ర నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.క్రీడా మైదానంలోకి చేరుకున్న జీవీకి గ్రామస్తులు, క్రీడాకారులు ఘనస్వాగతం పలికారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని, టాస్ వేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు నాయకులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.



# అయ్యప్పకు ప్రత్యేక పూజలు చేసిన యార్లగడ్డ

హనుమాన్ జంక్షన్ (చైతన్యరథం): మకర జ్యోతి దర్శనాన్ని పురస్కరించుకుని అయ్యప్ప ఆలయంలో ప్రభుత్వ విప్,గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాపులపాడు మండలం పెరికీడు గ్రామంలోని అయ్యప్ప స్వామి దేవస్థానంలో భోగి పండుగ సందర్భంగా బుధవారం రాత్రి మకర జ్యోతి దర్శనం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి యార్లగడ్డ ముఖ్య అతిథిగా హాజరు కాగా ఆలయ నిర్వాహకులు నూలు నరసింహారావు ఆధ్వర్యంలో అర్చకులు ఎమ్మెల్యే యార్లగడ్డకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం గణపతి పూజ, అష్టాదశ కలశారాధన తదితర పూజలను యార్లగడ్డతో చేయించారు. అనంతరం ఆలయంలోని పదినెట్టాంబడి మెట్లకు పూజలు చేసి ప్రతి మెట్టు పైన కలశాలను ఉంచి కర్పూర హారతిని వెలిగించారు. ఈ సందర్భంగా మేళ తాళాలు బాణాసంచా నడుమ 58 కేజీల కర్పూరంతో మకర జ్యోతిని వెలిగించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు దాసరి బాలవర్ధన రావు, ముద్రబోయిన వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు డాక్టర్ దుట్టా రామచంద్రరావు, నాయకులు చలమలశెట్టి రమేష్ బాబు, వీరమాచినేని సత్యప్రసాద్, దయ్యాల రాజేశ్వరరావు, చింతల వెంకట శివ అప్పారావు, వేగిరెడ్డి పాపారావు, గుండపనేని ఉమా ప్రసాద్, మూల్పూరి సాయి కళ్యాణి, నందూరి సత్య వెంకట శర్మ, కొమ్మారెడ్డి రాజేష్, మున్నంగి బాబురావు, జాస్తి భూపతి, కేశినేడి జైనేంద్ర తదితరులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీవారి ఆలయం ఎదుట భోగి మంటలు

తిరుమల (చైతన్యరథం): తిరుమల గిరులు ఆధ్యాత్మిక శోభతో పులకించిపోయాయి. సంక్రాంతి సంబరాల్లో మొదటి రోజైన భోగి పండుగను పురస్కరించుకుని, కలియుగ వైకుంఠం తిరుమలలో వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. లోకనాయకుడైన శ్రీవేంకటేశ్వర స్వామివారి దివ్య సన్నిధిలో భోగి పండుగను నిర్వహించడం ఒక మధురమైన సాంప్రదాయం. ఈ ఏడాది అదే భక్తిప్రపత్తులతో, సంప్రదాయబద్ధంగా ఈ వేడుకలు నిర్వహించబడ్డాయి. వేకువజామునే బ్రాహ్మీ ముహూర్తంలో శ్రీవారి ఆలయ మహాద్వారం (సింహద్వారం) ఎదుట ఆలయ అర్చకులు, అధికారులు శాస్త్రోక్తంగా భోగి మంటలను వెలిగించారు. తెల్లవారుజామున చలిగాలుల మధ్య ఎగిసిపడుతున్న భోగి మంటల కాంతిలో తిరుమల క్షేత్రం దేదీప్యమానంగా వెలిగిపోయింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తులు ఈ మంటల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ, 'గోవిందా.. గోవిందా..' అంటూ చేసిన నామస్మరణతో సప్తగిరులు మారుమోగిపోయాయి. పాత సామాగ్రిని, మనసులోని దుర్గుణాలను అగ్ని దేవునికి ఆహుతి చేస్తూ, కొత్త వెలుగుల కోసం భక్తులు భగవంతుని ప్రార్థించారు.



# శ్రీశైలం మహాక్షేత్రంలో ఘనంగా భోగి వేడుకలు

(శ్రీశైలం (చైతన్యరథం): నంద్యాల జిల్లాలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం, ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైల మహాక్షేత్రం భక్తి పారవశ్యంతో పులకించిపోతోంది. లోక కల్యాణం కోసం నిర్వహించే మకర సంక్రాంతి బ్రహ్మోత్సవాలు క్షేత్రంలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజైన బుధవారం, భోగి పండుగను పురస్కరించుకుని శ్రీశైల గిరులలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. సంక్రాంతి పండుగలో అత్యంత కీలకమైన 'భోగి'ని పురస్కరించుకుని దేవస్థానం వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వేకువజామున బ్రాహ్మీ ముహూర్తంలో శ్రీ మల్లికార్జున స్వామివారికి, భ్రమరాంబికా అమ్మవారికి అర్చకులు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, విశేష షోడశోపచార పూజలు నిర్వహించారు. అనంతరం, ప్రధాన ఆలయ మహాద్వారం ఎదురుగా ఉన్న గంగాధర మండపం వద్ద భోగిమంటల కార్యక్రమం శాస్త్రోక్తంగా ప్రారంభమైంది. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ పవిత్ర అగ్నిని ప్రజ్వలింపజేశారు. ఎగిసిపడుతున్న భోగిమంటల వెలుగులో మల్లికార్జున క్షేత్రం దేదీప్యమానంగా వెలిగిపోయింది.



## తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబం సంక్రాంతి సంబరాలు

**● టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైజవి.బి రాజేంద్రప్రసాద్**

ఉయ్యూరు (చైతన్యరథం): సంక్రాంతి సందర్భంగా కాటూరు గ్రామంలో టీడీపీ నాయకులు వేమూరి శ్రీనివాసరావు, తుమ్మల చంద్రశేఖర్, కోడె హరీష్ల ఆధ్వర్యంలో గరికపర్రు గ్రామంలో మండల టీడీపీ అధ్యక్షుడు శివరాం, కుమ్మమూరులో రామినేని కుటుంబయ్య, వల్లూరు పాలెంలో చింతపల్లి వెంకేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాల్లో మాజీ ఎమ్మెల్సీ వై.వి.బి రాజేంద్ర ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలుగువారు ఎంతో ఉత్సాహంగా జరుపుకునే సంక్రాంతి పండగ సంబరాలలో నిర్వహించే ముగ్గుల పోటీలు, ఎడ్ల అందాల పోటీలు ఇంకా అనేక రకాల సాంప్రదాయమైన ఉత్సవాలు తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపడతాయని రాజేంద్ర ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ తెలుగు వారందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జంపన శ్రీనివాస్, సయ్యద్ అజ్మతుల్లా బాబు, రాజులపాటి ఫణి,కుప్పల అంజిబాబు ఆయా గ్రామాల టీడీపీ నాయకులు కార్యకర్తలు, సంబరాలను తిలకించేందుకు వివిధ గ్రామాలనుండి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రగతికి ప్రతీకగా భోగి పండుగ

**● నెల్లూరు భోగి వేడుకుల్లో పాల్గొన్న మంత్రి నారాయణ**

నెల్లూరు (చైతన్యరథం): భోగి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలలో కీలకమైనదని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా, రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి నారాయణ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పండుగ కొత్త వెలుగులను, ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. భోగి మంటలు మనలోని చెడును, ప్రతికూలతను తొలగించి, కొత్త ఆశలకు, సానుకూలతకు స్వాగతం పలుకుతాయని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఐకమత్యంతో ఈ పండుగను జరుపుకోవాలని ఆయన కోరారు. భోగి పండుగను పురస్కరించుకొని నగరంలోని స్మార్ట్ స్ట్రీట్ బజార్, బాలాజీ నగర్ మరియు రంగనాయకులపేట, మూలపేట ,రాజేంద్రనగర్.. పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన భోగి మంటల కార్యక్రమంలో మంత్రి నారాయణ కుటుంబం సమేతంగా పాల్గొన్నారు.సతీమణి రమాదేవి, కుమార్తె షరిణి, నారాయణ విద్యా సంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, సన్నిహితులు, పార్టీ నాయకులతో కలిసి ఆయన భోగి మంటల కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో ముచ్చటించి, వారిని ఉద్దేశించి మాట్లాడారు. భోగి పండుగ ప్రతి ఒక్కరి జీవితంలోకి కొత్త వెలుగులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్లపాక అనురాధ, స్థానిక టీడీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఏసీబీ కోర్టు తీర్పు, న్యాయానికి లభించిన ఘన విజయం

**●ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్**

నెల్లూరు (చైతన్యరథం): ఏసీబీ కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ హర్షం వ్యక్తం చేశారు. రాజకీయ కక్షతో గత వైసీపీ ప్రభుత్వం, ఎలాంటి ఆధారాలు లేకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై మోపిన అక్రమ కేసును కోర్టు పూర్తిగా కొట్టివేయడం సత్యానికి, న్యాయానికి లభించిన ఘనవిజయమని ఆయన అన్నారు. నంద్యాలలో జరిగిన సీఎం చంద్రబాబు అక్రమ అరెస్ట్ ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, అధికార దుర్వినియోగానికి ప్రతీకగా నిలిచిందని ఆయన వ్యాఖ్యానించారు. ఆధారాలేమీ లేవని కోర్టు స్పష్టం చేయడం ద్వారా వైసీపీ పాలనలో జరిగిన అధికార దుర్వినియోగం బహిర్గతమైందన్నారు. చంద్రబాబు మచ్చలేని నాయకుడు అన్న విషయం మరోసారి రుజువైందని అన్నారు. ఈ తీర్పు న్యాయవ్యవస్థ బలాన్ని చాటిందని, సత్యం ఎప్పటికైనా గెలుస్తుందనే నమ్మకాన్ని రాష్ట్ర ప్రజల్లో మరింత బలపరిచిందని అబ్దుల్ అజీజ్ తెలిపారు.



# నెల్లూరులో అగ్ని ప్రమాదం... ఏడు ఇళ్లు దగ్ధం

నెల్లూరు (చైతన్యరథం): ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో ఏడు పూరి ఇళ్లు దగ్ధమయ్యాయి. ఈ ఘటన బుధవారం నెల్లూరు జిల్లా సైదాపురం మండలంలోని ఊటుకూరు గిరిజన కాలనీలో జరిగింది. గ్యాస్ సిలిండర్ పేలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి, ఏడు పూరి ఇళ్లు కాలిపోయాయి. భయంతో బయటకు పరుగులు తీసినట్లు బాధితులు తెలిపారు. సమాచారం అందుకున్న గూడూరు అగ్ని మాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకొని మంటలను అదుపు చేశారు. పండుగ పూట ఈ ప్రమాదం జరగడంతో కట్టుబట్టలతో మిగిలామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాద స్థలాన్ని గ్రామ కార్యదర్శి రాఘవేంద్ర పరిశీలించారు.



# అందరూ బాగుంటేనే నిజమైన సంక్రాంతి

గన్నవరం (చైతన్యరథం): కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామ పంచాయితీ పరిధిలోని సింగన్నగూడెం గ్రామంలో రంగన్నగూడెం రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ప్రతిసంవత్సరం లాగే ఈరోజు ఉదయం సాంప్రదాయ సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రముఖులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు రిబ్బన్ కట్ చేసి సంబరాలను ప్రారంభించారు. అనంతరం ఆర్.ఆర్.డి.ఎస్ అధ్యక్షులు పి.ఏ.సి.ఎస్ మాజీ చైర్మన్ తుమ్మల ధశరధ రామయ్య, ఆర్.ఆర్.డి.ఎస్ కార్యదర్శి ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు సమ ఉజ్జీలుగా ఉండి ప్రజాప్రతినిధులు, గ్రామ టీడీపీ నాయకుల సమక్షంలో సాంప్రదాయ కోడిపందేలను నిర్వహించి భోగి, సంక్రాంతి విశిష్టతలను యువతీయువకులకు గ్రామ ప్రజలకు వివరించారు.

# పరిటాల వారి ఇంట ఘనంగా భోగి పండుగ

- ●భోగి మంటలు వేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత, శ్రీరామ్
- ●పిల్లలకు నిర్వహించే 'భోగి పళ్ల' వేడుకలో శ్రీరామ్ దంపతులు
- ●కుటుంబసభ్యులు, శ్రేయోభిలాషుల మధ్య సందడిగా సాగిన పండుగ
- ●పిల్లల్ని ప్రత్యేకంగా ఆశీర్వదించిన ఎమ్మెల్యే పరిటాల సునీత



రాప్తాడు (చైతన్యరథం): తెలుగువారి సాంప్రదాయలకు ప్రతీకగా నిలిచే భోగి పండుగ రామగిరి మండలం వెంకటాపురంలో వైభవంగా సాగింది. ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో ఈ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా బుధవారం తెల్లవారుజామున వెంకటాపురంలోని నివాసం వద్ద కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులతో కలసి భోగి మంటలు వేశారు. పాత వస్తువుల్ని అందులో వేస్తూ మంచు కురిసే చలిలో భోగి మంటల వద్ద గడిపారు. ఆ తర్వాత భోగి పండుగ వేళ పిల్లలకు నిర్వహించే 'భోగి పళ్ల' వేడుకను నిర్వహించారు. పరిటాల శ్రీరామ్ దంపతులు, కుటుంబ సభ్యులతో కలసి చిన్నారులకు రేగు పళ్లతో పాటు చెరుకు గడలు, నాణేలు, అక్షింతలు, పూలు కలిపి పిల్లల తలపై పోశారు. ఎమ్మెల్యే సునీత పిల్లలకు ఆశీస్సులు అందజేశారు. పరిటాల వారి ఇంట ఎంతో సందడిగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని.. కొత్త ఆశలతో, విజయాలకు నాంది పలకాలని ఆకాంక్షించారు. సంక్రాంతి అంటేనే సాంప్రదాయం అన్నారు. మన పెద్దలు అందించిన ఆ సంస్కృతి సాంప్రదాయలను చాలా మంది విస్మరిస్తున్నారని.. భోగిమంటలు, రేగి పళ్లు పోయడం, ఇంటి ముందు ముగ్గులు ఇలా ప్రతి ఒక్కదానికి ఒక ప్రత్యేకమైన కారణం, విశిష్టత ఉందన్నారు. వీటిని నేటి తరం కూడా కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ పండుగ గ్రామాల్లో కొత్త శోభ తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

# సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న గుండుమల



మడకశిర (చైతన్యరథం): ఆగళి మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొని మడకశిర నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా సంక్రాంతి సంబరాలు ఆగళిమండల కేంద్రంలో నిర్వహించి మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించడం, కోళ్లకు కత్తులు కట్టకుండా కోళ్ల పందాలు నిర్వహించడం, రైతులకు ఎద్దుల పోటీ నిర్వహించడం, వంటి కార్యక్రమం ఏర్పాటు చేసి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ ఉమేష్ మరియు మండల టీడీపీ నాయకులందరినీ గుండుమల అభినందించారు. సాంప్రదాయంగా వస్తున్న సంక్రాంతి పండుగలో ముగ్గుల పోటీలను నిర్వహించడం ఇప్పుడున్న యువతకు పరిచయం చేసి సాంప్రదాయ పద్ధతులను రాబోవు తరాలకు అందిపుచ్చుకునే విధంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే గుర్తుండిపోతాయన్నారు. సంక్రాంతి సంబరాల ఏర్పాట్ల కార్యక్రమంలో బాగా వహించినటువంటి వారందరిని అభినందించారు. మడకశిర ప్రజలకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తరపున భోగి సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు.

# సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే భూమా అఖిల



ఆళ్లగడ్డ (చైతన్యరథం): ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో పట్టణంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎద్దుల పాపమ్మ కళాశాల మైదానంలో గాలిపటాలను ఎగురవేసే పోటీలు నిర్వహించారు. ఇందులో వందమందికిపైగా యువతీ యువకులు ఉత్సాహంగా దంపతులు పోటీల్లో గెలిచిన వారికి రెండో బహుమతి రూ.6000, మూడో పాల్గొన్నారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్ బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి రూ.7000 బహుమతి రూ.4000, నాలుగో బహుమతి రూ.2000, ఐదో బహుమతి రూ.1000 చొప్పున అందజేశారు. ఈ సంక్రాంతి సంబరాల్లో అధికసంఖ్యలో ప్రజలు పాల్గొనడం పట్ల ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు.

# పండుగ వేళ గంగిరెద్దుల విన్యాసాలు...

- ● పల్లెల్లో సైతం తగ్గిపోతున్న ప్రాచీన సాంప్రదాయం... ఆదరణ అంతంత మాత్రమేనంటూ నిర్వహకుల నిరాశ



సంక్రాంతి పండుగలు అంటేనే సింహాద్రి అప్పన్నగా భావించే గంగిరెద్దుల సంస్కృతి ప్రధానమైనదిగా చెబుతుంటారు. ప్రతి సంవత్సరం నెలగంట పెట్టిన తర్వాత ప్రతి నివాసం వద్దకు ఈ గంగిరెద్లతో ఒకపక్క డప్పు కొడుతూ మరోపక్క సన్నాయి వాయిస్తూ సందడి చేస్తారు. అయితే కాలక్రమేణా ఈ ఫోన్ పే సైతం ఎడ్ల నొసలకి అమర్చారు. ప్రస్తుతం గోదావరి జిల్లాలో ఫోన్ పే గంగిరెద్దులు సందడి చేస్తున్నాయి.

అయ్యగారికి దండం పెట్టు, బసవన్న అమ్మగారికి దండం పెట్టు. ఆశీర్వచనం అందించు, ఇలా గంగిరెద్దుల నిర్వాహకులు చెబుతూ ఉంటే ఆ గంగిఎద్దు చేస్తూ ఉండటం ఒక అద్భుతంగా ఉంటాయి. అయితే ఏడాదిలో ఈ ఒక్క మాసం మాత్రమే మీరు కనిపిస్తూ ఉంటారు. ప్రతి నివాసం వద్దకు చేరుకుని సన్నాయి వాయిస్తూ డప్పులు కొడుతుంటే ప్రజలు ఇచ్చిన చీరలు, పప్పులు, ఉప్పులు తీసుకుంటూ ముందుకు వెళ్లేవారు. అయితే కాలక్రమేణా ఏ నివాసం ముందుకు వెళ్లి సన్నాయి ఊదినా, డప్పు కొట్టినా ఫలితం మాత్రం అంతంత మాత్రమే ఉంటుందని గంగిరెద్దుల నిర్వాహకులు అంటున్నారు. టెక్నాలజీ రోజులు కావడంతో ఫోన్ పే ఉందా అని కొందరు అడిగే వారిని, ఇలా అయినా ఆదాయం వస్తుందేమో అన్న ఆలోచనతో ఈ గంగిరెద్దుల నొసలకు ఫోన్ పే సైతం అమర్చడం జరిగిందని వాటి యజమానులు చెబుతున్నారు.

ఫోన్ పే పెట్టిన నివాసాలు ముందుకు వెళ్లిన ఆదరణ మాత్రం అంతంత మాత్రమే అంటూ ఈ గంగిఎడ్ల నిర్వాహకులు పేర్కొంటున్నారు. ఒకప్పుడు ఈ గంగిరెద్దుల నివాసం వద్దకు వస్తే సింహాద్రి అప్పన్నగా భావించి సన్నాయి మేళం వింటూ, డప్పు వాయిద్యంలో ఆనందిస్తూ, నాలుగు మంచి మాటలు చెప్పమని 5 కేజీల బియ్యం, పప్పులు, ఉప్పులు వంటివి ఇచ్చి సాగనంపేవారిని, ప్రస్తుతం అలాంటి వారు కరువు అవడంతో మా పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిందని గోదావరి జిల్లాలో గంగిరెద్దుల నిర్వాహకులు పేర్కొంటున్నారు.

సంస్కృతి, సాంప్రదాయంలో ప్రధానమైన గంగిరెద్దుల వారిని ఆదరించకపోతే ముందు ముందుకి ఈ సాంప్రదాయం కనుమరుగయ్యే అవకాశం ఉందంటూ వారు పేర్కొంటున్నారు. నివాసం ముందుకు వస్తే అప్పనస్వామిగా భావించి సహాయ సహకారాలు అందించాలని పేర్కొంటున్నారు. ఏది ఏమైనా ఇటువంటి సంస్కృతిని కాపాడుకోవాల్సిన అవసరం మనకు ఉందని ఆలోచించి ఇటువంటి వారిని ప్రభుత్వం, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పుకోవచ్చు.

# విశాఖలో పర్యావరణహిత సంక్రాంతి... ఆవు పేడతో భోగి మంట



విశాఖపట్నం (చైతన్యరథం): సంక్రాంతి పండుగ శోభను, సంప్రదాయ విలువలను, పర్యావరణ పరిరక్షణను ఒకే వేదికపై చాటి చెప్పిన అరుదైన దృశ్యం విశాఖ బీచ్ రోడ్డులో ఆవిష్కృతమైంది. గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సంఘం ఆధ్వర్యంలో లక్షా ఒక్క దేశీయ ఆవు పేడ పిడకలతో సాంప్రదాయబద్ధంగా భోగి పండుగను నిర్వహిస్తూ పర్యావరణహిత సంక్రాంతికి విశాఖ సాక్ష్యంగా నిలిచింది. బీచ్ రోడ్డులోని వైఎంసిఎ ఎదురుగా ఉన్న పార్కింగ్ ప్రదేశంలో భోగి మంటను హారతి కర్పూరం వెలిగించి, సంప్రదాయ పద్ధతిలో ప్రజల ఆశీర్వాదాలతో ప్రారంభించారు. టైర్లు, ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా కేవలం దేశీయ ఆవు పేడ పిడకలతో వెలిగించిన భోగి మంట విశాఖ సాగర్ తీరం మొత్తం సంక్రాంతి శోభతో వెలిగిపోయేలా చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ మాట్లాడుతూ, తన 30 ఏళ్ల సేవా కాలంలో తొలిసారిగా ఇంత సాంప్రదాయబద్ధంగా, పర్యావరణాన్ని కాపాడుతూ భోగి పండుగ జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పండుగ పేరుతో టైర్లు, ప్లాస్టిక్ వ్యర్థాలు కాల్చడం వల్ల వాయు కాలుష్యం తీవ్రంగా పెరిగి, మనుషుల ఆరోగ్యానికే కాదు జీవరాశులన్నింటికీ ముప్పుగా మారుతోందని హెచ్చరించారు. మహానగరంలో వేల ప్రాంతాల్లో ఇలా కాలుష్యకర భోగి మంటలు వేస్తే వచ్చే దుష్పరిణామాలను ప్రజలు గమనించాల్సిన అవసరం ఉందన్నారు.

# నేటి తరం మన సంస్కృతుల్ని, పండుగల్ని కాపాడుకోవాలి

- ●సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ పిలుపు
- ●ధర్మవరం కాలేజ్ గ్రౌండ్‌లో ఘనంగా సంక్రాంతి వేడుకలు
- ●ముగ్గుల పోటీల్లో మహిళల ప్రతిభ అద్భుతమన్న శ్రీరామ్



ధర్మవరం (చైతన్యరథం): నేటి తరం యువత మన సంస్కృతుల్ని, పండుగల్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా బుధవారం ధర్మవరం పట్టణంలోని కాలేజ్ గ్రౌండ్‌లో జరిగిన సంక్రాంతి సంబరాల కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. మంత్రి సత్య కుమార్ దంపతులు, ఎస్పీ సతీష్ కుమార్ దంపతులు, జనసేన నేత చిలకం మధుసూదన్‌రెడ్డి ఇతర ప్రముఖులు, కూటమి పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంత పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించడం చిన్న విషయం కాదని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ అన్నారు. మంత్రి సత్యకుమార్ ధర్మవరానికి నిజమైన పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చారన్నారు. సంక్రాంతి అంటే రైతుల పండుగ అని.. ఇక్కడ రైతులకు ఉపయోగపడే విధంగా అత్యాధునిక పరిజ్ఞానాన్ని తెలియజేస్తూ స్టాల్స్ ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. గతంలో సంక్రాంతి లాంటి పండుగలు వస్తే ఎంతో సాంప్రదాయబద్ధంగా నిర్వహించే వారన్నారు. కానీ కాలం మారుతున్న కొద్దీ కొన్నింటినీ మర్చిపోతున్నామన్నారు. వీటన్నింటినీ కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ముగ్గులు వేయడం అంటే మహిళలకు ఎంత ఇష్టమో..అంత కష్టంతో కూడుకున్న విషయమన్నారు. గతంలో బుక్కుల్లో చూసి చుక్కలు పెట్టుకుంటూ ప్రాక్టీస్ చేసే వారన్నారు. ఇంత మంది మహిళలు ఇక్కడికొచ్చి ముగ్గుల పోటీల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఒకర్ని మించి ఒకరు ప్రతిభ చూపిస్తూ ముగ్గులు వేశారన్నారు. ముగ్గుల పోటీల్లో విజేతల్ని ఎంపిక చేయడం కూడా కష్టంగా మారిందన్నారు. ఈ పండుగలో మంత్రి, ఎస్పీ సతీసమేతంగా పాల్గొనడం కూడా ఇక్కడ మరింత కళ వచ్చిందన్నారు. ఇంతటి ఆహ్లాదకరమైన వాతావరణంలో నేను పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మంత్రి నారా లోకేష్ అన్ని వర్గాల ప్రజలందర్నీ ఏకం చేసే విధంగా కనకదాసు, వాల్మీకి జయంతి వేడుకల్ని అధికారికంగా నిర్వహించేలా చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ పండుగలు, ఇలాంటి మహానీయుల జయంతి వేడుకల్ని మంచి వాతావరణంలో నిర్వహించుకుంటున్నామని శ్రీరామ్ అన్నారు.



## కెనడాలో భారత వ్యాపారి హత్య

### దుండగుల కాల్పుల్లో బిందర్ గర్చా మృతి

కెనడాలోని బ్రిటిష్ కొలంబియా ప్రావిన్స్‌లో భారతీయ మూలాలు ఉన్న వ్యక్తి ప్రాణాలు కోల్పోయా డు. సర్రే నగరంలో మంగళవారం (జనవరి 13, 2026) భారతీయ మూలాలు కలిగిన పంజాబ్ వ్యాపారి బిందర్ గర్చా(48)పై దుండగులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో అతడు తీవ్రంగా గాయప డి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన మధ్యాహ్నం 12:05 గంటలకు (కెనడా సమయం) జరిగింది. బింద ర్ గర్చా తన ఫార్మ్ గేట్ దగ్గర (176 స్ట్రీట్ 35 ఏవెన్యూ దగ్గర) ఉండగా.. గుర్తుతెలియని వ్యక్తులు అతనిపై కాల్పులు జరిపారు. సర్రే పోలీసులు, ఫైర్ సర్వీసెస్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్న ప్పటికీ, బిందర్ స్పాట్‌లోనే మృతిచెందాడు. ఈ కాల్పులపై ఇంటిగ్రేటెడ్ హోమిసైడ్ ఇన్వెస్టిగేషన్ టీమ్ దర్యాప్తు చేపట్టింది. బిందర్ గర్చా పంజాబ్ నుంచి కెనడాకు వలస వెళ్లి, కెనడాలో వ్యాపారంలో స్థిరపడ్డారు. అతడు Studio-12 (లిమోజిన్ ఈవెంట్ ఫోటోగ్రఫీ/ వీడియోగ్రఫీ) యజమాని. అలాగే Empress Banquet Hall కో-ఓనర్‌గా మంచి పేరు సాధించాడు. బిందర్ గర్చాకు వెడ్డింగ్ వీడియోగ్రఫీ బాగా తెలియడంతో.. స్నేహితులు, స్థానికుల్లో బాగా గుర్తింపు తెచ్చు కున్నాడు. దాడి తర్వాత పోలీసులు సౌత్ సర్రేలో తగులబెట్టిన ఒక వాహనాన్ని కనుగొన్నారు. ఈ వాహనం దుండగులకు చెంది ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ దాడి ప్రణాళిక ప్రకారం కావాలనే చేసినప్పటికీ, ఎందుకు హత్య చేయాల్సి వచ్చిందనేది తెలియరాలేదని పోలీసులు చెబుతున్నా రు. సౌత్ ఏషియన్ బిజినెస్ కమ్యూనిటీలో ఇటీవలి కాలంలో ఇలాంటి హింసాత్మక ఘటనలు పెరుగుతున్న నేపథ్యం లో ఈ హత్య భారత సంతతికి చెందిన వారిలో ఆందోళన కలిగిస్తోంది. బిందర్ గర్చాకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఈ కేసులో ఎవరికైనా సమాచారం తెలిస్తే తెలియ జేయాలని కెనడా పోలీసులు కోరుతున్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో 29 మంది మావోయిస్టుల లొంగుబాటు

మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. సుక్మా జిల్లా గోగుండ ప్రాంతానికి చెందిన 29 మంది మావోయిస్టులు బుధవారం పోలీసుల సమక్షంలో లొంగిపోయారు. దండకారణ్య ఆదివాసీ కిసాన్ మజ్దూర్ సంఘం (డీఏకేఎమ్ఎస్) నేత పొడియం బుధ్రాతో పాటు డీఏకేఎమ్ఎస్, జనత సర్కార్ వింగ్ వర్గాలతో పాటు ఇతర మావోయి స్టులు పోలీసులు ముందు లొంగిపోయారు. తమ ఆయుధాలను సరెండర్ చేశారు. పొడియం బుధ్రాపై రూ.2 లక్షల రివార్డు ఉంది. మావోయిస్టుల పునరావాసం కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా అనేక మంది మావోయిస్టులు ఆయుధాలను త్యజించి జనజీవన స్రవంతిలోకి వస్తున్నారని చెప్పారు. నక్సలిజంను వీడి సామాన్య జనజీవనాన్ని అవలంబించాలని ఈ సందర్భంగా ఇతర మావోలకు ఆయన పిలుపునిచ్చారు. కొంతకాలంగా మావోయిస్టుల లొంగుబాట్లు కొనసాగుతుండటంతో గోగుండ ప్రాంతంలో (దర్భా డివిజన్) ఉద్యమ ప్రాబల్యం మరింతగా తగ్గినట్లైంది. గోగుండలో సెక్యూరిటీ క్యాంపు ఏర్పాటుతో మావో యిస్టుల కార్యకలాపాలు చాలా వరకూ తగ్గిపోయాయని పోలీసు వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా మావోయిస్టు మద్దతుదారుల నెట్‌వర్క్ బలహీనపడిందని, ఫలితంగా సరెండర్లు పెరిగాయని చెబుతున్నారు. జనవరి 8న దంతేవాడలో 63 మంది సరెండర్ కాగా అంతకుముందు రోజున రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1500 మంది లొంగిపోయారు. ఈ ఏడాది మార్చ్ 31 నాటికి నక్సలి జంను రూపుమాపాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే.



# ఇరాన్‌ను వీడండి..



### భారతీయులకు ఎంబసీ అలర్ట్

ఇరాన్‌లో ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు అంత కంతకూ తీవ్రమవుతున్న వేళ అక్కడి భారతీయ ఎంబసీ కీలక అలర్ట్ జారీ చేసింది. ఇరాన్‌లోని భారతీయులు, భారత సంతతి వ్యక్తులు దేశాన్ని వీడాలని సూచించింది. తమకు అందుబాటులో ఉన్న ప్రయాణ సాధనాల ద్వారా ఇరాన్‌ను వీడాల ని పేర్కొంది. నిరసనలతో ఉద్రిక్తంగా మారిన ప్రాంతాలకు దూరంగా ఉండాలని కూడా సూచించింది. నిత్యం తమతో టచ్‌లో ఉండాలని చెప్పింది. తాజా పరిస్థితులను గురించి తెలుసుకు నేందుకు స్థానిక మీడియా వార్తలను జాగ్రత్తగా గమనిస్తుండాలని కూడా సూచించింది. ఇరాన్‌లో ఉంటున్న భారతీయులు ఎల్లవేళలా తమ పాస్‌పోర్టు, ఐడీ, ఇతర ధ్రువీకరణ పత్రాలను రెడీగా పెట్టుకోవాలని కూడా భారతీయ ఎంబసీ పేర్కొంది. ఎలాంటి సాయం కావాల్సి వచ్చినా భారతీయ ఎంబసీని సంప్రదించాలని పేర్కొంది. అత్యవసర పరిస్థితుల్లో భారతీయులు సంప్రదించా ల్సిన ఫోన్ నెంబర్లను కూడా ఎంబసీ షేర్ చేసింది. ఫోన్ నెంబర్లు: 989128109115; 98912 8109109; 989128109102; 98993217 9359. ఈమెయిల్: cons. tehran @mea. gov.in. ద్వారా సంప్రదించి, సాయం పొందాలని పేర్కొంది. ఇక ఇరాన్‌లోని ఇండియన్ ఎంబసీలో తమ పేర్లను రిజిస్టర్ చేసుకోని భారతీయులు వెంటనే నమోదు చేసుకోవాలని చెప్పింది. https: //www. meaers.com/request/home వెబ్‌సైట్ ద్వారా పేర్లను నమోదు చేసుకోవచ్చని తెలిపింది. ఇరాన్‌లో ఇంటర్నెట్ సేవల్లో ఆటంకా ల కారణంగా రిజిస్ట్రేషన్ పూర్తి చేయలేకపోయిన వారు భారత్‌లోని తమ కుటుంబసభ్యుల సాయంతో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని కూడా ఎంబసీ సూచించింది. ఈ నేపథ్యంలో విదేశాంగ శాఖ కూడా భారతీయులను అప్రమత్తం చేసింది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఇరాన్ వెళ్లొద్దని స్పష్టం చేసింది.

# పొంగల్ వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ



ఢిలీ: పొంగల్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమిళ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీలోని కేంద్రమంత్రి మురుగన్ నివా సంలో పొంగల్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భగా తొలుత ప్రత్యేక పూజా కార్యక్రమాలను ప్రధాని నిర్వహించారు. అనంతరం ఆయనే స్వయంగా పొంగల్ వండారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ గోవులకు పూజ చేశారు. పొంగల్ వేడుకల్లో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్ నాయుడు, తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పాల్గొన్నారు. మరోవైపు ఈ పొంగల్ వేడుక ను పలువురు ప్రముఖులు ఘనంగా జరుపుకుంటున్నారు. అలానే దేశ వ్యాప్తంగా ప్రజలు వివిధ రకాల వంటకాలు చేసుకుని, ఇళ్లను అలకరించు కుని పండుగను ఘనంగా జరుపుకుంటు న్నారు.

### 23న చెన్నైకు ప్రధాని

చెన్నై: అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎన్డీయే తరపున ప్రచార సభలో పాల్గొ నేందుకు ప్రధాని నరేంద్రమోదీ ఈ నెల 23న రాష్ట్రానికి రానున్నారు. ఈ మేరకు ప్రధాని పర్యటన ఖరారైందని బీజేపీ(దీప్రీ) రాష్ట్ర నాయకులు తెలిపారు. అదే సమయంలో ముందుగా అనుకు న్నట్లు సభను మదురైకి బదులుగా రాజధాని నగరం చెన్నైలో ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్డీయేలో చేరిన అన్నాడీఎంకే ప్రచారంలో అన్ని పార్టీల కంటే ముందంజలో ఉంది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రాష్ట్రంలో ఎన్డీయేని బలపరచటంపై ప్రత్యేక దృష్టిని సారిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మదురై నగరంలో ప్రధాని ప్రచార సభ ఏర్పాటు చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు నిర్ణయించారు. గత వారం బీజేపీ నేత నయినార్ నాగేంద్రన్ మదురై ప్రచార సభకు అనువైన ప్రాంతాలను కూడా పరిశీ లించారు. ఈ నేపథ్యంలో ఉన్నట్టుండి ప్రధాని మోదీ సభను రాజధాని నగరం చెన్నైలో నిర్వహించాలని నిర్ణయించారు. రాష్ట్ర నాయకులు తీసుకున్న ఈ నిర్ణయానికి బీజేపీ అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో నయినార్ నాగేంద్రన్ నగరంలో మోదీసభకు అనువైన రెండు ప్రాంతాలను ఎంపిక చేశారు. మహాబలిపురం సమీపం తిరువిడందై వద్ద సైనిక యుద్ధ సామగ్రి ప్రదర్శన జరిపిన ప్రాంతం మోదీ సభకు అనువుగా ఉంటుందని భావిస్తున్నారు. ఈ స్థలంతోపాటు పూందమల్లి వద్దనున్న 'వేల్స్ ఫిల్మ్‌సిటీ' ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ రెండు ప్రాంతాలే కాకుండా చెంగల్పట్టు సమీపంలో రెండు ప్రాంతాలను పరిశీలించారు.

## టీఎంసీ పిటిషన్‌ను డిస్పోజ్

కోల్‌కతా: ఐ-ప్యాక్ సంస్థపై ఇటీవల జరిపిన దాడుల్లో తమ పార్టీ ఫైళ్లు, ఎన్నికలకు సంబంధించిన డేటాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డెరెక్టరేట్ సీజ్ చేసిందంటూ తృణమూల్ కాంగ్రెస్ వేసిన పిటిషన్‌ను కోల్‌కతా హైకోర్టు బుధవారం నాడు డిస్పోజ్ చేసింది. సుప్రీంకోర్టులో ఇదే తరహా పిటిషన్ వేసినట్టు ఈడీ చెప్పడంతో ఆ సంస్థ వేసిన పిటిషన్‌పై విచారణను హైకోర్టు వాయిదా వేసింది. ఈడీ వేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం గురువారం నాడు విచారణ జరుపనుంది. టీఎంసీకి సంబంధించిన ఎలాంటి డేటాను తాము సీజ్ చేయలేదని కోల్‌కతా హైకోర్టులో విచారణ సందర్భంగా ఈడీ తెలిపింది. కస్టడీలోకి తీసుకోని సామగ్రి ని సురక్షితంగా ఉంచాలనడం ఏమిటని ప్రశ్నించింది. ఇది డేటా భద్రతకు సంబంధించిన అంశమే అయితే ఇందుకు సంబంధించిన విజ్ఞప్తిని తాము కట్టుబడి ఉంటామని, ఈడీ ఎలాంటి డేటాను స్వాధీనం చేసుకోలేదని మమతా బెనర్జీనే ఆ డేటా తీసుకువెళ్లారని తెలిపింది. తమ తనిఖీలతో తృణమూల్ కాంగ్రెస్‌కు అసలు సంబంధమే లేదని వివరించింది. కాగా, ఎన్నికలకు సంబంధించిన తమ పార్టీ డేటాను ఈడీ సీజ్ చేసినందున ఆ డేటాకు భద్రత కల్పించాలని కోర్టును టీఎంసీ కోరింది.

# తాజ్‌మహల్‌లో ఉర్సు నిషేధించాలని ప్రదర్శన

లక్నో: ఆగ్రా పట్టంలోని ప్రఖ్యాత 'తాజ్‌మహ ల్'లో మూడురోజులు ఉర్సు ఉత్సవంపై నిషేధం విధించాలని ఆల్ ఇండియా మహాసభ డిమాండ్ చేసింది. గురవారం నుంచి ఉర్సు ఉత్స వం ప్రారంభం కానున్న నేపథ్యంలో హిందూ మహాసభ కార్యకర్తలు తాజ్‌మహల్ వెలుపల ప్రదర్శన నిర్వ హించారు. తమ డిమాండ్‌పై ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు ఒక మెమొరాండం సమర్పించా రు. మహాసభ అధ్యక్షుడు మీరా రాథోడ్ మాట్లా డుతూ తాజ్‌మహల్‌లో ఎలాంటి మతపరమైన కార్య క్రమాలు నిర్వహించరాదని అన్నారు. స్థానికులు శు క్రవారాల్లో తాజ్‌మహల్ ప్రాంగణంలో నమాజ్ చేసుకునేందుకు మాత్రమే సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చిందని, తాజ్ మహల్ కాంప్లెక్స్ లోపల ఉర్సు ఉత్సవం ప్రస్తావన చరిత్రలో ఎక్కడా లేదని చెప్పారు. తాజ్‌మహల్ లోపల ఉర్సు ఉత్సవానికి అనుమతిస్తే తమ కార్యకర్తలు 'శివతాండవం' చేపడతారని చెప్పారు. తాజ్‌మహల్ వద్ద ఉర్సు నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తూ హిందూ మహాసభ



దాఖలు చేసిన పిటిషన్ ప్రస్తుతం ఆగ్రా కోర్టులో ఉంది. ఈ పిటిషన్ గురువారంనాడు విచారణకు రానుంది. కాగా, హిందూమహాసభ నిరసల దృష్ట్యా జిల్లా యంత్రాగం తాజ్‌మహల్ లోపల, బయట కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. తాజ్‌గంజ్, పరిసర ప్రాంతాల్లో ముందస్తు చర్యగా భద్రతా బలగాలను మోహరించింది. తాజ్ మహల్ ఉన్న చోట 'తేజో మహల్ల పేరుతో శివాలయం ఉండేదని, దాన్ని మొఘల్ చక్రవరి షాజహాన్ కూల్చివేసి తాజ్ మహల్ కట్టించారని హిందూ సంస్థల వాదన.

# నిరసనకారులు X భద్రతా దళాలు

## ఇరాన్‌లో మారణ హోమం - ఇప్పటివరకూ 2500 మందికి పైగా మృతి

ఇరాన్‌లో ఆర్థిక సంక్షోభం, అవినీతికి వ్యతిరేకంగా శాంతియు తంగా ప్రారంభమైన నిరసనలు హింసాత్మకంగా మారాయి. నిరసనల కారులకు, భద్రతా దళాలకు మధ్య జరుగుతున్న పోరు మారణ హోమానికి కారణమైంది. ఆందోళనకారులను అణిచి వేసేందుకు భద్రతా దళాలను ప్రభుత్వం రంగంలోకి దింపడం పెను విధ్వంసానికి దారి తీసింది. గత మూడువారాలుగా ఇరాన్‌లో జరుగుతున్న ఆందోళనల్లో ఇప్పటివరకు 2,571 మంది మరణించినట్టు వార్తలు వస్తున్నాయి. ఇరాన్ ఆందోళనల్లో ఇప్పటి వరకు 2,571 మంది మృతిచెందారని, వారిలో 2,403 మంది ఆందోళనకారులు, 147 మంది భద్రతా సిబ్బంది అని అమెరికా కేంద్రంగా పని చేసే మానవ హక్కుల ఉద్యమకారుల సంస్థ ప్రకటించింది. ఈ ఘర్షణలతో ఏమాత్రం సంబంధం లేని 12 మంది చిన్నారులు, 9 మంది సామాన్య పౌరులు కూడా ప్రాణాలు కోల్పోయినట్టు సదరు సంస్థ వెల్లడించింది. అలాగే ఇప్పటివరకు 18 వేల మంది నిరసనకారులను ఇరాన్ భద్రతా దళాలు అరెస్ట్ చేశాయి. కాగా, ఇరాన్‌లో ఆందోళనలను మరింతగా రెచ్చగొట్టేలా డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలు చేశారు. ఆందోళనలు చేస్తూనే ఉండా లని, ప్రభుత్వ సంస్థలను స్వాధీనం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సాయం అందించేందుకు వస్తున్నామని హామీనిచ్చారు. ట్రంప్ వ్యాఖ్యలతో అమెరికా సైనిక చర్యకు సిద్ధమైందనే సంకేతాలు అందినట్టేనన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ట్రంప్‌గానీ, వైట్‌హౌ జ్ వర్గాలు గానీ దీనిపై ఇప్పటివరకు ఏ స్పష్టతా ఇవ్వలేదు.



## థాయ్‌లాండ్‌లో ఘోర ప్రమాదం

### - రైలుపై కూలిన క్రేన్.. 29 మంది మృతి



థాయ్‌లాండ్‌లో ఘోర రైలు ప్రమాదం చోటు చేసుకుంది. రైలుపై క్రేన్ కూలి పడటంతో అది పట్టాలు తప్పింది. ఈ ఘటనలో దాదాపు 29 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. కాగా 30 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన బ్యాంకాక్‌కు 230 కిలోమీటర్ల దూరంలో ఉన్న నఖోన్ రచ్చసీమ ప్రావిన్స్‌లోని సిఖియో జిల్లాలో బుధవారం ఉదయం జరిగింది. ప్రమాద వివరాలను స్థానిక పోలీసు చీఫ్ థచ్‌పోన్ చిన్నవాంగ్ వెల్లడించారు. 'ఇప్పటివరకు 22 మంది మృతిచెందారు. గాయ పడిన వారి సంఖ్య 30కు మించవచ్చు' అని ఆయన తెలిపారు. హైస్పీడ్ రైలు ప్రాజెక్టులో భాగంగా పనిచేస్తున్న నిర్మాణ క్రేన్ ఒక్కసారిగా కూలి రైలు బోగీపై పడటంతో రైలు పట్టాలు తప్పింది. ఈ ఘటనలో ఒక బోగీలో స్వల్పంగా మంటలు చెలరే గినట్లు స్థానిక మీడియా పేర్కొంది. ప్రమాదం జరిగిన సమ యంలో రైలులో 150 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమా దానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

## ఆందోళనలు చేస్తూనే ఉండండి..

- మీకోసం సాయం వస్తోంది
- ప్రభుత్వ సంస్థలను స్వాధీనం చేసుకోండి
- ఇరాన్ ఆందోళనకారులకు ట్రంప్ పిలుపు



వాషింగ్టన్: ఇరాన్‌లో ఆందోళనలను మరింతగా రెచ్చగొట్టేలా ట్రంప్ వ్యాఖ్యలు చేశారు. ఆందోళనలు చేస్తూనే ఉండాలని, ప్రభుత్వ సంస్థలను స్వాధీనం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సాయం అందించేందుకు వస్తున్నామనీ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ట్రూత్ సోషల్‌లో పోస్టు పెట్టారు. "ఇరాన్ దేశ భక్తులారా.. ఆందోళనలు చేస్తూనే ఉండండి. మీ దేశ సంస్థలను స్వాధీనం చేసుకోండి. హింసకు పాల్పడుతున్నవారు, హంతకుల పేర్లు రాసిపెట్టుకోండి. వాళ్లు తగిన మూల్యం చెల్లించుకుంటారు. ఇరాన్‌లో ఆందోళనకారులపై చంపడం ఆపేదాకా ఆ దేశ అధికారులతో అన్నిరకాల భేటీలను రద్దు చేస్తున్నాను.

మీకోసం సాయం వస్తోంది. మిగా(ఎంఐజీఏ) అని ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్ వ్యాఖ్యలతో అమెరికా సైనిక చర్యకు సిద్ధమైందని సంకేతాలు అందినట్టేనన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ట్రంప్‌గానీ, వైట్‌హౌజ్ వర్గాలుగానీ దీనిపై ఏ స్పష్టతా ఇవ్వలేదు. ట్రంప్ పోస్టు చివరిలో 'మిగా' అని పేర్కొనడం ఆసక్తి రేపుతోంది. అధ్యక్ష ఎన్నికల సమయంలో ట్రంప్ 'మాగా(మేక్ అమెరికా గ్రేట్ అగైన్)' నినాదాన్ని ఎత్తుకున్నారు. గెలిచాక కూడా ఆ పేరిట ఓ ప్రభుత్వ విభాగాన్నే ఏర్పాటు చేశారు. ఇప్పుడు 'మిగా' అని పేర్కొనడంతో.. ఆందోళనకారులకు 'మేక్ ఇరాన్ గ్రేట్ అగైన్' అంటూ ఇచ్చిన నినాదంగా కనిపిస్తోంది.

## చైనా-పాక్ ఒప్పందం చెల్లదు..

### ఆ వ్యాలీ భారత్‌కు ఎందుకు కీలకం..



వివాదాస్పద షక్సాగామ్ లోయ ప్రాంతం తమ భూభాగానికి చెందినదేనని చైనా చేస్తున్న వాదనను భారత్ మరోసారి తిప్పి కొట్టింది. ఆ వ్యాలీ అప్పగింతకు సంబంధించి 1963లో చైనా-పాకిస్థాన్ మధ్య జరిగిన ఒప్పందం చట్టవిరుద్ధమని స్పష్టం చేసింది. ఈ మేరకు భారత ఆర్మీ చీఫ్, జనరల్ ఉపేంద్ర ద్వివేది దేశ రాజధాని ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. షక్సాగామ్ లోయ ప్రాంతంలో చైనా పలు అభివృద్ధి పనులు చేపడుతోంది. ఈ లోయ లడఖ్‌కు ఉత్తరంగా, కారకోరం పర్వత శ్రేణిలో ఉంది. ఇది సియాచిన్ గ్లేసియర్‌కు సమీపంలో ఉండటంతో మన దేశానికి వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన ప్రాంతంగా భావిస్తారు. 1963లో పాక్, చైనా మధ్య ఒక సరిహద్దు ఒప్పం దం జరిగింది. ఆ ఒప్పందం ద్వారా పాక్.. షక్సాగామ్ వ్యాలీని చైనాకు అప్పగించింది. అయితే, జమ్మూ-కశ్మీర్ పరిధిలో ఉన్న షక్సాగామ్ లోయను పాక్, చైనాకు అప్పగించడం చట్టబద్ధం కాదని భారత్ అప్పటినుంచి వాదిస్తోంది. మరోవైపు చైనా మాత్రం షక్సాగామ్ ప్రాంతంలో చేపడుతున్న మౌలిక వసతుల పనులను సమర్థించుకుంటూ, అవి తమ సార్వభౌమ అధికార పరిధిలోనే ఉన్నాయని వాదిస్తోంది. పాక్ కూడా చైనా వైఖరికే మద్దతు ఇస్తూ భారత్ ఆరోపణలను తిరస్కరిస్తోంది. కాగా షక్సాగామ్ వ్యాలీ భారత్‌లోని భూభాగమేనని, ఆ ప్రాంతాన్ని మరొక దేశానికి అప్పగించే హక్కు పాక్‌కు లేదని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. పాక్-చైనా ఒప్పందాన్ని భారత్ ఎప్పటికీ గుర్తించదని, ఈ అంశాన్ని అంతర్జాతీయ వేదికలపై కూడా స్పష్టంగా ప్రస్తావించేందుకు సిద్ధంగా ఉన్నామని భారత్ స్పష్టం చేసింది.

## గ్రీన్‌లాండ్‌కు ట్రంప్ మరోసారి వార్నింగ్

వెనెజువెలాలో ప్రభుత్వాన్ని గద్దెదింపిన అమెరికా ప్రభుత్వం.. ఇప్పుడు గ్రీన్‌లాండ్‌పై ఫోకస్ పెట్టింది. అమెరికా అధ్యక్షుడు డొనా ల్డ్ ట్రంప్.. గ్రీన్‌లాండ్ విలీనం కోసం నిరంతర బెదిరింపులకు పాల్పడుతున్నారు. మరోవైపు గ్రీన్‌లాండ్ అమెరికాలో చేరడానికి నిరాకరిస్తోంది. ఈ ఆర్కిటిక్ భూభాగం డెన్మార్క్ యూనియన్‌లో ఉండటానికే ప్రాధాన్యం ఇస్తోందని.. గ్రీన్‌లాండ్ ప్రధాని జెన్స్ ఫ్రెడెరిక్ నీల్సన్ స్పష్టం చేశారు. యూఎస్ఏ, డెన్మార్క్‌లలో ఏదో ఒకటి ఎంపిక చేసుకోమంటే.. తాము డెన్మార్క్‌నే సెలెక్ట్ చేసుకుం టామని నీల్సన్ తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రీన్‌లాండ్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వార్నింగ్ ఇచ్చారు. నీల్సన్ తీసుకున్న నిర్ణయం పెద్ద సమస్యను క్రియేట్ చేస్తోందంటూ ఆయన హెచ్చరించారు. కోపెన్‌హగెన్‌లో గ్రీన్‌లాండ్ ప్రధాని నీల్సన్, డెన్మార్క్ ప్రధాని మెట్టే ఫ్రెడెరిక్సెన్ సంయుక్తంగా మీడియా సమావేశంలో మాట్లాడారు. 'మేము ఇప్పుడు భౌగోళిక, రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాము. మేము యునైటెడ్ స్టేట్స్, డెన్మార్క్ రెండింటిలో ఒకటి ఎంచుకోవలసి వస్తే.. మేము డెన్మార్క్‌ను ఎంచుకుంటాం. ప్రస్తుతం స్వతంత్రంగా ఉంటూనే డెన్మార్క్‌లో భాగంగా ఉన్న గ్రీన్‌లాండ్ గురించి మన అందరికీ తెలుసు' అని నీల్సన్ అన్నారు. బుధవారం వాషింగ్టన్‌లో అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, యూఎస్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో డానిష్, గ్రీన్‌లాండ్ విదేశాంగ మంత్రుల సమావేశం జరగడానికి ముందు గ్రీన్‌లాండ్ ప్రధాని వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం.. గ్రీన్ లాండ్ పరిస్థితి చాలా ప్రమాదంలో ఉందని, ఈ ద్వీపాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకునేందుకు ట్రంప్ వైపు నుంచి బెదిరింపులు వస్తున్నాయని నీల్సన్ చెప్పారు.

### ట్రంప్ బెదిరింపులు

గ్రీన్‌లాండ్ ప్రధాని నీల్సన్ వ్యాఖ్యల గురించి మీడియా అడగ్గా.. ట్రంప్ సూటిగా స్పందించారు. డెన్మార్క్‌ను ఎంపిక చేసుకోవడం.. రాబోయే కాలంలో వారికి పెద్ద సమస్యను సృష్టించే అవకాశముందని ఆయన పరోక్షంగా వార్నింగ్ ఇచ్చా రు. గ్రీన్‌లాండ్‌లో పరిస్థితులు వారి సమస్యలేనని, వారితో తాను ఏకీభవించనని ట్రంప్ అన్నారు. నీల్సన్ ఎవరో తనకు తెలియదని, అతడి నిర్ణయం మాత్రం ఓ పెద్ద సమస్య కాబో తోందని ట్రంప్ అన్నారు. ఆర్థిక మార్గాల ద్వారా లేదా సైనిక శక్తి ద్వారా గ్రీన్‌లాండ్‌ను నియంత్రించాలని అమెరికా అధ్యక్షుడు డిమాండ్ చేస్తున్నారు.



## యూపీ వారియర్స్‌పై ఢిల్లీ క్యాపిటల్స్ ఉత్కంఠ విజయం

డబ్ల్యూపీఎల్-2026లో భాగంగా యూపీ వారియర్స్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ఘన విజయం సాధించింది. తలపడుతున్నాయి. టాస్ ఓడి బ్యాటింగ్ దిగిన యూపీ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 154 పరుగులు చేసింది. ఓపెనర్, కెప్టెన్ మెగ్ లానింగ్ (54; 38 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ శతకం బాదింది. హర్లీన్ డియోల్ (44; 36 బంతుల్లో 7 ఫోర్లు) రిటైర్డ్ ఔట్గా వెనుదిరిగింది. ఫోబ్ లిచ్ఫీల్డ్ (27), శ్వేతా సెహ్రావత్ (11) పరుగులు చేశారు. ఢిల్లీ బౌలర్లలో మారిజెన్ కాప్ 2, షెఫాలీ వర్మ 2, నందిని శర్మ, స్నేహ్ రాణా, శ్రీ చరణి ఒక్కో వికెట్ పడగొట్టారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ క్యాపిటర్ 19.3 ఓవర్లలో లక్ష్యాన్ని చేదించింది. షెఫాలీ వర్మ 36, లిజెల్లీ 67, లారా వోల్వోర్ట్ 21 పరుగులతో రాణించారు. చివరి ఓవర్‌లో ఆరు పరుగులు చేయాల్సి ఉండగా ఉత్కంఠ రేపింది. ఎట్టకేలకు చివరి బంతికి సింగిల్ తీసి విజయం సాధించింది.





## రాజ్‌కోట్ వన్డేలో భారత్‌పై న్యూజిలాండ్ అలవోక విజయం






రాజ్‌కోట్‌లో భారత్, న్యూజిలాండ్ జట్ల మధ్య జరిగిన 2వ వన్డేలో న్యూజిలాండ్ జట్టు 7 వికెట్ల తేడాతో విజయం సాధించిం ది. భారత్ నిర్దేశించిన 284 పరుగుల లక్ష్యాన్ని న్యూజిలాండ్ బ్యాటర్లు అలవోకగా చేధించారు. కేవలం మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి న్యూజిలాండ్ జట్టు 286 పరుగులు సాధించి.. మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను 1-1తో సమం చేసింది. ఈ సిరిస్‌లో మరో మ్యాచ్ మిగిలి ఉంది. ఆ మ్యాచ్ లో గెలిచిన జట్టుకు సీరిస్ వశం కానుంది. ఆదివారం (జనవరి 18న) మూడో వన్డే ఇరు జట్ల మధ్య ఇండోర్ స్టేడియంలో జరుగనుంది. 285 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ మొదట్లో కష్టాలు ఎదుర్కొంది. కేవలం 22 పరుగులకే తన మొదటి వికెట్ కోల్పో యింది. స్కోరు 46 పరుగుల వద్ద రెండో వికెట్ చేజార్చుకుంది. తర్వాత న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్ డారిల్ మిచెల్(131), విల్ యంగ్ 98 బంతుల్లో 87 పరుగులు సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 284/7 స్కోరు సాధించింది. ఓపెనర్లు, మిడిల్ ఆర్డర్ స్టార్టర్లు విఫలమైనా, కెఎల్ రాహుల్ (112 నాటౌట్, 92 బంతుల్లో) అద్భుత సెంచరీతో జట్టును బాగా ఆదుకున్నాడు. ఇది అతని వన్డేల్లో 8వ సెంచరీ. శుభ్‌మన్ గిల్ అర్ధసెంచరీ (56) స్కోరు చేశాడు. మిడిల్ ఓవర్లలో న్యూజిలాండ్ బౌలర్లు భారత్‌ను కట్టడి చేశారు కానీ రాహుల్ ఫినిషింగ్‌తో స్కోరు 284కి చేరింది. కెఎల్ రాహుల్ ఈ మ్యాచ్‌లో అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. 92 బంతుల్లో 112 నాటౌట్‌గా నిలిచాడు (11 ఫోర్లు, 1 సిక్స్). రాహుల్ 87 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. అంతేకాదు, ఒక అరుదైన రికార్డుకూడా నెలకొల్పాడు. నంబర్ 5 ఆర్డర్లో బ్యాటింగ్ కు వచ్చి, వికెట్‌కీపర్‌గా న్యూజిలాండ్‌పై సెంచరీ చేసిన మొదటి భారతీయుడిగా రికార్డు సృష్టించాడు. ఇక, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్) ఓపెనర్‌గా వచ్చి 56 పరుగులు (53 బంతులు) చేశాడు. ఈ మ్యాచ్‌లో భారత్ టాప్ స్కోరర్‌లలో రెండో స్థానంలో నిలిచాడు. అయితే, భారత టాప్ ఆర్డర్ ఈ మ్యాచ్ లో విఫలమైంది. రోహిత్ శర్మ 24, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ తక్కువ స్కోర్లకే అవుటయ్యారు. పవర్‌ప్లేలో 57/0 అయినా, మిడిల్ ఓవర్లలో రన్ రేట్ పడిపోయింది. రవీంద్ర జడేజా 27, నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా చిన్న కాన్ట్రిబ్యూషన్లు ఇచ్చారు. మొహమ్మద్ సిరాజ్ 2 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.

## అదరగొట్టిన సికందర్ రజా

### దక్షిణాఫ్రికా టీ20 లీగ్‌లో సంచలన విజయం



ఓడిపోతున్న మ్యాచ్ గెలిస్తే.. ఆ కిక్ వేరేగా ఉంటుంది. దక్షిణాఫ్రికా టీ20 లీగ్ 2025-26లో జింబాబ్వే టీ20 జట్టు కెప్టెన్ సికందర్ రజా అదే పనిచేశాడు. పార్ల్ రాయల్స్ ఆల్ రౌండర్ రజా చివరి బంతికి సిక్స్ కొట్టి.. తన జట్టును గెలిపిం చాడు. దర్బన్ సూపర్ జెయింట్స్, పార్ల్ రాయల్స్ మధ్య మంగళవారం జరిగిన రసవత్తర సమరంలో ఈ అపూర్వ దృశ్యం చోటుచేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన దర్బన్ సూపర్ జెయింట్స్ 5 వికెట్ల నష్టానికి 186 పరుగులు చేసింది. కెప్టెన్ ఎయిడెన్ మార్క్రమ్(66), లియామ్ లివింగ్‌స్టోన్(32 నాటౌట్) రాణించారు. ఇక 187 పరుగుల టార్గెట్‌తో రాయల్స్ జట్టు బ్యాటింగ్‌కు దిగి.. చివరి బంతికి విజయాన్ని అందుకుంది. డాన్ లారెన్స్ (63), రూబిన్ హెర్మన్ (65 నాటౌట్) బాధ్యతాయుతమైన అర్ధ సెంచరీలు చేసి, రాయల్స్ గెలుపునకు పునాదులు వేశారు. ఇక ఆఖర్లో సికందర్ రజా(27 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్‌తో తన జట్టును విజయ తీరాలకు చేర్చాడు. చివరి ఓవర్‌కు ముందు రాయల్స్ గెలుపునకు 6 పరుగులు మాత్రమే కావాలి. వీస్ తొలి 5 బాల్స్‌లో కేవలం 4 పరుగులు మాత్రమే ఇచ్చి రాయల్స్‌ను ఒత్తిడిలోకి నెట్టాడు. పార్ల్ రాయల్స్‌కు 2 పరుగులు అవసరమైన తరుణంలో రజా.. ఊహించని విధంగా డీప్ మిడ్ వికెట్ మీదుగా ఫ్లాట్ సిక్సర్ కొట్టాడు. దీంతో పార్ల్ రాయల్స్ జట్టు అద్భుత విజ యం అందుకుంది. ఈ గెలుపుతో రాయల్స్ పాయింట్ల పట్టికలో సన్‌రైజర్స్ ఈస్టర్న్‌కేప్‌తో కలిసి సంయుక్తంగా రెండో స్థానంలో నిలిచింది. అగ్రస్థానంలో ప్రిటోరియా క్యాపిటల్స్ జట్టు ఉంది.

## పాక్ సంతతి ఆటగాళ్ల వీసాల తిరస్కరణ జరిగిందా?




ప్రతిష్టాత్మక టీ20 ప్రపంచకప్ 2026.. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరగనున్న విషయం తెలిసిందే. ఈ మెగా టోర్నీకి భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్నాయి. అయితే ఈ టోర్నీ ముందు మరోసారి వివాదం చెలరేగింది. అమెరికా క్రికెట్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న పాకిస్తాన్ సంతతి ఆటగాళ్లకు భారత్ వీసాలు నిరాకరించిందన్న ప్రచారం కలకలం రేపింది. ఫిబ్రవరి 7న భారత్‌తో తొలి మ్యాచ్ ఆడాల్సి న యూఎస్ఏ జట్టుకు ఇంకా నెల కూడా సమయం లేకపోవ డంతో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది.

అలీ ఖాన్, జహంగీర్, మహ్మద్ మెహ్సిన్, ఆదిల్.. అనే నలుగురు ఆటగాళు ఈ జాబితాలో ఉన్నారు. అయితే భారత్ తన వీసా నిరా కరించిందనే అర్థం వచ్చేలా అలీఖాన్ ఇన్‌స్టా స్టోరీలో పోస్ట్ చేశాడు. దీంతో వీసా తిరస్కరణ జరిగిందన్న ఊహాగానాలు ఊపందుకున్నాయి. కానీ ఇది వాస్తవం కాదని తేలింది. వీసా లను నిరాకరించలేదని, ఇంకా జారీ ప్రక్రియ కొనసాగుతోందని తెలుస్తోంది. ప్రస్తుతం యూఎస్ఏ జట్టు కొలంబోలో ఉంది. మిగతా సభ్యుల వీసా ప్రక్రియ అక్కడి భారత హై కమిషన్ ఆధ్వర్యంలో ముగిసింది. కానీ పాక్ సంతతికి చెందిన నలుగురు ఆటగాళ్ల వీసాల జారీలో మాత్రం జాప్యం నెలకొంది. 'వారు శ్రీలంకలోని భారత రాయబార కార్యాలయంలో అపాయిం ట్‌మెంట్ తీసుకున్నారు. ఈ దశలో వీసాలను ప్రాసెస్ చేయ లేమని ఆ ఆటగాళ్లకు సమాచారం అందింది. సాయంత్రం తరువాత, అమెరికా మేనేజ్‌మెంట్‌కు భారత రాయబార కార్యా లయం నుంచి కాల్ వచ్చింది. అవసరమైన సమాచారంలో కొంతే అందిందని, విదేశాంగ మంత్రిత్వ శాఖ నుంచి ఇంకా అదనపు సమాచారం రావాల్సి ఉంది' అని అధికారిక వర్గాలు తెలిపాయి.

## ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్..అగ్రస్థానంలో విరాట్ కోహ్లీ

భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అరుదైన ఘనత సాధించాడు. నాలుగేళ్ల తర్వాత ఐసీసీ వన్డే బ్యాటర్ల జాబితాలో అగ్రస్థానంలో నిలిచాడు. తన కెరీర్‌లో మరోసారి నెంబర్ 1 ర్యాంక్ ను కైవసం చేసుకున్నాడు. కొంతకాలం పాటు ఫామ్ కోల్పోయి ఇబ్బంది పడి విమర్శలు ఎదుర్కొన్నాడు. ఆస్ట్రేలియా సిరీసే కోహ్లీకి అంతర్జాతీయ క్రికెట్‌లో చివరి వన్డే సిరీస్ కావచ్చని వార్తలు వచ్చాయి. కానీ కోహ్లీ తనలోని అసలైన ప్లేయర్ ను మేల్కొలిపి, ఆసీస్ టూర్ నుంచి తిరిగి సూపర్ ఫామ్ లోకి వచ్చాడు. అతను ఇటీవల వన్డే మ్యాచుల్లో వరుసగా ఐదు 50ం స్కోర్లు సాధించాడు. దీంతో వన్డే ర్యాంకింగ్స్ పట్టికలో కోహ్లీ తన సహచర ఆటగాడు రోహిత్ శర్మను వెనక్కి నెట్టి.. అగ్ర స్థానానికి చేరుకున్నాడు. కోహ్లీ ర్యాంకింగ్స్ పట్టికలో అగ్రస్థానానికి చేరుకోవడం ఇది 11వ సారి. 2021లో చివరిసారిగా కోహ్లీ టాప్-1గా ఉన్నాడు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్‌లో కోహ్లీ 93 పరుగులు చేసి.. తృటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. ఇది వన్డే ర్యాంకింగ్స్ జాబితాలో కోహ్లీని అగ్రస్థానానికి చేర్చింది. ఇటీవల విరాట్ వన్డే ఫార్మాట్‌లో అద్భుతంగా రాణిస్తున్నాడు. దీంతో 2027 వన్డే ప్రపంచ కప్ కోసం తన స్థానాన్ని దాదాపుగా ఖాయం చేసుకున్నాడు. మరోవైపు, రోహిత్ న్యూజిలాండ్ తో జరిగిన మొదటి మ్యాచ్‌లో 26 పరుగులు మాత్రమే చేశాడు. దీంతో రోహిత్ ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ లో మూడవ స్థానానికి పడిపోయాడు. న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ డారిల్ మిచెల్ అద్భుతంగా రాణించడంతో, అతను జాబితాలో రెండవ స్థానంలో నిలిచాడు.

**ఐసీసీ వన్డే బ్యాటర్స్ ర్యాంకింగ్:**

1. *విరాట్ కోహ్లీ -785*
2. *డారిల్ మిచెల్- 784*
3. *రోహిత్ శర్మ- 775*
4. *ఇబ్రహీం జద్రాన్- 764*
5. *శుభ్‌మన్ గిల్- 725*
6. *బాబర్ ఆజం- 722*
7. *హ్యారీ టెక్టర్ -708*
8. *షాయ్ హోప్- 701*
9. *చరిత్ అసలంక- 690*
10. *శ్రేయస్ అయ్యర్- 682*



చైతన్య రథం సినిమా
గురువారం 15 జనవరి 2026


# శోభన్‌బాబు 90వ జయంతి వేడుకలు

## సిద్ధూ జొన్నలగడ్డకు పురస్కారం

అందాల నటుడు నటభూషణ్ శోభన్‌బాబు 90వ జయంతిని పురస్కరించుకుని అఖిల భారత శోభన్‌బాబు సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం గోదావరి బండ్ రోడ్‌లోని శోభన్‌బాబు విగ్రహానికి అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సేవా సమితి గౌరవ అధ్యక్షులు అల్లు బాబీ, సలహాదారు బళ్ళా శ్రీనివాసరావు, సేవా సమితి అధ్యక్షులు



కొనగళ్ళ శ్రీనివాస్‌కుమార్, కార్యదర్శి పూడి శ్రీనివాస్, బట్టిప్రోలు శ్రీనివాస్ (భీమవరం), సోగ్గాడు ప్రసాద్ తదితరులు మాట్లాడుతూ 'తెలుగు సినీ పరిశ్ర మలో క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచి ఎందరికో ఆదర్శప్రా యులై, ప్రేక్షకుల హృదయాలలో తమ విలక్షణమైన నటనతో చిరస్థాయిగా నిలిచిపోయిన నటుడు శోభన్ బాబు అని, ఆయన జ్ఞాపకార్థం ప్రతీ ఏటా జయంతి నాడు, వర్థం తి నాడు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామ'ని తెలిపారు. ఈ ఏడాది నుండి 'సోగ్గాడు' శోభన్‌బాబు అవార్డును గ్లామర్ హీరోకి ఇవ్వడానికి నిర్ణయించామని తొలి అవార్డును శోభన్ బాబు జయంతిని పురస్కరించుకుని హీరో సిద్ధూ జొన్నలగడ్డ కు ఇస్తున్నామని తెలిపారు. త్వరలో శ్రేయాస్ మీడియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే వేడుకలో ఈ అవార్డ్‌ను ప్రదానం చేయను న్నట్లు అఖిల భారత శోభన్‌బాబు సేవా సమితి గౌరవ చైర్మన్ రాశీ మూవీస్ నరసింహారావు వెల్లడించారు. అనంతరం వైజాగ్ త్రినా థ్, విజయభాస్కర్ రూపొందించిన శోభన్‌బాబు 90



సంవత్సరాల జన్మదిన కానుక పుస్తకాలను ఆవిష్కరించారు. శోభన్‌బాబు సేవా సమితి సభ్యులు ఆకుల సూర్యప్రకాశరావు (ధవళేశ్వరం) తుంటి ఆపరేషన్ నిమిత్తం 5000/-లు ఆర్థిక సహకారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు కె.ఆనంద్, ఎ.అన్నవ రం, పేపర్ మిల్లు శర్మ, డాక్టర్ న్యూటన్, కె.ఎస్.ప్రకాశరావు, డి.శ్రీనివాస్, జి.సింహాచలం, ఎం.మల్లికార్జునరావు, ఎన్వీవీ సత్య నారాయణ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అచ్చిరెడ్డి బర్త్ డే.. వేదవ్యాస్ హీరో పరిచయం




హోల్ సమ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్‌తో ఎన్నో ఘన విజయాలను అందుకున్న దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి. ఆయన రూపొందిస్తున్న 43వ సినిమా 'వేదవ్యాస్. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత కె.అచ్చిరెడ్డి సమర్పణలో ప్రముఖ వ్యాపారవేత్త, పొలిటీషి యన్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో సౌత్ కొరియా నటి జున్ హ్యున్ జీ హీరోయిన్‌గా నటిస్తుండటం విశేషం.

బుధవారం నిర్మాత కె.అచ్చిరెడ్డి బర్త్ డే పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం ఆయన పుట్టినరోజు వేడుకలతో పాటు 'వేదవ్యాస్ హీరో పిడుగు విశ్వనాథ్‌ను పరిచయం చేశారు. హైదరాబాద్ ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో నటుడు సాయికుమార్ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నటుడు సాయికుమార్ మాట్లాడుతూ 'అచ్చిరెడ్డి, కృష్ణారెడ్డిగారి సినిమాలో నేను నటించడం ఇదే తొలిసారి. 'ప్రేమకావాలి' సినిమాతో అచ్చిరెడ్డి మా ఆదిని పరిచయం చేశారు. అప్పుడు ఎంత హ్యాపీగా ఫీలయ్యానో ఈ రోజు విశ్వనాథ్‌ను హీరోగా పరిచయం చేయడం చూస్తుంటే అంతే సంతోషంగా ఉంది. ఈ సినిమా పెద్ద హిట్ కావాలని ఆకాంక్షించారు. పిడుగు సుబ్బారావు మాట్లాడుతూ 'ఎస్వీ కృష్ణారెడ్డి, అచ్చిరెడ్డి గారి గొప్ప కాంబినేషన్ మూవీతో మా అబ్బాయి విశ్వనాథ్ హీరోగా పరిచయం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రొడ్యూసర్ కె.అచ్చిరెడ్డి, మాట్లాడుతూ 'మా ఎస్వీ కృష్ణారెడ్డి ఎంతో పట్టుదలగా తయారు చేసుకున్న స్క్రిప్ట్ ఇది. దాదాపు ఐదారేళ్లుగా ఈ మూవీ మీద ఆయన వర్క్ చేస్తూ వచ్చారు. కొరియా వెళ్లి ఆడిషన్ చేసి కొరియన్ అమ్మాయి జున్ హ్యున్ జీని సెలెక్ట్ చేసుకున్నారు. మంగోలియా వెళ్లి విలన్‌ను సెలెక్ట్ చేశారు.

ఒక కొత్త హీరో అయితేనే బాగుంటుందని విశ్వనాథ్‌ను తీసుకున్నారని తెలిపారు. డైరెక్టర్ ఎస్వీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ 'విశ్వనాథ్‌ను హీరోగా పరిచయం చేయడం సంతోషంగా ఉంది. ఈ సినిమాలో ఆయన ప్రతి సన్నివేశంలో అద్భుతంగా నటించారు. కొరియన్ అమ్మాయి తెలుగు నేర్చుకుని తన డబ్బింగ్ చెప్పుకుందని తెలిపారు.

# దర్శకుడు తేజ కుమారుడికి టోకరా..

## రూ.63 లక్షలు కాజేసిన దంపతులు





ట్రేడింగ్‌లో భారీ లాభాలు వచ్చేలా చేస్తామని నమ్మించి.. ప్రముఖ సినీ దర్శకుడు తేజ కుమారుడు అమితవ్ తేజను హైదరాబాద్‌కు చెందిన దంపతులు నిలువునా ముంచారు. అధిక లాభాలు వస్తాయని ఆశ చూపి అమితవ్ వద్ద నుంచి రూ.63లక్షలు కాజేసినట్లు ఆ దంపతులపై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. వృత్తిరీత్యా వ్యాపార వేత్త అయిన అమితవ్ తేజ హైదరాబాద్‌లో ఉంటున్నారు. 2025 ఏప్రిల్‌లో మోతీనగర్‌కు చెందిన యార్లగడ్డ అనూష, కొండపనేని ప్రణీత్ దంపతులతో ఆయనకు పరిచయం ఏర్పడింది. ట్రేడింగ్‌లో పెట్టుబడి పెడితే ఊహించని లాభాలు ఇప్పిస్తామని, ఒకవేళ నష్టం వస్తే తాముంటున్న అపార్ట్మెంట్ ఫ్లాట్‌ను ఇస్తామని హామీ ఇచ్చారు. దంపతుల మాటలు నమ్మిన అమితవ్.. పెట్టుబడులు పెట్టారు. వారంరోజుల తరువాత రూ.9 లక్షలు లాభం వచ్చిం దంటూ నింది తులు కొన్ని నకిలీ పత్రాలను చూపించారు. దీనిని నిజమని నమ్మిన అమితవ్, విడతల వారీగా మొత్తం రూ.63 లక్షలు వారికి అందజేశారు. రోజులు గడుస్తున్నా లాభా లు రాకపోగా.. అసలు డబ్బు కూడా తిరిగి ఇవ్వకపోవడంతో మోస పోయినట్టు గ్రహించిన అమితవ్ తేజ జూబ్లీహిల్స్ పోలీసులను ఆశ్రయించారు.

# మిమ్మల్ని కర్మ వదిలిపెట్టదు..

## ట్రోలర్స్‌కు శాపాలు పెట్టిన మారుతీ



డైరెక్టర్ మారుతీ.. ట్రోలర్స్‌పై మండిపడ్డాడు. కర్మ ఎవరిని వదిలిపెట్టదని, ఏదో ఒకరోజు వారు కూడా అనుభవిస్తారని శాపాలు పెట్టుకొచ్చాడు. ప్రభాస్ హీరోగా మారుతీ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం ద రాజా సాబ్. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లగా నటించారు. ఎన్నో అంచనా లతో రిలీజైన ఈ సినిమా మిక్స్‌డ్ టాక్‌ను అందుకుంది. చాలా మంది ఈ సినిమాకు నెగిటివ్ టాక్‌ను స్ప్రెడ్ చేశారు. మారుతీకి కథలు రాయడం రాదని, సినిమా తీయడం తెలియదని చెప్పు కొచ్చారు. ప్రభాస్‌ని ఇంకెప్పుడు ఇలాంటి సినిమాలను ఒప్పుకో వద్దని సలహాలు ఇచ్చారు. ఇక రాజా సాబ్ నెగిటివ్ టాక్ ను స్ప్రెడ్ చేసినవారిపై మారుతీ మండిపడ్డాడు. తాజాగా గూగుల్ మీట్‌లో జరిగిన ప్రెస్ మీట్‌లో తన ఆవేదనను వెళ్లగక్కాడు. సినిమా తీయడం నాకు రావడం కాదు.. చూడడం మీకు రాదు అని ఫైర్ అయ్యాడు. ఒకసారి చూస్తే సినిమా అర్థం కాదని, మరోసారి వెళ్లి చూడమని సలహా ఇచ్చాడు.

# పెళ్లి చేసుకున్న రవితేజ హీరోయిన్

ప్రముఖ బాలీవుడ్ అగ్ర కథానాయిక కృతిసనన్ సోదరి, రవితేజ టైగర్ నాగేశ్వరరావు సినిమాతో సినీ ఆరంగేట్రం చేసిన బ్యూటీ నుపుర్ సనన్ సడన్‌గా పెళ్లి చేసుకుని షాకిచ్చింది. మధ్యప్రదేశ్‌కు చెందిన ప్రముఖ పాప్ సింగర్ స్టెబిన్ బెన్‌తో గత కొంత కాలంగా ప్రేమాయణం సాగిస్తున్న ఈ ముద్దుగుమ్మ గత వారమే ఎంగేజ్‌మెంట్ చేసుకుని తాజాగా జనవరి 10, ఆదివారం రాత్రి రాజాస్థాన్ ఉదయ్‌పూర్‌లో మూడు ముళ్ల బంధంతో ఒక్కటయ్యారు. ఆ సినిమా కలిసిరాకపోవడంతో బాలీవుడ్‌కు వెళ్లి పోయింది. ఆపై మంచు విష్ణు కన్నప్ప సినిమాలో హీరోయిన్‌గా సెలక్ట్ అయి తీరా షూటింగ్‌కు వెళ్లే ముందే ఆ సినిమా నుంచి తప్పుకుని ఇటు వైపు చూడలేదు. అలా అని హిందీలోనూ సినిమాలు చేసిన దాఖలాలు కూడా లేవు. ఈ క్రమంలో ఉన్నఫలంగా ఇలా పెళ్లి చేసుకుని కెరీర్‌కు గుడ్ బై చెప్పింది.



# ఇళయరాజా కేసు.. అనిల్ రావిపూడి క్లారిటీ

అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన సినిమా మన శంకరవరప్రసాద్ మన శంకరవరప్రసాద్ సినిమాలో మెయిన్ హైలైట్‌గా నిలిచింది సుందరి సాంగ్. చిరు-నయన్ మధ్య ప్రేమ పుట్టడానికి కారణం ఈ సాంగ్.. తెలుగు, తమిళ్, మలయాళ భాషల్లో ఈ సాంగ్‌ను అనిల్ వాడాడు.



రజినీకాంత్, శోభన నటించిన దళపతి సినిమాలోని సూపర్‌హిట్ సాంగ్ ఇది. దీనికి మ్యూజిక్ మాస్ట్రో ఇళయరాజా సంగీతం అందించాడు. ఇక గత కొన్నేళ్లుగా ఇళయరాజా.. ఏ సినిమాలో అయినా తాను కంపోజ్ చేసిన మ్యూజిక్ కానీ, సాంగ్ కానీ తన పర్మిషన్ లేకుండా కనుక వాడితే కేసులు వేస్తున్న విషయం తెల్సిందే. మంజు మ్మెల్ బాయ్స్ దగ్గరనుంచి డ్యూడ్ వరకు ఇలాంటి సంఘటనలు చూస్తూనే ఉన్నాం. అలాగే సుందరి సాంగ్ వాడినందుకు చిరు సినిమాపై కూడా ఇళయరాజా కేసు వేస్తాడేమో అని అందరూ డౌట్ పడుతున్నారు. తాజాగా ఈ సినిమా థంక్స్ మీట్‌లో అనిల్ రావిపూడి ఈ డౌట్‌ని క్లియర్ చేశాడు. తమకు అలాంటి ప్రమాదం ఏది లేదని, ఎందుకంటే ఆ సాంగ్‌ను ఇళయరాజా పర్మిషన్‌తోనే వాడినట్లు చెప్పుకొచ్చాడు. దీంతో ఇళయరాజా కేసు వేస్తాడు అనే అనుమానం పోయినట్టే.